TGTEL/26/A0320

# భారతీయ వెలుగు

జాతీయ తెలుగు దిన పత్రిక

గురువారం ఫిబ్రవరి 12, 2026 | సంపుటి :01 | సంచిక :27 | రంగారెడ్డి | గున్నాల లావణ్య | పేజీలు -12 | వెల-5

Hyderabad,KarimNagar, Warangal, Khammam, Nalgonda, Mahabub Nagar, Nizamabad, Gadwal, Medak, Vikarabad, Wanaparthy, Siddipet,




# సీఎం ఓటేసిన వార్డులో స్వాతంత్ర అభ్యర్థి పవన్ లావూటీకే ప్రజల మొగ్గు

- కాంగ్రెస్ అభ్యర్థిగా ఆహమీద్ పోటీ
-మరో ఇద్దరు అభ్యర్థులు నామమాత్రం



భారతీయ వెలుగు:చీఫ్ బ్యూరో/వికారాబాద్, ఫిబ్రవరి:11,
తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి ఎ. రేవంత్ రెడ్డి మునిసిపల్ ఎన్నికల్లో భాగంగా కొడంగల్ పట్టణం నందు ప్రభుత్య బాలుర ఉన్నత పాఠశాల యందు వార్డ్ నెంబర్ 6, పోలింగ్ స్టేషన్12లో తమ ఓటు హక్కును వియోగించుకున్నారు.ఈ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి ఆహమీద్ స్వతంత్ర అభ్యర్థి పవన్ లావూటీ మధ్యన ఆధిపత్య పోరు కనపడుతొందని,ఎన్నికల నిర్వహణ అధికారులు అంచనాలు... బిఆర్ఎస్ అభ్యర్థి తోపాటు మరో అభ్యర్థి పోటీలో ఉన్నారు. దేశంలోనీ, తెలంగాణ రాష్ట్రంలో చోటు చోటుచేసు కుంటున్న సంఘటనలు, ఈ మున్సిపల్ ఎన్నికలపై ప్రభావం చూపే పరిస్థితులు స్పష్టంగా కనపడుతున్నాయి. కొడంగల్ మున్సిపల్ వార్డు నెంబర్ 6 నందు పోటీలో ఉన్న నలుగురిలో కాంగ్రెస్ వర్సస్ స్వతంత్ర అభ్యర్థి మధ్యనే ప్రధాన పోటీ నెలకొంది. స్వతంత్ర అభ్యర్థి వైపే ఓటర్లు మొగ్గు చూపుతున్నట్లు ఎన్నికల ఓటింగ్ సరళిని బట్టి రాజకీయ విశ్లేషకులు స్పష్టం చేస్తున్నారు. అధికార పార్టీ పైన తెలంగాణలో గ్రామీణ జిల్లాలలో రైతు బంధు డబ్బులు మూడు విడతలుగా వేయలేదని, రుణమాపీ కొంతమంది



రైతులకే చేశారాని, పింఛన్లు డబ్బులు పెంచలేదని, ఇండ్లు అందరికి ఇవ్వకుండా కొంతమంది కి మంజూరి వచ్చిందనే కారణంగా తెలంగాణ లోనీ అన్ని గ్రామీణ పట్టణాల్లో ఓటర్లు అసంతృప్తితో ఉన్నందున అధికార పార్టీకి కొంత శాతం నష్టం జరగవచ్చునేది పరిశీలకులు అంచనాలు వేస్తున్నారు.

# మనమెక్కడ చమురు కొనాలో అమెరికా చెబుతోంది: రాహుల్ గాంధీ

దిల్లీ: అమెరికా ప్రభుత్వానికి భారత్ తలొగ్గిందని ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. ఇరు దేశాల మధ్య కుదిరిన వాణిజ్య ఒప్పందం అమెరికాకు మేలు కలిగించేలా ఉందే తప్ప.. భారత్‌కు దీనివల్ల ఎలాంటి ప్రయోజనమూ లేదన్నారు. కేంద్ర బడ్జెట్‌పై చర్చ సందర్భంగా రాహుల్ గాంధీ లోక్‌సభలో మాట్లాడారు.



2లో..

# గ్రూప్-1 మూల్యాంకనంలో అక్రమాలు నిగ్గుతేల్చేందుకు సిట్: ఏపీ హైకోర్టు



అమరావతి: ఏపీపీఎస్సీ గ్రూప్-1 మూల్యాంకనంలో అక్రమాలు నిగ్గు తేల్చేందుకు సిట్ ఏర్పాటు చేయాలని ఏపీ హైకోర్టు ఆదేశించింది. అదనపు డీజీ స్థాయి అధికారి సిట్‌కు నేతృత్వం వహించాలని, మార్చి 16వ తేదీలోపు దర్యాప్తు పూర్తి చేసి నివేదిక ఇవ్వాలని ఉన్నత న్యాయస్థానం నిర్దేశించింది.

# కాంగ్రెస్ పార్టీ ఓటమి భయంతో బీజేపీ నాయకుల పై భౌతిక దాడులు

- ఎంపీ కిషన్ రెడ్డి పార్లమెంట్ లో... ఎంపీ కొండ వివిఆర్ ఆవరణలో ఆందోళనలు వెలిబుచ్చారు







భారతీయ వెలుగు:చీఫ్ బ్యూరో/తెలంగాణ, ఫిబ్రవరి:11,
తెలంగాణ రాష్ట్రంలో అధికార కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ పోరులో ఓడిపోతామనే భయంతో బీజేపీ కార్యకర్తలను లక్ష్యంగా చేసుకొని భేధిరింపులకు, భౌతిక దాడులకు పాల్పడుతున్నారని కిషన్ రెడ్డి పార్లమెంట్ హాల్ నందు స్పీకర్ దృష్టికి తీసుకురాగా, కొండ విశ్వేశ్వర్ రెడ్డి పార్లమెంట్ వరండాలో కండించారు. బుధవారం ఢిల్లీలో ఎంపీలు మాట్లాడుతూ ప్రజా స్వామ్య భద్ధంగా ఎన్నికల్లో గెలవలేమని భావించిన కాంగ్రెస్ పార్టీ, ప్రతిపక్ష పార్టీలకు చెందిన పోటీలో నిలిచిన వార్డు సభ్యులకు డబ్బులు ఏరావేస్తే బిఆర్ఎస్ కార్యకర్తలు లొంగి పోయాయారని మహాభూబ్ నగర్, నిజామాబాద్ వికారాబాద్ జిల్లాలలో బీజేపీ కార్యకర్తలు డబ్బులకు లొంగరు, బెదిరింపులకు భయపడక పోవడంతో భోతిక దాడులకు పాల్పడిన కాంగ్రెస్ నాయకుల ముసుగులో ఉన్న గుండాలను చట్టపరంగా శిక్షించేందుకు పోలీస్ లను సంప్రదిస్తామని, అక్కడ న్యాయం జరగకపోతే కుక్క కాటుకు చెప్పు దెబ్బ అనే తరహానే దాడులను తిప్పి కోడతామణి హెచ్చరించారు. మహాభూబ్ నగర్ జిల్లా మక్తల్ లో బిజెపి అభ్యర్థి ఎరుకలి మహదేవప్ప మృతికి భాద్యులను, వికారాబాద్ పాత గంజి 28 వ వార్డులో పోకల సతీష్ పై భౌతిక దాడికి, పాల్పడిన గుండాలను, నల్గొండ పట్టణంలో వేరే ప్రాంతం వ్యక్తులతో ఓట్లు వేయించిన కాంగ్రెస్ నాయకులను అడ్డుకున్న బీజేపీ, బీఆర్ఎస్ నాయకులను, పోలీసులు తప్పు చేసిన వారికీ వత్తాసు పలికి, ఫిర్యాదు దారులపై కేసులు నమోదు చెయ్యడం, టూ టౌన్ పోలీస్ స్టేషన్లో భందించడం తో కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా పనిచేస్తున్నారని పోలీసులపై మండిపడ్డ నాయకులు, మెదక్ జిల్లా నర్సాపూర్ మున్సిపాలిటీ 15వ వార్డులో ఉద్రిక్తత, బీఆర్ఎస్, బీజేపీ కార్యకర్తల మధ్య ఘర్షణ, చొక్కాలు పట్టుకుని కొట్టుకున్న బీఆర్ఎస్, బీజేపీ కార్యకర్తలు,ఇరు పార్టీల కార్యకర్తలను చెదరగొట్టిన పోలీసులు బీజేపీ కార్యకర్తను అరెస్ట్ చేయడం విడ్డూరంగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీకి మున్సిపల్ ఎన్నికలలో ఓడిపోతామనే భయంతో... బిజెపి అభ్యర్థులను తీవ్ర వేధింపులకు గురిచేసి, బెదిరించి చావుకు కారణం ఐనరు. ప్రజల్లో విశ్వాసం కోల్పోయి, విచక్షణ మరిచి చేస్తున్న దాడులకు, దుర్మార్గాలకు ఎన్నికలలో ప్రజలే సమాధానం చెప్తారు అన్నారు. బిజెపి యాడున్నది అనెటోళ్ళు భయమెందుకు పడుతున్నారు అని ఎంపీలు ప్రశ్నిచారు.

# స్వర్ణాంధ్ర 2047 లక్ష్యంగా కూటమి సుపరిపాలన

- రాష్ట్రాన్ని పునర్నిర్మించే బాధ్యతను ప్రజలే ఇచ్చారు
- ప్రజల ఆరోగ్య భద్రతకు యూనివర్సల్ హెల్త్ పాలసీ
- 2027 జూన్ నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తి
- సూపర్ సిక్స్ పథకాలతో సామాన్యులకు భరోసా



ఆంధ్రప్రదేశ్ శాసనసభ, మండలి ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ ప్రసంగించారు. విభజన సమస్యలు, వారసత్వంగా వచ్చిన ఆర్థిక కష్టనష్టాల మధ్య కూటమి ప్రభుత్వం పాలన ప్రారంభించిందని తెలిపారు. గత పాలకులు వ్యవస్థలను నిర్వీర్యం చేయడం వల్ల అభివృద్ధి ఆగిపోయిందని, శాంతిభద్రతలకు విఘాతం కలిగిందని పేర్కొన్నారు. 2024లో రాష్ట్రాన్ని పునర్నిర్మించే బాధ్యతను ప్రజలు కూటమికి అప్పగించారని, ప్రధాని నరేంద్ర మోదీ సహకారంతో పాలన సాగుతోందని వివరించారు. స్వర్ణాంధ్ర 2047 లక్ష్యంతో పది సూత్రాలను నిర్దేశించుకుని ప్రభుత్వం ముందుకు వెళ్తోందని స్పష్టం చేశారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ఏడాదికి రూ.33 వేల కోట్లతో సూపర్ సిక్స్ కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు గవర్నర్ తెలిపారు. 63.12 లక్షల మందికి ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు, 66 లక్షల మంది విద్యార్థులకు తల్లికి వందనం సాయం అందుతోందన్నారు. స్త్రీశక్తి ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, దీపం 2.0 కింద 1.08 కోట్ల కుటుంబాలకు ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నట్లు వివరించారు. అన్నదాత సుఖీభవ ద్వారా 46.86 లక్షల మంది రైతులకు లబ్ధి చేకూరుతోందన్నారు.

2లో..

# దమ్ము లేకుంటే జగన్ రాజీనామా చేయాలి

- గవర్నర్ బడ్జెట్ ప్రసంగం అంతా డొల్ల
- కూటమి హామీలు సూపర్ ప్లాఫ్
- అవాస్తవాలతో ప్రజలను మోసం చేస్తున్నారు
- వైఫల్యాలను కప్పిపుచ్చుకునే ప్రయత్నం



2లో..

# అడుగడుగునా కాంగ్రెస్ అధికార దుర్వినియోగం: హరీశ్‌రావు





- అధికార దుర్వినియోగం: మున్సిపల్ ఎన్నికల్లో ముఖ్యమంత్రి నుంచి క్షేత్రస్థాయి నాయకుల వరకు అందరూ అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని హరీశ్‌రావు విమర్శించారు.
- నియమావళి ఉల్లంఘన: నామినేషన్ల ప్రక్రియ మొదలుకొని పోలింగ్ వరకు కాంగ్రెస్ శ్రేణులు ఎన్నికల నియమావళిని యథేచ్ఛగా ఉల్లంఘించారని ఆరోపించారు.
- దాడులు మరియు బెదిరింపులు: బీఆర్ఎస్ అభ్యర్థులను బెదిరించడం, వారిపై భౌతిక దాడులకు దిగడం వంటి చర్యలు హేయమైన రాజకీయ సంస్కృతికి నిదర్శనమని మండిపడ్డారు.

2లో..

# మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌దే హవా..

## పీపుల్స్ పల్స్ అంచనా

తెలంగాణలో 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లలో పోలింగ్ ముగిసింది. ఈనెల 13న ఓట్ల లెక్కింపు జరగనుంది. అధికార కాంగ్రెస్ పార్టీ దాదాపు 70 శాతం మున్సిపాలిటీలు, కార్పొరేషన్లను కైవసం చేసుకోనున్నట్లు 'పీపుల్స్ పల్స్' ఎగ్జిట్ పోల్ సర్వే తెలిపింది. మంచిర్యాల, రామగుండం, నల్గొండ, మహబూబ్‌నగర్, కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్లలో కాంగ్రెస్ జోరు కొనసాగుతుందని పేర్కొంది. కరీంనగర్, నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్లను భాజపా కైవసం చేసుకునే అవకాశాలున్నాయని, ఈ రెండు కార్పొరేషన్లలో భాజపా అతిపెద్ద పార్టీగా అవతరించనుందని అంచనా వేసింది.
రాష్ట్రంలోని 68-76 మున్సిపాలిటీలను హస్తం పార్టీ, 29-36 మున్సిపాలిటీలను బీఆర్ఎస్, 3-5 మున్సిపాలిటీలను భాజపా, 0-1 ఎంఐఎం గెలుచుకునే అవకాశం ఉందని తెలిపింది.




2లో..

TGTEL/26/A0320
భారతీయ వెలుగు
జాతీయ తెలుగు దిన పత్రిక
గురువారం ఫిబ్రవరి 12, 2026

# సంపాదకీయం

## మృగ్యమైన మావలంకర్ వారసత్వం

'లోక్‌సభ తొలి స్పీకర్ జీవీ మావలంకర్, రెండవ స్పీకర్ అనంతశయనం అయ్యంగార్, రాజ్యసభ తొలి చైర్మన్, ఉపరాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పార్లమెంటరీ సంస్థల పనితీరుపై గొప్ప ప్రభావాన్ని చూపారు. నిబంధనలు, విధానాలు, సంప్రదాయాలు, పద్ధతులను రూపొందించడంలో వారు హుందాగా, నిష్పాక్షికంగా వ్యవహరించేవారు. రాజ్యసభలో జనసంఘ్ కు ప్రాతినిధ్యం ఉండకపోయినా నేను అతిథుల గ్యాలరీల నుంచి అక్కడి చర్చలను తిలకించేవాడిని. ప్రశ్నోత్తరాల సమయం, వాయిదా తీర్మానాలు, బిల్లులు, తీర్మానాలు, స్థాయీ సంఘాలు, సావధాన నోటీసులు, సభ్యుల హక్కులు మొదలైన వాటన్నింటి గురించి నేర్చుకునే అవకాశం నాకు వారి వల్లే లభించింది. ప్రతిపక్ష బెంచీల్లో కూర్చున్న హేమాహేమీలు కూడా అధికార పక్షం వైపు కూర్చున్న సభ్యులతో సమానంగా అనర్గళంగా మాట్లాడేవారు. ప్రతిపక్షాల హక్కులకు సంరక్షకుడుగా స్పీకర్ నిజాయితీతో వ్యవహరించేవారు. ఈ ఉత్తమ సంప్రదాయాల వల్లే భారత దేశ ప్రజాస్వామ్యం పరీక్షలకు తట్టుకుని నిలబడింది. అంతర్జాతీయంగా తన ప్రతిష్ఠను నిలబెట్టుకుంది' -- ఈ మాటలు ఎవరివో కాదు, భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపకుల్లో ఒకరైన లాల్‌కృష్ణ ఆడ్వాణీవి. తన ఆత్మకథ ' నా దేశం నా జీవితం' లో ఒకప్పటి పార్లమెంటరీ ప్రమాణాల గురించి ఆడ్వాణీ వివరంగా రాశారు.ఏ ప్రమాణాలైనా వ్యక్తులు నిలబెడితేనే సుస్థిరంగా ఉంటాయి. వ్యక్తులు తమ ప్రయోజనాలకోసం ప్రమాణాలను పణంగా పెడితే ఉదాహరణగా చెప్పుకోవడానికి ఏ ప్రమాణాలూ నిలువవు. సమాజంలో దిగజారుతున్న విలువలు పార్లమెంటరీ చర్చలను ప్రభావితం చేస్తే మన ప్రజాస్వామ్య పతనం ఎలా ఉంటుందో చెప్పేందుకు నేడు చట్టసభలు సాగుతున్న తీరే నిదర్శనం. 'మీరు మాకు మార్గనిర్దేశనం చేయండి, మేము దారి తప్పితే అవసరమైతే మాకు బుద్ధి చెప్పండి. మా ప్రవర్తనను సరిదిద్దండి' అని తొలి ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ లోక్‌సభ తొలి స్పీకర్ గణేశ్ వాసుదేవ్ మావలంకర్ ను అభ్యర్థించారు. ఎప్పుడైనా తీవ్ర విభేదాలు నెలకొన్నప్పుడు ప్రధానమంత్రి, స్పీకర్, కార్యదర్శి కలసికట్టుగా సంప్రదించుకుని సమస్యను పరిష్కరించేవారు. ఒక రోజు సభలోనే మావలంకర్, నెహ్రూ మధ్య వాగ్వివాదం జరిగింది. నిబంధనలకు విరుద్ధంగా ఒకే రోజు రెండోసారి ప్రకటన చేయాలని నెహ్రూ సంకల్పించారు. అయితే అలా మాట్లాడడం నిబంధనల ప్రకారం కుదరదని మావలంకర్ స్పష్టం చేశారు. నెహ్రూ సరేనంటూ వెనక్కు తగ్గారు. ఆర్డినెన్స్ లను మావలంకర్ తీవ్రంగా వ్యతిరేకించేవారు. అరుదైన పరిస్థితుల్లో మినహా ఆర్డినెన్సులు జారీ చేయవద్దని స్పష్టంగా చెప్పేవారు. ఈ విషయమై ప్రధానికి లేఖ రాసేవారు. న్యాయపరమైన సందేహం వస్తే స్వయంగా అటార్నీ జనరల్ ను సంప్రదించేవారు. స్పీకర్ న్యాయమూర్తిగా వ్యవహరించాలని మావలంకర్ చెప్పేవారు. నెహ్రూ కూడా మావలంకర్ కు సమున్నత గౌరవం ఇచ్చేవారు. పార్లమెంటరీ కమిటీల్లో తమ నిర్ణయాలను శల్యపరీక్ష చేస్తున్నారని అధికారులు నెహ్రూకు ఫిర్యాదు చేసినప్పుడు దాని గురించి మాట్లాడడం తన పరిధిలో లేదని, స్పీకర్ నే సంప్రదించమని సలహా ఇచ్చేవారు. అనేక విషయాలకు సంబంధించి మావలంకర్ రూపొందించిన నియమ నిబంధనలే ఇప్పటికీ ఉన్నాయి. ' పాలక, ప్రతిపక్షాల మధ్య సరైన సమతుల్యత ఉండేలా చేస్తూ, సభను

# ఐక్యంగా మరో 15 ఏళ్లు కూటమి కొనసాగాలి

మొదటిపేజీ తరువాయి

**కూటమి ధర్మం, నిబద్ధత**

ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మాట్లాడుతూ గత ఐదేళ్ల వైసీపీ విధ్వంసం నుంచి రాష్ట్రాన్ని ప్రగతి పథంలోకి తీసుకువస్తున్నామని తెలిపారు. కూటమి పార్టీల మధ్య ఏవైనా భిన్నాభిప్రాయాలు ఉంటే అంతర్గతంగా పరిష్కరించుకోవాలని, ప్రతి ఒక్కరూ కూటమి ధర్మానికి కట్టుబడి ఉండాలని సూచించారు. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల్లో ఎమ్మెల్యేలు, మంత్రులు భాగస్వామ్యం పంచుకోవాలని కోరారు.

**అసెంబ్లీ నిర్వహణ, బాధ్యత**

శాసనసభ సమావేశాలను సభ్యులు సీరియస్ గా తీసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. సభలో ప్రజలకు ఉపయోగపడే అంశాలపై అర్థవంతమైన చర్చలు జరగాలన్నారు. ఉదయం 9 నుండి మధ్యాహ్నం 1 గంట వరకు సభ్యులందరూ సభలో ఉండాలని, ప్రజల ఆమోదయోగ్యంగా చర్చలు సాగాలని పేర్కొన్నారు. విప్ లు తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని, సభ్యుల ప్రసంగాలు, మంత్రుల సమాధానాలు సక్రమంగా ఉండేలా చూడాలన్నారు.

**కేంద్ర సాయం, కీలక ప్రాజెక్టులు**

రాష్ట్రం ఆర్థిక కష్టాల్లో ఉన్నప్పటికీ కేంద్రం అందిస్తున్న సహకారం వల్లనే అనేక పథకాలు అమలు చేస్తున్నామని చంద్రబాబు తెలిపారు. అమరావతి, పోలవరం ప్రాజెక్టులకు కేంద్ర నిధులు వెన్నుముకగా నిలిచాయన్నారు.



2027 జూన్ నాటికి పోలవరం పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని ప్రకటించారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ను నిలబెట్టేందుకు కేంద్రం తన విధానాలను మార్చుకుని మరీ సాయం చేసిందని, ఫలితంగా ప్లాంట్ లాభాల బాట పట్టిందని వివరించారు.

**గత ప్రభుత్వ అరాచకాలపై విమర్శ**

వైసీపీ హయాంలో జరిగిన అరాచకాలను ముఖ్యమంత్రి ఈ సందర్భంగా గుర్తు చేశారు. పవన్ కల్యాణ్ పర్యటనలను అడ్డుకోవడం, ప్రతిపక్ష నేతలను ఇబ్బందులకు గురి చేయడం వంటి చర్యలను ఎండగట్టారు. అనేక సవాళ్లను ఎదుర్కొని కూటమి ఐక్యంగా నిలబడిందని, నేడు విమర్శలు చేస్తున్న వారు తమ పాత అరాచకాలను విస్మరిస్తున్నారని మండిపడ్డారు.

**20 నెలల పాలనలో విజయాలు**

ప్రభుత్వం అమలు చేస్తున్న 60 రకాల సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ముఖ్యమంత్రి వివరించారు. తల్లికి వందనం కింద రూ.10,090 కోట్లు, ఉచిత బస్సు ప్రయాణాల కోసం రూ.1,532 కోట్లు, దీపం-2 పథకం ద్వారా ఉచిత సిలిండర్ల పంపిణీకి రూ.2,891 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు.



ఎన్టీఆర్ భరోసా కింద దేశంలోనే అత్యధికంగా 63 లక్షల మందికి పింఛన్లు ఇస్తున్నామని, ఇప్పటివరకు రూ.58,654 కోట్లు వెచ్చించామని వెల్లడించారు.

**రైతు, సామాజిక సంక్షేమం**

అన్నదాత సుఖీభవ ద్వారా రైతులకు రూ.6,310 కోట్లు, మత్స్యకార భరోసా, చేనేతలకు ఉచిత విద్యుత్ వంటి పథకాలతో అన్ని వర్గాలను ఆదుకుంటున్నామని తెలిపారు. అన్నా క్యాంటీన్ల ద్వారా 7.50 కోట్ల భోజనాలు అందించామని, ఎస్సీ వర్గీకరణ ద్వారా సామాజిక న్యాయం చేకూర్చామని వివరించారు. అర్చకులు, నాయీ బ్రాహ్మణులు, జూనియర్ లాయర్లకు గౌరవ వేతనాలు పెంచినట్లు పేర్కొన్నారు.

**ఉద్యోగాల భర్తీ, మౌలిక వసతులు**

మెగా డీఎస్సీ ద్వారా 15,941 టీచర్ పోస్టులు, 5,757 కానిస్టేబుల్ పోస్టుల భర్తీ ప్రక్రియ చేపట్టినట్లు సీఎం తెలిపారు. పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు వంటి విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్నామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రూ.4,000 కోట్లతో రహదారుల నిర్మాణం, మరమ్మతులు చేపడుతున్నామని వివరించారు.

**పారిశ్రామికాభివృద్ధి, పెట్టుబడులు**

విశాఖలో సీఐఐ సమ్మిట్ ద్వారా రూ.13.25 లక్షల కోట్ల పెట్టుబడులు, 16.13 లక్షల ఉద్యోగాలకు అవకాశం ఏర్పడిందని తెలిపారు. గూగుల్ ఏఐ డేటా సెంటర్, టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి సంస్థల రాకతో ఐటీ రంగం పుంజుకుందన్నారు. 175 నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు.

**జల భద్రత, విద్యుత్ రంగం**

సాగునీటి ప్రాజెక్టులకు రూ.23,793 కోట్లు ఖర్చు చేశామని, హంద్రీనీవా పనులు పూర్తి చేసి సీమకు 43 టీఎంసీల నీటిని తరలించామని తెలిపారు. విద్యుత్ చార్జీలు పెంచకుండా ట్రూ అప్ భారాలను ప్రభుత్వం భరిస్తోందని పేర్కొన్నారు. ఉచిత ఇసుక విధానం, పేదల గృహనిర్మాణ పథకాలతో సామాన్యులకు మేలు చేస్తున్నామని వివరించారు.

**సుపరిపాలన, సాంకేతికత**

వాట్సప్ గవర్నెన్స్, మన మిత్ర సేవల ద్వారా వేగవంతమైన పాలన అందిస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. గంజాయి, డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ఈగల్ టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేశామన్నారు. 20 నెలల కాలంలో రాష్ట్ర ఆర్థిక వృద్ధి 11.28 శాతంగా నమోదైందని, ఈ ప్రగతిని ప్రజలకు వివరించాల్సిన బాధ్యత ఎమ్మెల్యేలపై ఉందని చంద్రబాబు స్పష్టం చేశారు.

# మనమెక్కడ చమురు కొనాలో అమెరికా చెబుతోంది: రాహుల్ గాంధీ

మొదటిపేజీ తరువాయి

తన ప్రసంగంలో వాణిజ్య ఒప్పందంతో పాటు ఏఐ ప్రభావం వంటి అంశాల గురించి ప్రస్తావించారు. ప్రపంచంలో మారుతున్న పరిణామాలకు అనుగుణంగా బడ్జెట్ ఏమాత్రం ప్రతిబింబించలేదన్నారు.

"ప్రపంచమంతా ఏఐ యుగంలోకి వెళ్తోందని చెబుతున్నారు. దీనివల్ల భారతీయ ఐటీ కంపెనీలు నష్టపోయే ప్రమాదం ఉంది. సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ల ఉద్యోగాలకు ప్రమాదం ఉంది. మన దేశానికి ప్రతిభావంతులైన యువతరం పెద్ద ఆస్తి. ఏఐకి ఇంధనమే డేటా.. డేటా లేకుండా ఏఐ ఏమీ చేయలేదు. అమెరికా సూపర్ పవర్‌గా కొనసాగాలంటే భారత్ డేటానే కీలకం. గతంలో అధిక జనాభాను సమస్యగా భావించేవారు.. కానీ జనాభా మనకు అతిపెద్ద ఆస్తి. కానీ మన డేటాను రక్షించుకునేందుకు ఇండియా చర్యలు తీసుకోలేదు. అమెరికా కంపెనీల కోసం ట్యాక్స్ హాలిడే ప్రకటించింది" అని రాహుల్ గాంధీ అన్నారు.

**ఒప్పందంతో అమెరికాకే మేలు**

"మన దేశం ఏ దేశాల నుంచి చమురు కొనుగోలు చేయాలో అమెరికా చెబుతోంది. వాళ్లు చెప్పినట్లు చేయకపోతే 50 శాతం టారిఫ్‌లు వేస్తామని బెదిరిస్తున్నారు. అమెరికా డిమాండ్లకు తలొగ్గి కీలక వ్యవసాయ ఉత్పత్తులకు భారత్ ద్వారాలు తెరిచింది. గతంలో భారత ఉత్పత్తులపై ఒకప్పుడు కేవలం 3 శాతం పన్ను ఉండేది. ఇప్పుడు అది 18 శాతానికి చేరింది. అమెరికా దిగుమతులను 46 బిలియన్ డాలర్ల నుంచి 100 బిలియన్ డాలర్లకు పెంచేశారు. భారత్‌కు ఈ ఒప్పందం ఎలాంటి భరోసా ఇవ్వడం లేదు. డాలర్‌ను రక్షించుకునేందుకు ఈ ఒప్పందం దోహదపడుతోంది. " అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు.

**రాహుల్ ప్రసంగంపై రగడ**

బడ్జెట్‌పై ప్రసంగం సందర్భంగా రాహుల్ గాంధీ ఎప్‌స్టీన్ ఫైల్స్ గురించి ప్రస్తావన తీసుకురాగా.. స్పీకర్ స్థానంలో ఉన్న జగదాంబికా పాల్ అభ్యంతరం వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా అదానీ, అనిల్ అంబానీ, హర్దీప్‌సింగ్ పూరీ పేర్లను ప్రస్తావించడంపై రవిశంకర్ ప్రసాద్ పాయింట్ ఆఫ్ ఆర్డర్ లేవనెత్తారు. దీంతో రాహుల్ గాంధీ వ్యాఖ్యలను రికార్డులను తొలగించాలని స్పీకర్ ఆదేశించారు. బడ్జెట్ గురించి మాత్రమే మాట్లాడాలని స్పీకర్ సూచించారు. పలుమార్లు రాహుల్ గాంధీ మాట్లాడేందుకు ప్రయత్నించగా.. అధికారపక్ష సభ్యుల నుంచి అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. అమెరికాకు తలొగ్గి డేటాను, వ్యవసాయాన్ని, ఇంధన రంగాన్ని అమ్మకానికి పెట్టారంటూ రాహుల్ గాంధీ వ్యాఖ్యానించి తన ప్రసంగాన్ని ముగించారు.

# గ్రూప్-1 మూల్యాంకనంలో అక్రమాలు నిగ్గుతేల్చేందుకు సిట్: ఏపీ హైకోర్టు

మొదటిపేజీ తరువాయి

కేసు దర్యాప్తులో రాష్ట్రం వెలుపలి ఫోరెన్సిక్ నిపుణుల సాయం తీసుకోవాలని సూచించింది. ఎంపికైన అభ్యర్థుల జవాబుపత్రాలు భద్రంగా ఉన్నాయో, లేదో నిర్ధారించాలని స్పష్టం చేసింది. జవాబు పత్రాలు తారుమారు చేశారా? అనే అంశాన్నీ ఫోరెన్సిక్ నిపుణులతో నిర్ధారించాలని ఆదేశించింది.

# అడుగడుగునా కాంగ్రెస్ అధికార దుర్వినియోగం: హరీశ్‌రావు

మొదటిపేజీ తరువాయి



హైదరాబాద్: మున్సిపల్ ఎన్నికల్లో.. ముఖ్యమంత్రి మొదలు మంత్రులు, ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ నాయకులు అడుగడుగునా అధికార దుర్వినియోగానికి, ఎన్నికల నియమావళి ఉల్లంఘనలకు పాల్పడటం దుర్మార్గమని మాజీ మంత్రి హరీశ్ రావు మండిపడ్డారు. నామినేషన్ల దాఖలు మొదలు పోలింగ్ వరకూ కాంగ్రెస్ అనేక అరాచకాలకు పాల్పడటం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని ఆక్షేపించారు. బీఆర్ఎస్ అభ్యర్థులను బెదిరించడం, వారిపై భౌతిక దాడులకు తెగబడటం హేయమైన రాజకీయ సంస్కృతికి నిదర్శనమని విమర్శించారు.చట్టాన్ని లెక్కచేయకుండా అధికార పార్టీ నాయకుల అడుగులకు మడుగులొత్తిన కొందరు పోలీసుల తీరు గర్హనీయమని ఖండించారు. ఎన్నికల్లో గెలుపు కోసం కాంగ్రెస్ ఇలాంటి నీచ రాజకీయాలకు తెగబడటం ప్రజాస్వామ్య వ్యవస్థను అవమానించడమేనని అన్నారు. కాంగ్రెస్ కుట్రలు, కుతంత్రాలు, డబ్బు సంచులు, దుష్ట పన్నాగాలు ప్రజల తీర్పును ఏమాత్రం ప్రభావితం చేయలేవని హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. అధికార పార్టీ అకృత్యాలకు అదరకుండా, బెదరకుండా బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపు కోసం చివరి వరకు కృషి చేసిన పార్టీ శ్రేణులకు అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. బీఆర్ఎస్‌పై విశ్వాసంతో ఓటు వేసిన ప్రతి ఓటరుకు ధన్యవాదాలు చెప్పారు.

# మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌దే హవా..

మొదటిపేజీ తరువాయి

8-14 మున్సిపాలిటీల్లో 'నువ్వా నేనా?' అన్నట్టు పోటీ ఉందని పేర్కొంది. మొత్తం 116 మున్సిపాలిటీల్లో కాంగ్రెస్‌కు 36 శాతం, బీఆర్ఎస్‌కు 29.7 శాతం, భాజపాకు 19.3 శాతం, ఎంఐఎంకు 2 శాతం ఓట్లు వచ్చే అవకాశాలు ఉన్నాయని వివరించింది.కాంగ్రెస్ పార్టీ 1210-1290 వార్డుల్లో, బీఆర్ఎస్ 860-930, భాజపా 250-270, ఎంఐఎం 35-44, సీపీఐ 12-17, సీపీఎం 10-14, ఇతరులు 90-110 వార్డులు గెలుచుకునే అవకాశముందని పీపుల్స్ పల్స్ సర్వే తెలిపింది. నిజామాబాద్, కరీంనగర్, మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్లలో ఎంఐఎం కింగ్ మేకర్ కానుంది. ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ పార్టీ ఒక్క మున్సిపల్ కార్పొరేషన్ కూడా గెలిచే అవకాశాలు లేవు.

**కార్పొరేషన్ల వారీగా అంచనాలు..**

రామగుండం: కాంగ్రెస్ 30-34, బీఆర్ఎస్ 16-20, భాజపా 3-6, ఇతరులు 4-7 డివిజన్లు

మంచిర్యాల: కాంగ్రెస్ 39-43, బీఆర్ఎస్ 8-12, భాజపా 6-9, ఇతరులు 1-2

కొత్తగూడెం: కాంగ్రెస్ 28-34, బీఆర్ఎస్ 7-9, సీపీఐ 14-16, ఇతరులు 2-4

మహబూబ్‌నగర్: కాంగ్రెస్ 26-30, బీఆర్ఎస్ 18-22, భాజపా 6-8, ఎంఐఎం 2-4, ఇతరులు 0-1

నల్గొండ: కాంగ్రెస్ 21-26, బీఆర్ఎస్ 8-12, భాజపా 6-10, ఎంఐఎం 2-4, ఇతరులు 1-2

నిజామాబాద్: కాంగ్రెస్ 10-16, బీఆర్ఎస్ 2-4, భాజపా 26-31, ఎంఐఎం 8-12, ఇతరులు 1-2

కరీంనగర్: కాంగ్రెస్ 14-16, బీఆర్ఎస్ 10-12, భాజపా 24-29, ఎంఐఎం 6-9, ఇతరులు 1-3

# ఓటేసిన పలువురు ప్రముఖులు

మొదటిపేజీ తరువాయి

కరీంనగర్ పట్టణంలో ఓటేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్.. రాష్ట్రంలోని ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్యంలో ఓటు అనే ఆయుధాన్ని కుటుంబ సభ్యులతో కలిసి వినియోగించుకోవాలని బండి సంజయ్ కోరారు. మంచిర్యాలలోని హైటెక్‌సిటీలో 227వ నంబర్ పోలింగ్ బూత్‌లో మంత్రి వివేక్ వెంకటస్వామి ఓటు వేశారు. కామారెడ్డి పట్టణంలోని 151 పోలింగ్ బూత్ లో ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ ఆలీ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎంపి ధర్మపురి అర్వింద్ తదితరులు కూడా తమ ఓటు హక్కును వినియోగించుకున్నరు. రాష్ట్రంలోని ఏడు కార్పొరేషన్లు, 116 మున్సిపాలిటీలకు జరుగుతున్న ఈ పోలింగ్ సాయంత్రం 5 గంటలకు ముగిసింది.

# స్వర్ణాంధ్ర 2047 లక్ష్యంగా కూటమి సుపరిపాలన

మొదటిపేజీ తరువాయి



మెగా డీఎస్సీ ద్వారా 15,941 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ పూర్తి చేశామన్నారు.

యూనివర్సల్ హెల్త్ పాలసీ ద్వారా రాష్ట్రంలోని ప్రతి వ్యక్తికి రూ.2.5 లక్షల వరకు, పేద కుటుంబాలకు రూ.25 లక్షల వరకు ఉచిత బీమా కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని గవర్నర్ వెల్లడించారు. 113 నియోజకవర్గాల్లో అన్నా క్యాంటీన్లు ఏర్పాటు చేశామని, త్వరలో గ్రామీణ ప్రాంతాలకూ విస్తరిస్తామన్నారు. మహిళలను పారిశ్రామికవేత్తలుగా మార్చేందుకు శిక్షణ ఇస్తున్నామని, ఎస్సీ వర్గీకరణ ద్వారా అన్ని వర్గాలకు న్యాయం చేశామని తెలిపారు.

రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు పోలవరం వెన్నెముక అని, 2027 జూన్ నాటికి దానిని పూర్తి చేస్తామని గవర్నర్ ధీమా వ్యక్తం చేశారు. అమరావతి పునర్నిర్మాణం వేగంగా సాగుతోందని,



దీనికి కేంద్రం చట్టబద్ధత కల్పిస్తోందని తెలిపారు. సీఐఐ సదస్సు ద్వారా రూ.13.25 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు జరిగాయని పేర్కొన్నారు. వినియోగదారులపై భారం పడకుండా రూ.4,498 కోట్ల విద్యుత్ ట్రూ అప్ భారాన్ని ప్రభుత్వమే భరిస్తోందన్నారు. 2025-26 అంచనాల ప్రకారం రాష్ట్ర జీఎస్డీపీ రూ.17.62 లక్షల కోట్లకు చేరిందని, సుపరిపాలన ద్వారా హ్యాపీ ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు.

# దమ్ము లేకుంటే జగన్ రాజీనామా చేయాలి

మొదటిపేజీ తరువాయి

రాష్ట్ర గవర్నర్ బడ్జెట్ ప్రసంగం అంతా అవాస్తవాలని, రాష్ట్ర అభివృద్ధిపై ప్రభుత్వానికి దశ, దిశ లేవని ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి విమర్శించారు. కూటమి ప్రభుత్వం 19 నెలల వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికే గవర్నర్ తో అబద్ధాలు చెప్పించిందని మండిపడ్డారు. సూపర్ సిక్స్ హామీలు సూపర్ ఫ్లాఫ్ అయ్యాయని, నిరుద్యోగ భృతి, ఆడబిడ్డ నిధి వంటి పథకాలకు దిక్కులేదని ధ్వజమెత్తారు. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పేరుతో లక్షలాది మందికి టోకరా వేశారని, మెగా డీఎస్సీని దగా డీఎస్సీగా మార్చారని ఆరోపించారు.

పెట్టుబడులు, ఉద్యోగాల కల్పనపై ప్రభుత్వం చెబుతున్నవన్నీ అభూత కల్పనలని షర్మిల పేర్కొన్నారు. ఆరోగ్యశ్రీని నిర్వీర్యం చేశారని, పోలవరం ఎత్తు తగ్గించి రాష్ట్ర జీవనాడిని దెబ్బతీశారని విమర్శించారు. విద్యుత్ భారం మోపి మళ్ళీ తగ్గించామని చెప్పడం సిగ్గుచేటన్నారు. ఉపాధి హామీ పథకాన్ని కాదని కొత్త పథకాలతో గొప్పలు చెప్పుకోవడం మూర్ఖత్వమన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను నిలదీయకుండా ప్రతిపక్ష హోదా కోసం వైసీపీ సభకు వెళ్లకపోవడం దారుణమన్నారు. ప్రజల కోసం పోరాడే ధైర్యం లేకుంటే జగన్ తన ఎమ్మెల్యేలతో కలిసి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

# నేషనల్ కరాటేలో బంగారు పతకాలు సాధించిన నాచారం ఛాంపియన్స్






**భారతీయ వెలుగు,హైదరాబాద్, ఫిబ్రవరి 11:**
జపాన్ కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ మెమోరియల్ నేషనల్ ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ పోటీలు గుంటూరు జిల్లా, మంగళగిరి నియోజకవర్గంలోని తాడేపల్లి, ఐ ర్ ఏ కన్వెన్షన్ లో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ పోటీలకు దేశంలోని నలుమూలల నుండి క్రీడాకారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర, ఉప్పల్ నియోజకవర్గ, నాచారం డివిజన్ నుండి బి.రాము స్పారింగ్ విభాగంలో మరియు బి.ఆదర్శిని కటాస్ లో పాల్గొని తమ నైపుణ్యాన్ని ప్రదర్శించి బంగారు పథకం సాధించారు. వీరిరువురిని తెలంగాణ చీఫ్ ఎగ్జామినర్ రాపోల్ సుదర్శన్ మరియు మాస్టర్. రాజశేఖర్ రెడ్డి ప్రత్యేకంగా అభినందిస్తూ వారికి బంగారు పథకాలు అందజేశారు. ఈ సందర్భంగా రాపోల్ సుదర్శన్ మాట్లాడుతూ, బి.రాము గౌడ్ మరియు ఆదర్శిని నేషనల్ కరాటేలో బంగారు పథకాలు సాధించి తెలంగాణ రాష్ట్ర కీర్తిని అంతర్జాతీయ స్థాయిలో నిలబెట్టడమే కాకుండా నేటితరం యువతకు ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. వీరు భవిష్యత్తులో మరిన్ని పథకాలు సాధించి ఒలంపిక్స్ స్థాయికి ఎదగాలని దీవించారు.

# పోలీసులు విధులు నిర్వహిస్తారు - తప్పు చేస్తే ఎవరిని వదిలి పెట్టం

## - తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి



**భారతీయ వెలుగు: చీఫ్ బ్యూరో హైదరాబాద్, ఫిబ్రవరి:11,**
పోలీసులు శాంతి భద్రతల పరిరక్షణ కోసం పనిచేస్తారని, అధికార, ప్రతి పక్షం అనే తేడాలు ఉండయని తప్పుచేసిన వారు ఎంతటి వారైనా వదిలిపెట్టే ప్రసక్తే ఉండదని తెలిపారు. బుధవారం జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల్లో పోలింగ్ కేంద్రాల వద్ద జరిగే గొడవలపై స్పందించిన డీజీపీ శివధర్ రెడ్డి అధికార పార్టీకి పోలీసుల మద్దతు అనేది అవాస్తవం అన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కల్గించే వారు అధికార, ప్రతిపక్షం పార్టీలు అయినా పోలీసులకు సమానమే అన్నారు. నల్గొండ, కరీంనగర్‌లో జరిగేవి చిన్న-చిన్న గొడవలేనని క్షేత్ర స్థాయిల్లో పార్టీల, వ్యక్తిగత విషయాలు మనసులో పెట్టుకొని అదనుకోసం ఎదురుచూచి గొడవలకు దిగుతారని, పలు కేసుల్లో లోతుగా విచారణ జరిపితే అసలు విషయాలు బయట పడతాయని వివరించారు. రాష్ట్రంలోని 7 మున్సిపల్ కార్పొరేషన్లు, 116 మున్సిపాలిటీల్లో పోలింగ్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణ కోసం 3 వేల మంది అదనపు బలగాలను రంగంలోకి దించామని, ఓటర్లు నిర్భయంగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని డీజీపీ సూచించారు.మధ్యాహ్నం వరకు మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా జరుగుతోందని డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు.

# దోమల నివారణకు పిచికారీ



**భారతీయ వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి(సత్తి వెంకటరెడ్డి,అనపర్తి/పెదపూడి):**
అనపర్తి నియోజకవర్గం పెదపూడి మండలం శహపురం లో దోమల నివారణకు ఎంపీడీవో కె నరేంద్ర రెడ్డి, డిప్యూటీ ఎంపీడీవో ఎంఎస్ఎన్ రెడ్డి ఆదేశాల మేరకు కార్యదర్శి చంద్రకళ చర్యలు చేపట్టారు. బుధవారం పెదపూడి మండలం శహపురం లో దోమల నివారణకు వివిధ రకాల మిశ్రమ మందు పిచికారి చేయించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో, డిప్యూటీ ఎంపీడీవో మాట్లాడుతూ ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి సూచన మేరకు పిచికారి చేయించడం జరిగిందని,గ్రామంలో 15 రోజుల్లో మరోసారి పిచికారీ చేయించడం జరుగుతుందని చెప్పారు.దోమల నివారణకు పెదపూడి మండలంలోని అన్ని గ్రామాల్లో మందు పిచికారి చేయించాలని కార్యదర్శులను ఆదేశించడం జరిగిందని ఎంపీ డిప్యూటీ ఎంపీడీవో అన్నారు.కాగా దోమల బాధతో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని దోమల నివారణకు విస్తృత చర్యలు చేపట్టడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# సార్వత్రిక సమ్మెకు బి ఎం ఎస్ దూరం

## - ఆటో,రవాణా బంద్ దూరం

**భారతీయ వెలుగు శేరీ లింగంపల్లి ప్రతినిధి**
సార్వత్రిక సమ్మె పేరుతో కమ్యూనిస్టులు , కాంగ్రెస్ పార్టీ దాని తోకలాగ వ్యవరిస్తున్న బి.ఆర్.యస్ అనుబంధ కార్మిక సంఘాల సార్వత్రిక సమ్మె ను బియంయస్ అనుబంధ తెలంగాణ ఆటో, ట్యాక్సీ డ్రైవర్స్ యూనియన్ , భారతీయ ప్రైవేట్ ట్రాన్స్ పోర్ట్ మజ్దూర్ మహా సంఘ్ వ్యతిరేకిస్తున్నది. భారతీయ ప్రైవేట్ ట్రాన్స్ పోర్ట్ మజ్దూర్ మహా సంఘ్ బియంయస్ జాతీయ ప్రధాన కార్యదర్శి రవిశంకర్ అల్లూరి పేర్కొన్నారు.అసలు సార్వత్రిక సమ్మె వేరు, భారత్ బంద్ వేరు సమ్మె పేరుతో బంద్ నిర్వహించడం దేశ పరిస్థితులను దెబ్బతీయడమే అని భావిస్తున్నామన్నారు..ప్రతిసారి భారత్ బంద్ కు ఆటో డ్రైవర్లను, రవాణా వాహనాలను బంద్ చేయించి చంకలు కొట్టుకునే ప్రయత్నం చేయడం రాజకీయ పార్టీ సంఘాలు మానుకోవాలని బియంయస్ హెచ్చరిస్తున్నది. ఫిబ్రవరి 12 నాడు తెలంగాణలో , దేశంలో ఏ రాష్ట్రంలో కూడా ఆటో , రవాణా బంద్ లేదని కావున డ్రైవర్లు యధావిధిగా తమబండ్లు నడుపుకోవాలని, ఎవరైనా అడ్డగిస్తే స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలియ చేస్తున్నాము. ఎవరైనా ఆటో డ్రైవర్ల పై దాడి చేస్తే కేసులు తప్పవని దానికి పోలీస్ శాఖ బాధ్యత వహించాల్సి వస్తుందని తెలియ చేస్తున్నా అన్నారు. ఎవరైనా ఇబ్బందులు పెడితే ఈ నెంబర్ ని సంప్రదించాలని ఆయన కోరారు
9440333662

# మరుగు దొడ్డిగా మారిన అనపర్తి - అర్తమూరు రోడ్డు

## - భరించలేని కంపుతో ఇబ్బందిపడుతున్న వాహనదారులు



**భారతీయ వెలుగు తూ.గో.జిల్లా ప్రతినిధి (స్పెషల్ న్యూస్,సత్తి వెంకటరెడ్డి,అనపర్తి):**
రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి మూడో శనివారం స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమం చేపట్టి పర్యావరణ పరిరక్షణకు కృషి చేసే దిశగా నిర్ణయం తీసుకోవడం జరిగింది.అయితే ఇంకా కొన్ని చోట్ల అధికారులు తగిన చర్యలు తీసుకోకపోవడం ఆశ్చర్యకరం.దీనికి ఉదాహరణ మండపేట మండలం అర్తమూరు వెళ్లే రోడ్లో నియోజకవర్గ కేంద్రం "అనపర్తి" నల్ల కాలువ వంతెన వద్ద రోడ్డు పక్కనే మలవిసర్జన చేయడం వల్ల అటుగా పయనించే ద్విచక్ర వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధ్వానంగా తయారైన అనపర్తి - అర్తమూరు రోడ్డు కు నిధులు మంజూరు చేయించి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి రోడ్డు నిర్మాణం చేయించడం జరిగింది. దీంతో ఆ రోడ్డు మీదుగా ప్రయాణించే వాహనదారులకు ఎంతో సౌకర్యవంతంగా ఉంటుంది.అయితే రోడ్డు పక్కనే మల విసర్జన చేయడం వల్ల ఆ ప్రాంతం మరుగుదొడ్డిగా మారి కంపు కొడుతోంది. ఈ విధంగా రోడ్డునే మల విసర్జనకు ఉపయోగించడం వలన నీరు, గాలి కాలుష్యమై తీవ్రమైన వ్యాధుల వ్యాప్తికి దారి తీస్తాయని కావున సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. ఒకపక్క స్వచ్ఛ భారత్ మిషన్ ద్వారా మరుగుదొడ్ల నిర్మాణం, అవగాహన కల్పిస్తున్నప్పటికి ఇంకా అనేక చోట్ల రోడ్లపై మలవిసర్జన చేయడం పెద్ద సమస్య గా మారే అవకాశం ఉంది. వ్యవసాయ పనులు చేయడానికి ఇతర ప్రాంతాల నుండి వచ్చే కూలి కుటుంబాలు ఎన్నో ఏళ్లుగా నల్ల కాలువ ప్రాంతంలో తాత్కాలికంగా నివసించడం జరుగుతుంది. ముఖ్యంగా అటువంటివారు ఆ ప్రదేశాన్ని తెల్లవారుజామున రహదారి పక్కనే మలవిసర్జన చేసి మరుగుదొడ్డి గా ఉపయోగించడం కూడా జరుగుతుంది.అదే ప్రాంతానికి కూతవేటు దూరంలో సర్పంచ్ గృహం ఉండటం విశేషం.కాబట్టి పంచాయితీ లేదా ఇతర నిధులతో ఆ ప్రాంతంలో ఎక్కడైనా మరుగుదొడ్డులు నిర్మిస్తే ఈ సమస్యకి పరిష్కారం లభించే అవకాశం ఉందని అధికారులకు, స్థానిక ప్రజా ప్రతినిధులకు ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# రూ.32 కోట్లతో కాచిగూడ డివిజన్ అభివృద్ధి

## - బీజేపీ కార్పొరేటర్ కన్నె ఉమా రమేష్ యాదవ్



భారతీయ వెలుగు,హైదరాబాద్, ఫిబ్రవరి 11: గత ఐదు సంవత్సరాల కార్పొరేటర్ పాలనలో కాచిగూడ డివిజన్ లో రూ.32కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టినట్లు డివిజన్ కార్పొరేటర్ కన్నె ఉమా రమేష్ యాదవ్ తెలిపారు. బుధవారం నింబోలిఅడ్డ లోని బీజేపీ పార్టీ డివిజన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ డివిజన్ అభివృద్ధి కోసం మరో రూ.5 కోట్ల వరకు ప్రతిపాదనలు చేసి అధికారులకు, ప్రభుత్వానికి పంపించడం జరిగిందని తెలిపారు. డివిజన్ పరిధిలో నారాయణగూడ చౌరస్తాలో మోడల్ మార్కెట్ నిర్మాణం చేపట్టి పూర్తయిందని, త్వరలోనే మార్కెట్ను ప్రారంభించి ప్రజలకు, వ్యాపారులకు అందుబాటులోకి తీసుకురావాలని ఆమె అధికారులను కోరారు. బీజేపీ సికింద్రాబాద్ ఎంపీ, కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి, అంబర్పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, వివిధ ప్రభుత్వ విభాగాల అధికారులు, సిబ్బందితో కలిసి డివిజన్ను అన్ని విధాలుగా అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. ప్రజలకు ముఖ్యంగా సీసీ రోడ్లు, బీటీ రోడ్లు, మంచినీటి, డ్రైనేజీ, వర్షపునీటి పైపులైన్ల నిర్మాణం చేపట్టామని, అవసరమైన చోట్ల పవర్ ?బర్ల ఏర్పాటు చేశామని తెలిపారు. ఐదు సంవత్సరాలుగా తనకు సహకరించిన ప్రజలకు అధికారులకు, ప్రజా ప్రతినిధులకు ఈ సందర్భంగా ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు. భవిష్యత్తులో మరిన్ని సేవలు చేసుకునే అవకాశం ప్రజలు కల్పించాలని ఆమె కోరారు. బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ సుభాష్ పటేల్, కాచిగూడ డివిజన్ అధ్యక్షుడు తంగెడిపల్లి బల్వీర్, ప్రధానకార్యదర్శి ఆర్.సంతోష్, శ్రీరాం సాయికుమార్, వాసు, బి.భీమ్ రాజ్, ఎస్.రవియాదవ్, ఎస్.అరవింద్, మల్లిఖార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# 'వాలెంటైన్స్ డే' ను నిషేధించాలి

- భారతీయ సంస్కృతి
- సాంప్రదాయాలకు వాలెంటైన్స్ డే వ్యతిరేకం
- బజరంగ్ సేన రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.ఆర్. లక్ష్మణ్ రావు







**భారతీయ వెలుగు,హైదరాబాద్, ఫిబ్రవరి 11:**
ఫిబ్రవరి 14న నిర్వహించే 'వాలెంటైన్స్ డే' ను నిషేధించాలని బజరంగ్ సేన రాష్ట్ర అధ్యక్షులు ఎన్.ఆర్. లక్ష్మణ్ రావు డిమాండ్ చేశారు. బుధవారం కాచిగూడ లోని బజరంగ్ సేన రాష్ట్ర కార్యాలయంలో వాలెంటైన్ డే ను నిషేధించాలని పోస్టర్ ను ఆయన ఆవిష్కరించారు. వాలెంటైన్స్ డే వేడుక యువతలో తీవ్ర ప్రభావం చూపుతోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు తమ పిల్లలను చురుకుగా పర్యవేక్షించాలని, వాలెంటైన్స్ డే జరుపుకోవడం వల్ల కలిగే సాంస్కృతిక చిక్కుల గురించి వారికి అవగాహన కల్పించాలని కోరారు, ఇది భారతీయ విలువలలో పాతుకుపోయిన పాశ్చాత్య సంప్రదాయం కాదని ఆయన అభివర్ణించారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడటం, ప్రోత్సహించడం యొక్క ప్రాముఖ్యతను ఆయన నొక్కి చెప్పారు. పబ్బులు, హోటళ్ళు, మాల్స్, రిసార్ట్‌లు, ఇతర వ్యాపార సంస్థలు వాలెంటైన్స్ డేను వాణిజ్యీకరించడం పెరుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. అటువంటి సంస్థలు ప్రధానంగా వాణిజ్య లాభాల కోసం ఈ సందర్భాన్ని ప్రోత్సహిస్తాయని, తన దృష్టిలో భారతీయ సంప్రదాయాలకు విరుద్ధంగా ఉన్న పాశ్చాత్య సాంస్కృతిక పద్ధతుల ప్రభావాన్ని పరిమితం చేయడంపై విస్తృత చర్చకు ఆయన పిలుపునిచ్చారు. యువతను ఉద్దేశించి ప్రవీణ్ యాదవ్ మాట్లాడుతూ.. భారతదేశ గొప్ప సాంస్కృతిక వారసత్వాన్ని యువత గర్వించాలని మరియు శివాజీ జయంతి మరియు మహా శివరాత్రి వంటి పండుగలను ఉత్సాహంగా మరియు భక్తితో జరుపుకోవాలని విజ్ఞప్తి చేశారు. భారతీయ సాంస్కృతిక విలువలను నిలబెట్టి అనుసరించాలని ఆయన వారిని ప్రోత్సహించారు. సమావేశంలో భజరంగ్ సేన ఉపాధ్యక్షుడు (తెలంగాణ) ప్రభు బిరాదార్, జాయింట్ సెక్రటరీ శ్రీమతి ఆర్తి మహేంద్రకర్, మనోజ్ మొగల్గిడ్డి, ప్రవీణ్ యాదవ్, రామేశ్వర్ మిశ్రా, అజయ్ నాయుడు, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# వికారాబాద్ పట్టణంలో ఓటు వేసిన జిల్లా కలెక్టర్ కుటుంబం




- వెబ్ క్యాస్టింగ్ ద్వారా పోలింగ్ ను పరిశీలించిన జిల్లా ఎన్నికల అధికారి ప్రతీక్ జైన్





**భారతీయ వెలుగు:చీఫ్ బ్యూరో, వికారాబాద్,**
**ఫిబ్రవరి:11,**
మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా వార్డ్ నెంబర్ 6, పోలింగ్ స్టేషన్ 15 నందు కుటుంబ సభ్యులతో కలిసి తమ ఓటు హక్కును వినియోగించు కున్న జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ జిల్లా ఎన్నికల అధికారి ప్రతీక్ జైన్. జిల్లా కలెక్టరెట్ లో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు వెబ్ క్యాస్టింగ్ ద్వారా నాలుగు నియోజకవర్గాలు వికారాబాద్, తాండూర్, పరిగి, కొడంగల్ మున్సిపల్ పట్టణాల్లో కొనసాగు తున్న పోలింగ్ సరళిని క్షుణ్ణంగా జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ పరిశీలిస్తూ ఎన్నికల సిబ్బందికి అవసరమైన ఏర్పాట్లను ఎప్పటికి అప్పుడే సమకూర్చుతూ తగు సూచనలు చేశారు.

# బైక్‌పై తిరుగుతూ మంత్రి వివేక ప్రచారం

రాజ్యాంగ విలువను, ఎన్నికల విధానాలను రాష్ట్ర కార్మిక, మైనింగ్ శాఖ మంత్రి వివేక్ తుంగలో తొక్కారు. పోలింగ్ జరుగుతున్న బుధవారంసైతం మంచిర్యాల జిల్లా చెన్నూర్ మున్సిపాలిటీలో ప్రచారం చేశారనే విమర్శలు వచ్చాయి. చెన్నూర్ 4, 5 బూత్ లలో కాంగ్రెస్ కార్యకర్తలు, అభ్యర్థులతో కలిసి బైక్ పై తిరుగుతూ ప్రచారం చేశారు. దాదాపు మధ్యాహ్నం 12.25 గంటల సమయంలో బైక్ పై తిరుగుతూ ప్రచారం చేస్తూ కెమెరా కంటపడ్డారు. ఇందుకు సంబంధించిన ఫోటోలు నిమిషాల వ్యవధిలోనే సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. నిన్న సైతం ఇదే తరహాలో క్యాతన్ పల్లి, చెన్నూరు మున్సిపాలిటీ ల్లో తిరుగుతా మంత్రి ప్రచారం చేశారు. దీంతో రాజ్యాంగం, ఎన్నికల కమిషన్ అంటే గౌరవం లేదా.. విచ్చల విడిగా ఇలా అధికార దుర్వినియోగం చేయడం ఏంటి.. మంత్రి స్థాయి వ్యక్తి ఇలా చేయడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఎంత జరుగుతున్న అడ్డుకోవాల్సిన ఎన్నికల సంఘం, అధికారుల తీరు పై విమర్శలు వెల్లువెత్తాయి.మంచిర్యాల జిల్లా లక్సెట్టిపేటలోని ఓ పోలింగ్ కేంద్రం దగ్గర బీఆర్ఎస్ ఏజెంట్ శ్రీనివాస్ గౌడ్‌ను పోలీసులు దౌర్జన్యంగా బయటికి ఈడ్చుకెళ్లారు.



# శివాలయాలు పరిశీలించి కమిటీ సభ్యులకు సూచనలు

**భారతీయ వెలుగు తూ గో జిల్లా ప్రతినిధి(సత్తి వెంకటరెడ్డి,అనపర్తి)**
ఈ నెల 15 న మహాశివరాత్రి సందర్భంగా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం కొంకుదురు బుడతల మామిడి వద్ద ఉన్న శ్రీ బాల త్రిపుర సుందరీ సమేత త్రిముఖ లింగేశ్వర స్వామి ఆలయం వద్ద సిఐ సుమంత్, బిక్కవోలు ఎస్ఐ రవిచంద్ర కుమార్ కమిటీ సభ్యులతో కలిసి ఏర్పాట్లు పర్యవేక్షించారు.ఆలయం,స్నాన ఘట్టాలు పరిశీలించి సిఐ, ఎస్ఐ పలు సూచనలు చేశారు.అనంతరం మండలంలోని కాపవరం, ఊలపల్లి శివాలయాలు సిఐ సుమంత్, ఎస్ఐ రవిచంద్ర కుమార్ సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు.

# సాహిత్యమే సమాజానికి చైతన్య స్ఫూర్తి :: వి.జగదీశ్వర్ గౌడ్

**భారతీయ వెలుగు ప్రతినిధి శేరిలింగంపల్లి,ఫిబ్రవరి 11**
సాహిత్యమే సమాజ చైతన్య స్ఫూర్తియని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్ అన్నారు . శేరిలింగంపల్లి రచయితల సంఘం ఆధ్వర్యంలో చందానగర్ లోని సరస్వతి విద్యా మందిర్ లో శేరసం ద్వితీయ వార్షికోత్సవం, కవి సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర గనుల శాఖ విశ్రాంత డైరెక్టర్ డాక్టర్ వి డి రాజగోపాల్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ హాజరై ప్రసంగించారు.. సమాజాన్ని చైతన్యవంతం చేయడంలో కవుల పాత్ర కీలకమైనదని అన్నారు. జ్ఞానపీఠ అవార్డు గ్రహీతలైన విశ్వనాథ సత్యనారాయణ, సి.నారాయణరెడ్డి, రావూరి భరద్వాజ్ వంటి ప్రముఖులు నేటి కవులకు ఆదర్శంగా నిలుస్తారని అన్నారు. ఆస్తులు కూడబెట్టినా రాని మానసిక ప్రశాంతత మంచి సాహిత్య గ్రంధ పఠనం ద్వారా సిద్ధిస్తుందన్నారు. తెలియని సంగతులను అక్షరం నేర్పిస్తుందని ఆయన తెలిపారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని కవులు



,కళాకారులను ఒక వేదికపైకి తీసుకువచ్చి తెలుగు భాషా, సాహిత్యాల మనుగడకు కృషి చేస్తున్న శేరిలింగంపల్లి రచయితల సంఘం నిర్వాహకులను ఈ సందర్భంగా ఆయన అభినందించారు . అనంతరం రాష్ట్ర గనుల శాఖ విశ్రాంత డైరెక్టర్ వీడి రాజగోపాల్ ,ప్రముఖ కవి, విమర్శకులు గంటా మనోహర్ రెడ్డి ,రామకృష్ణ చంద్రమౌళి ,అంజని కుమారి,టి రామస్వామి యాదవ్ లు మాట్లాడారు.. మనిషిని కదిలించేది ,నడిపించేది కవిత్వమేనని అన్నారు. కవులు అనాధికార శాసనకర్తలని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఇస్లామిక్ సాహితీ



వేదిక అబ్దుల్ రషీద్ సంకలన కర్తగా ప్రచురించిన కవితా సంకలనాన్ని ఆవిష్కరించారు. ఈ సభా కార్యక్రమానికి శేరిలింగంపల్లి రచయితల సంఘం అధ్యక్షులు మోటూరి నారాయణ రావు సమన్వయ కర్తగా వ్యవహారించగా శేరసం ఉపాధ్యక్షులు జేవీ కుమార్ చేపూరి, ప్రధాన కార్యదర్శి రవీందర్ బాబు అరవా, , భీమా శ్రీనివాస రావు, విశ్వనాథరెడ్డి చంద్రశేఖర్ రావులు కవి సమ్మేళనాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సునీతా రెడ్డి, ప్రీతం, కట్ల చంద్రశేఖర్ రెడ్డి, శేఖర్ ముదిరాజ్, శేరసం కవులు డాక్టర్ రమ్య స్వరూప్,కొలచన విజయ భారతి తదితరులు పాల్గొన్నారు.

# గెలుస్తామని ఒట్టు పెట్టి ఓటేసి నారు





– అర్ధాంగుల పదవి కోసం అయ్యగార్ల ఖర్చులు ఎంతో..?

**భారతీయ వెలుగు: చీఫ్ బ్యూరో/వికారాబాద్, ఫిబ్రవరి:11,**
మున్సిపల్ ఎన్నికల్లో తామే గెలుస్తామని ఒట్టు పెట్టి ఓటేసి నారు. ఒక రిపై పోటీకి దిగిన నారు. అది కూడా వారి అర్ధాంగుల పదవి కోసం అయ్యగార్ల ఖర్చులు ఎంతో మరి ఇచ్చిన వారికీ తీసుకున్న వారికీ తప్పా లెక్కింపు పూర్తయ్యే వరకు మిస్టరిగానే ఉంటుంది. ఆ తరుతా ఖర్చులు ఎంత అనేది బయటకు వస్తాయి.చేవెళ్ల మున్సిపల్ 16,17వ వార్డులో ఓటు హక్కు వినియోగించు కున్న బిఆర్ఎస్ పార్టీ 15వ వార్డు అభ్యర్థి నత్తి లావణ్య కృష్ణ రెడ్డి, సమీప ప్రత్యర్థి చేవెళ్ల మున్సిపాలిటీలోని 15వ వార్డులో లిఓటు హక్కును వినియోగించుకున్న ఆ వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి బండారి శైలజా ఆగిరెడ్డి దంపతులు, తామంటే తామే గెలుస్తామనే ధీమా వ్యక్తం చేస్తున్నారు. గతంలో చేవెళ్ల కు సర్పంచ్ గా పనిచేసిన అనుభవం ఒకరిదైతే, మారుతున్న కాలానికి కొత్తగా రాజకీయాల్లోకి వచ్చినవారే నయమంటూ ఓటర్లు వాపోతున్నారు.

# రాజ్యాంగాన్ని ఖూనీ చేశారు..

- పదవుల కోసం ప్రజలను మోసం చేశారు.....
- చందానగర్ లో రాజ్యాంగ నిర్మాత సాక్షిగా పిరాయిశీపు దారులపై శేరిలింగంపల్లి బీ.ఆర్.ఎస్ పార్టీ నిప్పులు...
- పదవుల కోసం విలువలు తాకట్టు.. స్వలాభం కోసం డివిజన్ల తాకట్టు..
- గడువు ముగిసినా పాపం పోదు.. వచ్చే ఎన్నికల్లో ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టాల్సిందే!
- నాడు అధికారంలో ఉన్న కారులో షికారు..నేడు అధికారం లో ఉన్న చేతిలో చేయి....
- రాజ్యాంగం నుండి తప్పించుకున్నా ప్రజా కోర్టులో శిక్ష తప్పదు...

**భారతీయ వెలుగు శేరిలింగంపల్లి ప్రతినిధి**

శేరిలింగంపల్లి నియోజకవర్గం బీ.ఆర్.ఎస్ పార్టీ ముఖ్య నాయకుల,కార్యకర్తల ఆధ్వర్యంలో అంబెడ్కర్ విగ్రహానికి పూల మాల వేసి,
ప్రజాస్వామ్యానికి పునాది అయిన రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తూ, గెలిపించిన ప్రజలకు, పార్టీకి వెన్నుపోటు పొడిచిన కొంత మంది కార్పొరేటర్ల



పాపాలకు నిష్కృతి లేదని శేరిలింగంపల్లి బీఆర్ఎస్ శ్రేణులు మండిపడ్డాయి. నేటితో కార్పొరేటర్ల పదవీ కాలం ముగిసిన నేపథ్యంలో.. బీఆర్ఎస్ నాయకులు స్థానిక అంబేత్కర్ విగ్రహం వద్ద వినూత్న రీతిలో నిరసన తెలిపారు. రాజ్యాంగం రాసిన మీ సాక్షిగానే.. రాజ్యాంగ స్ఫూర్తిని చంపేసిన ఫిరాయింపుదారులను ప్రజలు రాబోయే ఎన్నికల్లో తమ ఓటు ద్వారా శిక్షించాలి.

**నాడు కారులో షికారు.. నేడు చేతిలో చేయి!**

బీఆర్ఎస్ పార్టీ టికెట్‌పై గెలిచి, రెండేళ్లు పదవిని అనుభవించి, తీరా అధికారం మారగానే నైతిక విలువలను వదిలేసి కాంగ్రెస్ గూటికి చేరడాన్ని బీఆర్ఎస్ నేతలు తీవ్రంగా తప్పుబట్టారు. అంబేత్కర్ గారు రాసిన రాజ్యాంగంలోని 10వ షెడ్యూల్ (పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం)ను వీరు తుంగలో తొక్కారు. పదవులకు రాజీనామా చేయకుండా పార్టీ



మారడం అంటే.. పరోక్షంగా రాజ్యాంగాన్ని, బాబాసాహెబ్‌ను అవమానించడమే అని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం స్వలాభం కోసమే ఈ జంపింగ్‌లు జరిగాయని, దీనిని ప్రజలెవరూ హర్షించడం లేదని పేర్కొన్నారు.

**– ప్రజా కోర్టులో శిక్ష తప్పదు**

అంబేత్కర్ విగ్రహం సాక్షిగా బీఆర్ఎస్ నాయకులు చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో వేడి పుట్టించాయి. నేటితో మీ పదవీ కాలం ముగిసింది, రేపటి నుంచి మీరు కూడా 'మాజీ' లే, ఏ ముఖం పెట్టుకుని మళ్లీ ఓట్లు అడగడానికి వస్తారు? అని ప్రశ్నించారు. రాజ్యాంగబద్ధంగా ఎన్నికై, రాజ్యాంగ విరుద్ధంగా ప్రవర్తించిన ఈ 'మాజీ'లకు రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు.

**– పిరాయింపు దారులను డివిజన్ల నుంచి తరిమికొట్టండి**




అవకాశవాద రాజకీయాలకు పాల్పడిన వారిని, పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు వదిలివెళ్ళిన వారిని మళ్లీ డివిజన్లలో అడుగుపెట్టనివ్వొద్దు. ఓటు అనే ఆయుధంతో వారికి బుద్ధి చెప్పండి అని బీఆర్ఎస్ నేతలు ప్రజలను కోరారు. ఇలాంటి వారికి టికెట్లు ఇస్తే చిత్తుగా ఓడించేందుకు శేరిలింగంపల్లి ప్రజలు సిద్ధంగా ఉన్నారని, అంబేత్కర్ సాక్షిగా ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుంటామని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు.

**– ముగిసిన అధికారం.. మిగిలిన అపవాదు**

అధికారం శాశ్వతం కాదని, నమ్ముకున్న సిద్ధాంతం, నిలబడ్డ విలువలెప్పుడూ చరిత్రలో నిలిచిపోతాయని, కానీ ఈ ఫిరాయింపు ప్రజాప్రతినిధులు చరిత్రహీనులుగా మిగిలిపోతారని స్థానిక నేతలు ఎద్దేవా చేశారు.

# ఆర్ టి ఐ కమీషనర్ చక్రవర్తి కి నల్లమిల్లి శుభాకాంక్షలు



**భారతీయ వెలుగు తూ.గో.జిల్లా ప్రతినిధి(సత్తి వెంకటరెడ్డి,అనపర్తి):**
ఏపీ సమాచార హక్కు చట్టం కమీషనర్ గా బాధ్యతలు స్వీకరించిన జనసేన నేత వి ఎస్ కె చక్రవర్తి కి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, జనసేన అనపర్తి నియోజకవర్గ సమన్వయకర్త రావాడ నాగు శుభాకాంక్షలు తెలిపారు.బుధవారం మంగళగిరిలోని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్ర ఆర్ టి ఐ కమీషనర్ కార్యాలయంలో వి ఎస్ కె చక్రవర్తి ని సత్కరించి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి,రాసేవాడు శుభాకాంక్షలు తెలిపారు.

# క్రీడలు ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయి

– తెలంగాణ విద్యార్థి ఐకాస చైర్మన్ వేముల రామకృష్ణ



**భారతీయ వెలుగు, హైదరాబాద్, ఫిబ్రవరి 11:**
రాజేంద్రనగర్ హరి హర క్షేత్రం మైదానంలో గత మూడు రోజులుగా క్రికెట్ పోటీలు హోరాహోరీగా జరిగాయి. పలు ప్రాంతాల నుంచి 33 జట్లు పాల్గొన్నాయి.మొదటి విజేతగా రాజేంద్రనగర్ కు చెందిన పీకే టీం, రెండో విజేతగా బుద్వేల్ టీం నిలిచాయి.. విజేతలకు తెలంగాణ విద్యార్థి ఐకాస చైర్మన్ వేముల రామకృష్ణ బహుమతులతో పాటు నగదు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్, సాయి కిరణ్ యాదవ్, ప్రసాద్, సంతోష్, బాలు, ప్రణయ్, చేతన్, అమన్ ,పాపి తదితరులు పాల్గొన్నారు.

# కెపిహెచ్బి కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న వ్యాపార సముదాయ యజమానులతో కేపీహెచ్బీ పోలీసుల సమావేశం...

**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
కెపిహెచ్బి కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న షాపులు, వ్యాపార సముదాయాల యజమానులతో కేపీహెచ్ బీ పోలీసులు హౌసింగ్ బోర్డ్ కమ్యూనిటీ హాల్లో సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా కేపీహెచ్‌బీ ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ వ్యాపారులు చట్టబద్ధమైన నిబంధనలను కచ్చితంగా పాటించాలన్నారు. షాపులు, వ్యాపార సముదాయాల యజమానులు తప్పనిసరిగా జీహెచ్‌ఎంసీ అనుమతి, ట్రేడ్ లైసెన్స్, జీఎస్టీ నమోదు, లేబర్ లైసెన్స్, ఫుడ్ సేఫ్టీ లైసెన్స్ కలిగి ఉండాలని స్పష్టం చేశారు. అనుమతించిన వేళల్లోనే వ్యాపారాలను



నిర్వహించుకోవాలన్నారు. సమయపరిమితులు పాటించాలన్నారు. దుకాణాల వద్ద అక్రమ కార్యకలాపాలు, జూదానికి పాల్పడితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజా భద్రత దృష్ట్యా ప్రవేశ, నిష్క్రమణ ప్రాంతాలను కవర్ చేసేలా సీసీటీవీ కెమెరాలను స్వయంగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. వ్యాపార అవసరాల కోసం ఫుట్‌పాత్‌లు, రహదారులను ఇష్టానుసారంగా ఆక్రమించరాదన్నారు. నిబంధనలు పాటించని షాపుల లైసెన్సుల రద్దుకు సంబంధిత శాఖలకు లేఖలు రాస్తామని ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి తెలిపారు.ఈ సమావేశంలో పోలీస్ సిబ్బంది, కేపీహెచ్‌బీ పోలీస్ స్టేషన్ పరిధిలోని దుకాణాలు, వ్యాపార సముదాయ యజమానులు పాల్గొన్నారు.

# తెలంగాణ మున్సిపల్ ఎన్నికలు... ఎగ్జిట్ పోల్స్

» తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు భారీ విజయం అంచనా
» దాదాపు 70 నుంచి 85 మున్సిపాలిటీలు గెలుచుకోనున్న అధికార పార్టీ
» బీఆర్ఎస్, బీజేపీలు చాలా వెనుకబడి ఉన్నాయని తేల్చిన సర్వేలు
» నిజామాబాద్, కరీంనగర్‌లలో బీజేపీకి, మిగిలిన కార్పొరేషన్లలో కాంగ్రెస్‌కు ఆధిక్యం
» ఫిబ్రవరి 13న వెలువడనున్న అధికారిక ఫలితాలపై సర్వత్రా ఉత్కంఠ




**భారతీయ వెలుగు ప్రత్యేక ప్రతినిధి హైదరాబాద్**
తెలంగాణలో బుధవారం ముగిసిన మున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం సృష్టించనుందని పలు ఎగ్జిట్ పోల్స్ అంచనా వేశాయి. రాష్ట్రంలోని 116 మున్సిపాలిటీలు, 7 మున్సిపల్ కార్పొరేషన్లకు జరిగిన ఈ ఎన్నికల పోలింగ్ అనంతరం విడుదలైన సర్వేలన్నీ కాంగ్రెస్‌కే పట్టం కట్టాయి. ప్రధాన ప్రతిపక్షాలైన బీఆర్ఎస్, బీజేపీలు ఓటర్లను ఆకట్టుకోవడంలో విఫలమైనట్లు ఈ అంచనాలు స్పష్టం చేస్తున్నాయి.
వివిధ సర్వే సంస్థల అంచనాలను పరిశీలిస్తే, కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన మెజారిటీ దిశగా పయనిస్తున్నట్లు కనిపిస్తోంది. పీపుల్స్ పల్స్ సర్వే ప్రకారం కాంగ్రెస్ 68 నుంచి 76 మున్సిపాలిటీలను కైవసం చేసుకుంటుందని వెల్లడించగా, బీకాన్ సర్వే ఏకంగా 80–85 పీఠాలు గెలుచుకుంటుందని పేర్కొంది.

# రాహుల్ ఆరోపణలను తిప్పికొట్టిన కేంద్రమంత్రి

# రాహుల్‌వి బాధ్యతారహిత ఆరోపణలన్న హర్దీప్ పురి

కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ చేసిన 'ఎప్‌స్టీన్' ఆరోపణలను కేంద్రమంత్రి హర్దీప్‌సింగ్ పురీ తీవ్రంగా ఖండించారు. ఇంటర్నేషనల్ పీస్ ఇనిస్టిట్యూట్ బృందంలో భాగంగా తాను ఎప్‌స్టీన్‌ను కలిశానని చెప్పారు. ఐపీఐలో మా బాస్‌కు ఎప్‌స్టీన్ తెలుసు. కొన్ని సందర్భాల్లో మాత్రమే సమావేశమయ్యాను. కచ్చితంగా చెప్పాలంటే మూడునాలుగు సార్లు. ఒక్కసారి మాత్రమే ఈమెయిల్ చేసుకున్నాం. అతడిపై వచ్చిన ఆరోపణలకు మా మధ్య జరిగిన సంభాషణకు ఎలాంటి సంబంధం లేదని వెల్లడించారు. ఇదంతా అసత్య ప్రచారమంటూ రాహుల్ వ్యాఖ్యలపై మండిపడ్డారు. అప్పుడు అదానీ, అనిల్ అంబానీ, హర్దీప్ సింగ్ పేర్లను ప్రస్తావించారు. ఈ రోజు విపక్షనేత పార్లమెంట్‌లో కొన్ని విషయాలు మాట్లాడారు. ఆయనకు నిరాధార ఆరోపణలు చేయడం అలవాటు. మన రాజకీయ వ్యవస్థలో రెండురకాల నేతలు ఉంటారు. బాధ్యతాయుతం గా వ్యవహరిస్తూ.. సామాజిక సేవకే జీవితాన్ని అంకితం చేస్తుంటారు. మరికొందరు అప్పుడప్పుడు దేశానికి వస్తారు. వారికి పార్లమెంట్‌లో తగిన సమాధానం ఇచ్చినప్పుడు వినకుండా సభ నుంచి వాకౌట్ చేస్తుంటారని రాహుల్ తీరును విమర్శించారు. అమెరికా ప్రభుత్వం ఇటీవల 30 లక్షల 'ఎప్‌స్టీన్' పేజీలను బయటపెట్టింది. వీటితోపాటు 2,000 వీడియోలు, 1,80,000 ఫొటోలనూ విడుదల చేసింది. ప్రజాసంఘాలు, రాజకీయంగా వచ్చిన ఒత్తిడి కారణంగా రూపొందించిన ఎప్‌స్టీన్ ఫల్స్ ట్రాన్స్‌పరెన్సీ యాక్ట్ కింద వీటిని విడుదల చేసింది. ప్రపంచవ్యాప్తంగా ప్రముఖులతో సంబంధాలు నెరిపిన ఎప్‌స్టీన్ 2019లో న్యూయార్క్ జైల్లో అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. మైనర్ బాలికలను అక్రమరవాణా చేశాడన్న ఆరోపణలపై విచారణ ఎదుర్కొన్నాడు. అతడి మాజీ గర్ల్‌ఫ్రెండ్ గిస్లైన్ మ్యాక్స్‌వెల్‌కు 2021లో 20 ఏళ్ల జైలు శిక్షపడింది

# చేవెళ్ల మున్సిపాలిటీలో పోలింగ్ కేంద్రాల ను సందర్శించిన వడ్డేపల్లి...



**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
చేవెళ్ల మున్సిపాలిటీలో పోలింగ్ జరుగుతున్న సందర్భంగా చేవెళ్ల మున్సిపాలిటీ బీజేపీ ఎన్నికల ఇంచార్జ్ ,బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలు పూర్తిగా స్వేచ్ఛాయుతంగా, న్యాయంగా, శాంతియుత వాతావరణంలో జరగాలని అధికారులను కోరారు.



అలాగే బీజేపీ పోలింగ్ ఏజెంట్లు అప్రమత్తంగా ఉండి, ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ స్థానిక నాయకులు, కార్యకర్తలు, పోలింగ్ ఏజెంట్లు తదితరులు పాల్గొన్నారు.

TGTEL/26/A0320
భారతీయ వెలుగు
గురువారం ఫిబ్రవరి 12, 2026

# నేషనల్ కరాటేలో బంగారు పతకాలు సాధించిన నాచారం ఛాంపియన్స్

భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 11






జపాన్ కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ మెమోరియల్ నేషనల్ ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ పోటీలు గుంటూరు జిల్లా, మంగళగిరి నియోజకవర్గంలోని తాడేపల్లి, ఐ ర్ ఏ కన్వెన్షన్ లో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ పోటీలకు దేశంలోని నలుమూలల నుండి క్రీడాకారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర, ఉప్పల్ నియోజకవర్గ, నాచారం డివిజన్ నుండి బి.రాము స్పారింగ్ విభాగంలో మరియు బి.ఆదర్శిని కటాస్ లో పాల్గొని తమ నైపుణ్యాన్ని ప్రదర్శించి బంగారు పథకం సాధించారు. వీరిరువురిని తెలంగాణ చీఫ్ ఎగ్జామినర్ రాపోల్ సుదర్శన్ మరియు మాస్టర్. రాజశేఖర్ రెడ్డి ప్రత్యేకంగా అభినందిస్తూ వారికి బంగారు పథకాలు అందజేశారు. ఈ సందర్భంగా రాపోల్ సుదర్శన్ మాట్లాడుతూ.. బి.రాము గౌడ్ మరియు ఆదర్శిని నేషనల్ కరాటేలో బంగారు పథకాలు సాధించి తెలంగాణ రాష్ట్ర కీర్తిని అంతర్జాతీయ స్థాయిలో నిలబెట్టడమే కాకుండా నేటితరం యువతకు ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. వీరు భవిష్యత్తులో మరిన్ని పథకాలు సాధించి ఓలంపిక్స్ స్థాయికి ఎదగాలని దీవించారు.

# రూ.32 కోట్లతో కాచిగూడ డివిజన్ అభివృద్ధి



» బీజేపీ కార్పొరేటర్ కన్నె ఉమా రమేష్ యాదవ్

భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 11

గత ఐదు సంవత్సరాల కార్పొరేటర్ పాలనలో కాచిగూడ డివిజన్ లో రూ.32కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టినట్లు డివిజన్ కార్పొరేటర్ కన్నె ఉమా రమేష్ యాదవ్ తెలిపారు. బుధవారం నింబోలిఅడ్డ లోని బీజేపీ పార్టీ డివిజన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. డివిజన్ అభివృద్ధి కోసం మరో రూ.5 కోట్ల వరకు ప్రతిపాదనలు చేసి అధికారులకు, ప్రభుత్వానికి పంపించడం జరిగిందని తెలిపారు. డివిజన్ పరిధిలో నారాయణగూడ చౌరస్తాలో మోడల్ మార్కెట్ నిర్మాణం చేపట్టి పూర్తయిందని, త్వరలోనే మార్కెట్ను ప్రారంభించి ప్రజలకు, వ్యాపారులకు అందుబాటులోకి తీసుకురావాలని ఆమె అధికారులను కోరారు. బీజేపీ సికింద్రాబాద్ ఎంపీ, కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి, అంబర్పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, వివిధ ప్రభుత్వ విభాగాల అధికారులు, సిబ్బందితో కలిసి డివిజన్ను అన్ని విధాలుగా అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. ప్రజలకు ముఖ్యంగా సీసీ రోడ్లు, బీటీ రోడ్లు, మంచినీటి, డ్రైనేజీ, వర్షపునీటి పైపులైన్ల నిర్మాణం చేపట్టామని, అవసరమైన చోట్ల పవర్ ?బర్ల ఏర్పాటు చేశామని తెలిపారు. ఐదు సంవత్సరాలుగా తనకు సహకరించిన ప్రజలకు అధికారులకు, ప్రజా ప్రతినిధులకు ఈ సందర్భంగా ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు. భవిష్యత్తులో మరిన్ని సేవలు చేసుకునే అవకాశం ప్రజలు కల్పించాలని ఆమె కోరారు. బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ సుభాష్ పటేల్, కాచిగూడ డివిజన్ అధ్యక్షుడు తంగెడిపల్లి బల్వీర్, ప్రధానకార్యదర్శి ఆర్.సంతోష్, శ్రీరాం సాయికుమార్, వాసు, బి.భీమ్ రాజ్, ఎస్.రవియాదవ్, ఎస్.అరవింద్, మల్లిఖార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# నిజంపుర నిరుపేద కుటుంబానికి కుట్టు మిషన్, ఆర్థిక సహాయం

భారతీయ వెలుగు వరంగల్, ఫిబ్రవరి 11



రాష్ట్ర అటవీ శాఖ, దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, కొండా మురళి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోపాల నవీన్ రాజ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 25వ డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ సయ్యద్ మోసిన్ చేతుల మీదుగా నిజంపుర ప్రాంతానికి చెందిన ఓ నిరుపేద కుటుంబానికి కుట్టు మిషన్తో పాటు ఆర్థిక సహాయం అందజేశారు.అలాగే సీనియర్ కాంగ్రెస్ నాయకులు నవీన్ రాజ్ మాట్లాడుతూ.. ఆ కుటుంబ సమస్యను మంత్రి కొండా సురేఖ దృష్టికి తీసుకెళ్లి డబుల్ బెడ్రూమ్ ఇల్లు మంజూరు అయ్యేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి నిరుపేద కుటుంబానికి అండగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో 36వ డివిజన్ ఇంచార్జీ అయ్యుబ్ తదితరులు పాల్గొన్నారు.

# మేఘన ఉమెన్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో.. బోర్ ప్రారంభం

భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 11



భీమదేవర మండలంలోని వంగర గ్రామంలోని 4వ వార్డులో మేఘన ఉమెన్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బోర్ ను బుధవారం సుహాసిని కొబ్బరికాయ కొట్టి బోర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించడం తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. నీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్న వార్డ్ ప్రజలకు ఈ బోరు ఎంతో ఉపయోగకరంగా నిలుస్తుందని పేర్కొన్నారు.

వెల్ఫేర్ ఉమెన్స్ సొసైటీ సభ్యులు సమాజ సేవే తమ ధ్యేయమని, ప్రజల అవసరాలను గుర్తించి ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. గ్రామాభివృద్ధి, మహిళా సాధికారత దిశగా మరిన్ని కార్యక్రమాలు చేపడతామని హామీ ఇచ్చారు. స్థానికులు ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ, సుహాసిని మరియు సొసైటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు, యువత మరియు సొసైటీ సభ్యులు పాల్గొన్నారు..

# 'వాలెంటైన్స్ డే' ను నిషేధించాలి భారతీయ సంస్కృతి

- సాంప్రదాయాలకు వాలెంటైన్స్ డే వ్యతిరేకం
- బజరంగ్ సేన రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.ఆర్. లక్ష్మణ్ రావు





భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 11

ఫిబ్రవరి 14న నిర్వహించే 'వాలెంటైన్స్ డే' ను నిషేధించాలని బజరంగ్ సేన రాష్ట్ర అధ్యక్షులు ఎన్.ఆర్. లక్ష్మణ్ రావు డిమాండ్ చేశారు. బుధవారం కాచిగూడ లోని బజరంగ్ సేన రాష్ట్ర కార్యాలయంలో వాలెంటైన్ డే ను నిషేధించాలని పోస్టర్ ను ఆయన ఆవిష్కరించారు. వాలెంటైన్స్ డే వేడుక యువతలో తీవ్ర ప్రభావం చూపుతోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు తమ పిల్లలను చురుకుగా పర్యవేక్షించాలని, వాలెంటైన్స్ డే జరుపుకోవడం వల్ల కలిగే సాంస్కృతిక చిక్కుల గురించి వారికి అవగాహన కల్పించాలని కోరారు, ఇది భారతీయ విలువలలో పాతుకుపోయిన పాశ్చాత్య సంప్రదాయం కాదని ఆయన అభివర్ణించారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడటం, ప్రోత్సహించడం యొక్క ప్రాముఖ్యతను ఆయన నొక్కి చెప్పారు. పబ్బులు, హోటళ్ళు, మాల్స్, రిసార్ట్లు, ఇతర వ్యాపార సంస్థలు వాలెంటైన్స్ డేను వాణిజ్యీకరించడం పెరుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. అటువంటి సంస్థలు ప్రధానంగా వాణిజ్య లాభాల కోసం ఈ సందర్భాన్ని ప్రోత్సహిస్తాయని, తన దృష్టిలో భారతీయ సంప్రదాయాలకు విరుద్ధంగా ఉన్న పాశ్చాత్య సాంస్కృతిక పద్ధతుల ప్రభావాన్ని పరిమితం చేయడంపై విస్తృత చర్చకు ఆయన పిలుపునిచ్చారు. యువతను ఉద్దేశించి ప్రవీణ్ యాదవ్ మాట్లాడుతూ.. భారతదేశ గొప్ప సాంస్కృతిక వారసత్వాన్ని యువత గర్వించాలని, శివాజీ జయంతి, మహా శివరాత్రి వంటి పండుగలను ఉత్సాహంగా మరియు భక్తితో జరుపుకోవాలని విజ్ఞప్తి చేశారు. భారతీయ సాంస్కృతిక విలువలను నిలబెట్టి అనుసరించాలని ఆయన వారిని ప్రోత్సహించారు. సమావేశంలో భజరంగ్ సేన ఉపాధ్యక్షుడు (తెలంగాణ) ప్రభు బిరాదార్, జాయింట్ సెక్రటరీ శ్రీమతి ఆర్తి మహేంద్రకర్, మనోజ్ మొగల్గిడ్డి, ప్రవీణ్ యాదవ్, రామేశ్వర్ మిశ్రా, అజయ్ నాయుడు, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి/షాది ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ విజయశ్రీ-సయ్యద్ రజాలి

- ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి తో కలిసి చెక్కులు పంపిణీ చేసిన 63 డివిజన్ కార్పొరేటర్ విజయశ్రీ-సయ్యద్ రజాలి





భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 11

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు చేయూత అందిస్తున్న పథకాలు కళ్యాణ్ లక్ష్మి/ షాదీ ముబారక్ లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. బుధవారం హనుమకొండ అంబేద్కర్ భవన్ లో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి/షాది ముబారక్ కార్యక్రమంలో కార్పొరేటర్లు తోట వెంకన్న, వేముల శ్రీనివాస్, శ్రీమన్, జక్కుల రవీందర్ యాదవ్, విజయశ్రీ-సయ్యద్ రజాలి, నేతలతో కలిసి 159 మంది లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం రేవంతన్న ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం నిరుపేదలకు ఎల్లప్పుడూ సాయం చేస్తుందని అతి త్వరలో డబుల్ బెడ్ రూమ్ లను నిరుపేదలకు అందిస్తామని హామీ ఇచ్చారు. అదే విధంగా కార్పొరేటర్ విజయశ్రీ-సయ్యద్ రజాలి మాట్లాడుతూ.. వరంగల్ పశ్చిమ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో దూసుకెళ్తున్నారని ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డిని కార్పొరేటర్ ప్రశంసించారు. ఇటీవల చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, మౌలిక వసతుల మెరుగుదల, ప్రజల సమస్యల పరిష్కారంలో ఎమ్మెల్యే చూపుతున్న చొరవ ప్రశంసనీయం అని తెలిపారు.ప్రజల ఆశయాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగిస్తూ వరంగల్ పశ్చిమను ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు ఎమ్మెల్యే కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ నాగరాజ్ అంబేద్కర్ రాజు అస్మా థైసిన్ క్రాంతి భరత్ పోగుల రాకేష్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పీడీఎస్ బియ్యం నాణ్యతపై కేంద్రాన్ని నిలదీసిన వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య

భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 11



తెలంగాణలో ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్) ద్వారా పంపిణీ అవుతున్న బియ్యం నాణ్యతపై లోక్సభలో వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. గత మూడేళ్లుగా పీడీఎస్ బియ్యం నాణ్యతపై ఫిర్యాదుల పరిస్థితి ఏమిటి? కేంద్ర సంస్థలు, ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎఫ్సీఐ) నిర్వహించిన తనిఖీల వివరాలేమిటి? నాణ్యతలో లోపాలు తలెత్తితే తీసుకున్న చర్యలేమిటి? సరఫరా వ్యవస్థ పర్యవేక్షణ, పారదర్శకత కోసం చేపట్టిన చర్యలేమిటి? అంటూ కేంద్రం ప్రభుత్వన్ని ఎంపీ డాక్టర్ కడియం కావ్య సమగ్రంగా వివరణ కోరారు. ఈ ప్రశ్నకు స్పందించిన కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహార, ప్రజా పంపిణీ శాఖ మంత్రి ప్రహ్లాద్ వెంకటేష్ జోషి తెలంగాణలో పీడీఎస్ బియ్యం నాణ్యతపై గత మూడేళ్లు, ప్రస్తుత సంవత్సరంలో ఒక్క ఫిర్యాదూ అందలేదని లోక్సభలో స్పష్టం చేశారు.

తెలంగాణ డీసీపీ రాష్ట్రం కావడంతో, రాష్ట్ర ప్రభుత్వమే 100 శాతం నాణ్యత తనిఖీలు నిర్వహించి ధాన్యాలను కొనుగోలు చేసి, నిల్వ చేసి, కేంద్ర ప్రమాణాల ప్రకారం పీడీఎస్ ద్వారా పంపిణీ చేస్తోందని కేంద్ర మంత్రి వివరించారు. ఎఫ్సీఐ--రాష్ట్ర ప్రభుత్వ సంయుక్త బృందాలు నిల్వ కేంద్రాల్లో నిర్వహించిన తనిఖీల్లో 2022--23లో 542, 2023--24లో 380, 2024--25లో 482, 2025--26లో (జనవరి వరకు) 268 తనిఖీలు జరిగాయని తెలిపారు. ఏ దశలోనూ మానవ వినియోగానికి అనర్హమైన ధాన్యం గుర్తించలేదన్నారు.

పీడీఎస్ వ్యవస్థలో నాణ్యత, పారదర్శకత పెంచేందుకు విజిలెన్స్ కమిటీలు, ఈ--పాస్ యంత్రాలు, ఆధార్ ఆధారిత పంపిణీ, ఆన్లైన్ ఫిర్యాదు పరిష్కార వ్యవస్థ, 'మేరా రేషన్' యాప్ అమల్లో ఉన్నాయని కేంద్రం వెల్లడించింది. .వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య లేవనెత్తిన ప్రశ్నతో పీడీఎస్ వ్యవస్థపై పార్లమెంట్ దృష్టి కేంద్రీకృతమైందని రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి.

# నేటి కార్మిక జాతీయ సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

- కార్మిక వ్యతిరేకి కేంద్రంలోని మోదీ సర్కారు
- ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్



భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 11

ఫిబ్రవరి 12 గురువారం అనగా నేడు(గురువారం) జాతీయ వ్యాప్తంగా కార్మిక వర్గం పిలుపునిచ్చిన సమ్మెకు మద్దతుగా అన్ని కార్మిక సంఘాలతో కలిపి బుధవారం రోజున వేయి స్తంభాల దేవాలయం నుంచి కాజీపేట రైల్వే స్టేషన్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కాజీపేట రైల్వే స్టేషన్ వద్ద దాస్యం వినయ్ భాస్కర్ మీడియాతో మాట్లాడుతూ.. నేడు జరిగే జాతీయ సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని అన్ని కార్మిక సంఘాలకు పిలుపునిచ్చారు. వ్యాపార సముదాయాలు, ఫ్యాక్టరీలు, కార్మికులు, ఉద్యోగులు స్వచ్ఛందంగా బంద్ పాటించి, సమ్మెలో పాల్గొనాలని కోరారు. కేంద్రంలోని బీజేపీ మోదీ సర్కారు 12 ఏళ్లలో కార్మిక లోకానికి మేలు చేయకపోగా, పూర్తిగా కార్మిక వ్యతిరేక విధానాలను అవలంభిస్తోందని విమర్శించారు. 29 కార్మిక చట్టాలను రద్దు చేసి, 4 లేబర్ కోడ్లను తీసుకొచ్చి కార్మికుల హక్కులను కాలరాయాలని కేంద్రం యోచిస్తోందని తెలిపారు. కార్మికులకు పని తగ్గ వేతనం, వేతనం కోసం ఉద్యమం, ఉద్యమించేందుకు యూనియన్లు ఉండకుండా చేయాలనే కుట్రలను కేంద్రం నూతన కార్మిక చట్టాల రూపంలో తీసుకొచ్చిందని వివరించారు. కార్మికులందరు హక్కులు సాధించుకునేందుకు ఐక్యంగా ఉద్యమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్టీయూ హనుమకొండ జిల్లా కన్వినర్ నాయిని రవి, నాయకులు కాటపూర్ రాజు, రఘు, అరుణ్ కుమార్, రవి, సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి రాగుల రమేష్, ఉప్పలయ్య, చక్రపాణి, కారు ఉపేందర్, ఏఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు సారంగపాణి, రాజు గౌడ్, ఐఎఫ్టీయూ జిల్లా అధ్యక్షులు రాజేందర్, ఏఐసీటీయూ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస రావు, ఎంఏటీఏడీయూ అధ్యక్షులు ఈసంపెల్లి సంజీవ, శ్రీధర్ రెడ్డి, బాబు, జయరాం, పేయింటర్ సంఘం జిల్లా అధ్యక్షులు రాజారపు రాజు, చిరు వ్యాపారుల సంఘం ఎండీ ఇస్మాయిల్, టీబీఎస్ఆర్కే పీ శివకుమార్, భిక్షపతి, రాజు, జీడబ్ల్యూఎంసీ భిక్షపతి, ధర్మరాజు, రామ్మూర్తి, ప్రతాప రుద్ర ఆటో యూనియన్ నర్సింగ్, హోటల్ వర్కర్స్ యూనియన్ ఆల్ఫా, గౌరవ అధ్యక్షులు బాబు రావు, తదితరులు పాల్గొన్నారు.

# ఐ & పీఆర్ కమిషనర్ సిహెచ్ ప్రియాంకకు సమాచార హక్కు చట్టం డైరీ అందజేత

భారతీయ వెలుగు వరంగల్, ఫిబ్రవరి 11



తెలంగాణ సమాచార పౌర సంబంధాల కమిషనర్ సిహెచ్ ప్రియాంక ఐఏఎస్ను సమాచార హక్కు రక్షణ చట్టం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు మహమ్మద్ అమీర్ ఖాన్ ఆధ్వర్యంలో ప్రతినిధులు మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా సమాచార హక్కు రక్షణ చట్టం (2005) నూతన సంవత్సర 2026 డైరీని కమిషనర్కు అందజేశారు. తదనంతరం కమిషనర్ సిహెచ్ ప్రియాంక మాట్లాడుతూ,ప్రతి మండలంలో సమాచార హక్కు చట్టంపై అవగాహన సదస్సులు నిర్వహించాలని సూచించారు. ప్రతి సామాన్యునికి సమాచార హక్కు మరియు వారి చట్టపరమైన హక్కులపై అవగాహన కల్పించడం ఎంతో అవసరమని ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ చెట్టబోయిన విద్యాసాగర్,ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు మహమ్మద్ అమీర్ ఖాన్,హనుమకొండ జిల్లా కార్యదర్శి,ఉపాధ్యక్షులు మహమ్మద్ షరీఫ్, వరంగల్ జిల్లా స్టూడెంట్ కన్వీనర్ ఎద్దు రాహుల్, యహియా జబ్రీ తదితరులు పాల్గొన్నారు.

# వెబ్ కాస్టింగ్ సెంటర్ ను పరిశీలించిన ఇంచార్జి కలెక్టర్

**భారతీయ వెలుగు ప్రతినిధి రాజన్న సిరిసిల్ల, వేములవాడ**



మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లాలోని సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ పరిధిలోని పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన వెబ్ కాస్టింగ్ ను జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సెంటర్ ద్వారా ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ బుధవారం పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ కొనసాగుతుండగా, ఐడీఓసీలోని సెంటర్ ద్వారా పరిశీలించారు. సెంటర్ లోని సిబ్బందికి సూచనలు చేశారు. ఈ పరిశీలనలోఈడీఎం శ్రీనివాస్, కలెక్టరేట్ పర్యవేక్షకులు ప్రవీణ్, శ్రావణ్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# జిల్లాలో ప్రశాంత వాతావరణంలో మున్సిపల్ ఎన్నికలు

### – రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే

**భారతీయ వెలుగు ప్రతినిధి రాజన్న సిరిసిల్ల**



రాజన్న సిరిసిల్ల జిల్లాలోని సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీలలో జరిగిన ఎన్నికలు ప్రశాంతంగా ముగిసినట్లు జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే తెలిపారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా బుధవారం సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటిల పరిధిలో ఏర్పాటు చేసిన పలు పోలింగ్ కేంద్రాలను ఎస్పీ సందర్శించి,అక్కడి పరిస్థితులను ప్రత్యక్షంగా క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైనదని, ప్రతి ఓటరు ఎలాంటి భయభ్రాంతులు లేకుండా, స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని, జిల్లాలో ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్పీ తెలిపారు. పెట్రోలింగ్ వాహనాలు, ప్రత్యేక పోలీసు బృందాలు నిరంతరం పర్యటిస్తూ శాంతిభద్రతలను పర్యవేక్షించారని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద విధులు నిర్వహిస్తున్న అధికారులకు, సిబ్బందికి ఎస్పీ భద్రత పరమైన పలు సూచనలు చేశారు.

# భక్తుల కోసం వాట్సాప్ సేవలు




### – రాజన్న ఆలయంలో ప్రారంభించిన ఈవో రమాదేవి

**భారతీయ వెలుగు ప్రతినిధి వేములవాడ**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో భక్తులకు మరింత సులభంగా సేవలు అందించేందుకు బుధవారం రాజన్న ఆలయ ఈవో ఎల్ రమాదేవి వాట్సాప్ సేవలను ప్రారంభించారు. భక్తులకు అవసరమైన సమాచారం, సేవలను డిజిటల్ విధానంలో 8736936969 నెంబర్ ద్వారా అందుబాటులోకి తెచ్చారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ దేవాలయానికి సంబంధించిన దర్శనం, సేవల సమయాలు దర్శన టికెట్ కౌంటర్లు, ప్రసాదం కౌంటర్, అన్న ప్రసాదం, రవాణా సదుపాయాలు, ఆసుపత్రి, దివ్యాంగులకు సౌకర్యాలు, తాగునీరు,మరుగుదొడ్లు, కళ్యాణ కట్ట, సమాచారం కేంద్రం, పోలీస్ స్టేషన్ తదితర వివరాలు వాట్సప్ ద్వారా పొందవచ్చని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇంచార్జ్ స్థానాచారి నమిలికొండ ఉమేష్ శర్మ, ఉప ప్రధాన అర్చకులు చంద్రగిరి శరత్ శర్మ, ఈఈ రాజేష్, ఆలయ ఏఈవో బ్రహ్మన్న గారి శ్రీనివాస్, ప్రోటోకాల్ పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మ, పురాణం వంశీ మోహన శర్మ, ఆగమ రావు, ఆలయ అర్చకులు, వేద పండితులు పాల్గొన్నారు.

# మెజారిటీ స్థానాలు కైవసం చేసుకుంటాం

### – ధీమా వ్యక్తం చేసిన బిజెపి రాష్ట్ర నాయకులు జగదీశ్వర్



**భారతీయ వెలుగు , అందోలు**

ఆందోలు-జోగిపేట మున్సిపాలిటీలో జరిగిన ఎన్నికల్లో తమ పార్టీ మెజారిటీ స్థానాలు గెలుచుకుంటుందని బిజెపి పార్టీ రాష్ట్ర నాయకులు జగదీశ్వర్ పాటిల్ ధీమా వ్యక్తం చేశారు. మున్సిపాలిటీ పరిధిలో బుధవారం జరిగిన పోలింగ్ సరలిపై పార్టీ సీనియర్ నాయకులు జగదీశ్వర్ పాటిల్ మీడియాతో మాట్లాడుతూ.. మున్సిపాలిటీలోని 20 వార్డులకు గాను తమ పార్టీ నుండి 14 వార్డులలో అభ్యర్థులను పోటీకి దింపినట్లు తెలిపారు. మరొకరిని సి ఫామ్ తో పోటీలో నిలిపామన్నారు. పేట లో పార్టీ అభ్యర్థుల ప్రచారం సందర్భంగా పట్టణ ప్రజల నుండి మంచి స్పందన లభించిందని అన్నారు. బిజెపి పార్టీ పట్ల పట్టణ ప్రజలు చూపిన ప్రేమ, అభిమానానికి కృతజ్ఞతలు తెలిపారు. తమ పార్టీ అభ్యర్థులకు పుర ఓటర్ల నుండి వచ్చిన స్పందన చూస్తుంటే తక్కువలో తక్కువ 8 నుండి 10 వార్డులను కైవసం చేసుకుంటామని రాష్ట్ర నాయకులు జగదీశ్వర్ ధీమా వ్యక్తం చేశారు. పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం శ్రమించిన జిల్లా పార్టీ ఇన్చార్జులు, భూత్ ఇన్చార్జులు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. మీడియా సమావేశంలో సీనియర్ నాయకులు రవిశంకర్, చంటి ప్రభువు, బస్వరాజ్, ఆంజనేయులు, మహేందర్, అశోక్, శివచందర్, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

# వీణవంకలో విషాదం : రేగు పండ్లు తెంపుతూ కాలుజారి బావిలో పడి బాలుడు మృతి

**భారతీయ వెలుగు ప్రతినిధి వీణవంక ఫిబ్రవరి 11**





కరీంనగర్ జిల్లా వీణవంక మండలంలో హృదయ విదారక ఘటన చోటుచేసుకుంది. మల్లారెడ్డి పల్లి గ్రామానికి చెందిన ఓ బాలుడు రేగు పండ్లు తెంపే క్రమంలో కాలుజారి ప్రమాదవశాత్తు బావిలో పడి మృతి చెందడం గ్రామాన్ని విషాదంలో ముంచెత్తింది. కుటుంబ సభ్యులు, గ్రామస్తులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.

స్థానికులు మరియు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం, మల్లారెడ్డి పల్లి గ్రామానికి చెందిన ఈర్నాల శ్రీనివాస్ -- శారద దంపతులకు ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. ఆ కుటుంబానికి ఏకైక కుమారుడైన రాజు (12) ఆరవ తరగతి చదువుతున్నాడు. చదువులో చురుకైన, అందరితో కలిసిమెలసి ఉండే బాలుడిగా గ్రామంలో మంచి పేరు సంపాదించాడు. తల్లిదండ్రుల ఆశలన్నీ అతడిపైనే నిలిచివున్నాయి.

మంగళవారం సాయంత్రం సమయంలో రాజు ఇంటి సమీపంలోని పొలాలవైపు రేగు పండ్లు తెంపేందుకు వెళ్లాడు. అక్కడ ఒక పాత బావి పక్కన ఉన్న రేగు చెట్టుపైకి ఎక్కి పండ్లు తెంపుతున్న సమయంలో అకస్మాత్తుగా కాలుజారి సమతుల్యత కోల్పోయి బావిలో పడిపోయాడు. ఆ బావి చాలా లోతుగా ఉండటంతో పాటు చుట్టూ రక్షణ గోడ లేకపోవడం ప్రమాదానికి కారణమైందని గ్రామస్తులు చెబుతున్నారు.

సాయంత్రం వరకు రాజు ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందారు. బంధువులు, గ్రామస్తులతో కలిసి వెతికినా అతడి ఆచూకీ లభించలేదు. బుధవారం ఉదయం గ్రామస్తులు బావి వద్ద అతడి చప్పుళ్లు, చెప్పులు కనిపించడంతో అనుమానం వచ్చి బావిలో పరిశీలించగా రాజు మృతదేహం కనిపించింది. వెంటనే గ్రామస్తులు సమాచారం ఇవ్వడంతో పోలీసులు ఘటన స్థలానికి చేరుకున్నారు.

స్థానికుల సహకారంతో మృతదేహాన్ని బయటకు తీసి పంచనామా నిర్వహించారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. బావికి రక్షణ గోడ లేకపోవడం, ప్రమాద సూచికలు లేకపోవడం వంటి అంశాలపై విచారణ జరుగుతోంది. రాజు మృతి వార్త గ్రామంలో తీవ్ర విషాదాన్ని నింపింది. చిన్న వయసులోనే కుటుంబానికి దూరమైన రాజు మృతి తల్లిదండ్రులను శోకసంద్రంలో ముంచెత్తింది. కుమారుడి మృతదేహాన్ని చూసి తల్లి శారద మూర్ఛపోయినట్లు సమాచారం. గ్రామస్తులు కుటుంబాన్ని ఓదార్చేందుకు పెద్ద ఎత్తున చేరుకున్నారు. గ్రామంలో పలు బావులు, కుంటలు రక్షణ చర్యలు లేకుండా ఉండటంపై గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి ప్రమాదాలు మళ్లీ జరగకుండా అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ప్రమాదకర ప్రాంతాల వద్ద గోడలు నిర్మించడం, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడం వంటి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ విషాద ఘటనతో మల్లారెడ్డి పల్లి గ్రామం అంతా శోకసంద్రంగా మారింది. పాఠశాలలో రాజు సహచర విద్యార్థులు, ఉపాధ్యాయులు కూడా తీవ్రంగా దిగ్భ్రాంతికి గురయ్యారు. బాలుడి ఆత్మకు శాంతి చేకూరాలని గ్రామస్తులు ప్రార్థిస్తున్నారు.

# జిల్లాలో పోలింగ్ ప్రశాంతం

- **సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీల్లో పోలింగ్ శాతం 77.70**
- **ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్**

**భారతీయ వెలుగు ప్రతినిధి రాజన్న సిరిసిల్ల, వేములవాడ**



రాజన్న సిరిసిల్ల జిల్లాలో మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసిందని ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ తెలిపారు. జిల్లావ్యాప్తంగా పోలింగ్ 77.70 శాతం నమోదు అయిందని పేర్కొన్నారు.

**పోలింగ్ శాతం..**

సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో 39,942 మంది పురుషులు, 42,011 మంది మహిళా ఓటర్లు, 06 ఇతర ఓటర్లు ఉండగా, 30, 466 పురుషులు, 33,091 మహిళలు, ఇతరులు 05 మొత్తం 63,562 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 77.55 పోలింగ్ శాతం నమోదు అయింది. అలాగే వేములవాడ మున్సిపల్ పరిధిలో 19,580 మంది పురుషులు, 21,279 మంది మహిళా ఓటర్లు, 18 ఇతర ఓటర్లు ఉండగా, 14,801 పురుషులు, 17,070 మహిళలు, ఇతరులు 10 మంది మొత్తం 31,881 మంది ఓటు హక్కు వినియోగించు కున్నారు. పోలింగ్ శాతం 77.99 నమోదు అయింది. జిల్లాలోని రెండు మున్సిపాలిటీల్లో కలిపి 1,22,836 మంది ఓటర్లు ఉండగా, 95,443 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. జిల్లా మొత్తం పోలింగ్ శాతం 77.70 నమోదు అయింది. సిరిసిల్ల మున్సిపాలిటీ పరిధిలోని మోడల్ పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేసిన కుసుమ రామయ్య ఉన్నత పాఠశాల అలాగే సిరిసిల్ల గీతా నగర్ లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, మున్సిపల్ పరిధిలోని ఇప్పలపల్లి ప్రాథమిక పాఠశాలలో ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ బుధవారం పరిశీలించారు. హెల్ప్ డెస్క్, మెడికల్ క్యాంప్ ను, ఓటింగ్ సరళిని సందర్శించి అధికారులతో మాట్లాడారు. అనంతరం వేములవాడ మున్సిపల్ పరిధిలోని కోనాయిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, అలాగే 20 వ వార్డు పరిధిలో ఏర్పాటు చేసిన మోడల్ పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. వేములవాడ లోని సినారె కళామందిరంలో రిసెప్షన్ కేంద్రం, కౌంటింగ్ కేంద్రంలో ఏర్పాట్లు పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం గాంధీ నగర్ లోని గ్రీన్ పోలింగ్ కేంద్రంలో పరిశీలించారు. ఈ పరిశీలనలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, సంపత్ కుమార్, తహసీల్దార్లు మహేష్ కుమార్, జయంత్ కుమార్, టీపీఓ అన్సర్ తదితరులు పాల్గొన్నారు.

# జమ్మికుంట మున్సిపల్ ఎన్నికలు : సాయంత్రం 5.గంటల వరకు అన్ని బూతుల్లో ఉత్సాహభరిత పోలింగ్

**భారతీయ వెలుగు ప్రతినిధి జమ్మికుంట ఫిబ్రవరి 11**




కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో మున్సిపల్ ఎన్నికలు ప్రజాస్వామ్య పండుగలా ఘనంగా నిర్వహించబడ్డాయి. ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 4.30 గంటల వరకు అన్ని బూతుల్లో ప్రశాంతంగా, క్రమబద్ధంగా కొనసాగింది. ఉదయం నుంచే ఓటర్లు భారీ సంఖ్యలో పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పట్టణమంతా ఎన్నికల సందడి నెలకొని ప్రజల్లో విశేష ఉత్సాహం కనిపించింది.కొన్ని కేంద్రాల్లో ఉదయం నుంచే క్యూలైన్లు కనిపించాయి. ముఖ్యంగా మహిళలు, యువత, వృద్ధులు పెద్ద సంఖ్యలో పోలింగ్ కేంద్రాలకు చేరుకోవడం గమనార్హం. మొదటిసారి ఓటు వేసిన యువ ఓటర్లు ప్రత్యేక ఉత్సాహంతో పాల్గొన్నారు. పలుచోట్ల కుటుంబ సమేతంగా ఓటు వేసేందుకు వచ్చిన దృశ్యాలు కనిపించాయి.

వార్డు వారీగా నమోదైన పోలింగ్ శాతం:

1వ వార్డు -- 85%
2వ వార్డు -- 78%
3వ వార్డు -- 82%
4వ వార్డు -- 80%
5వ వార్డు -- 83%
6వ వార్డు -- 82%
7వ వార్డు -- 88%
8వ వార్డు -- 89%
9వ వార్డు -- 86%
10వ వార్డు -- 81%
11వ వార్డు -- 85%
12వ వార్డు -- 79%
13వ వార్డు -- 80.2%
14వ వార్డు -- 84%
15వ వార్డు -- 86%
16వ వార్డు -- 79%
17వ వార్డు -- 81%
18వ వార్డు -- 83%
19వ వార్డు -- 79%
20వ వార్డు -- 83%
21వ వార్డు -- 81.5%
22వ వార్డు -- 89%
23వ వార్డు -- 88%
24వ వార్డు -- 75%
25వ వార్డు -- 79%
26వ వార్డు -- 83%
27వ వార్డు -- 86%
28వ వార్డు -- 87%
29వ వార్డు -- 79%
30వ వార్డు -- 89%

ముఖ్యంగా 7వ, 8వ, 22వ, 23వ, 30వ వార్డుల్లో అత్యధిక పోలింగ్ నమోదు కావడం విశేషం. ఈ వార్డుల్లో మధ్యాహ్నం తర్వాత కూడా ఓటర్లు క్యూలలో నిలబడి ఓటు హక్కును వినియోగించారు. 24వ వార్డులో మాత్రం పోలింగ్ శాతం తక్కువగా నమోదైంది.

హుజూరాబాద్ ఏసీపీ మాధవి ఆధ్వర్యంలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. సున్నిత ప్రాంతాల్లో అదనపు పోలీసు బలగాలను మోహరించారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద సీసీ కెమెరాలు, మైక్రో అబ్జర్వర్లు, ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేయడంతో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోలేదు. మొత్తం పోలింగ్ ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో ముగిసింది.

ఎన్నికల అధికారుల ప్రాథమిక అంచనాల ప్రకారం మొత్తం 30 వార్డుల్లో సుమారు 79 శాతం ఓటింగ్ నమోదైనట్లు తెలిపారు. గత ఎన్నికలతో పోలిస్తే ఈసారి ఓటింగ్ శాతం పెరగడం పట్టణ ప్రజల రాజకీయ చైతన్యాన్ని ప్రతిబింబిస్తోంది.

పోలింగ్ ముగిసిన అనంతరం ఈవీఎంలను కట్టుదిట్టమైన భద్రత మధ్య స్ట్రాంగ్‌రూమ్‌కు తరలించారు. అభ్యర్థులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఫలితాల కోసం ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు. జమ్మికుంట పట్టణ రాజకీయ దిశను నిర్ణయించే ఈ ఎన్నికల ఫలితాలు ఎలా ఉంటాయన్న ఆసక్తి ప్రజల్లో నెలకొంది.

ప్రజాస్వామ్యానికి జమ్మికుంట ప్రజలు మరోసారి తమ మద్దతును చాటిచెప్పారు. ఇప్పుడు అందరి చూపు ఫలితాలపై నిలిచింది.

# మూడు కార్పోరేషన్లుగా హైదరాబాద్

జలమండలి పరిధిని విస్తరిస్తూ తెలంగాణ ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. జీహెచ్ఎంసీతో పాటు సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్(సీఎంసీ), మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్(ఎంఎంసీ)గా విభజించింది. ఈ క్రమంలోనే మూడు కార్పొరేషన్లకు కమిషనర్లను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. జీహెచ్ఎంసీ కమిషనర్‌గా ఆర్వీ కర్ణన్ కొనసాగుతుండగా.. సైబరాబాద్‌కు శ్రీజన, మల్కాజ్‌గిరి వినయ్ కృష్ణారెడ్డిలను రాష్ట్ర సర్కార్ నియమించింది. కాగా.. ఓఆర్ఆర్ పరిధిలో నీటి సరఫరా, సివరేజ్ నిర్వహణను జీహెచ్ఎంసీ నుంచి జలమండలికి బదిలీ చేస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. నీటి సరఫరా, మురుగు వ్యవస్థలతో పాటు సంబంధిత మౌలిక వసతుల అభివృద్ధిని కూడా జలమండలి చేపట్టనుంది. నీటి సరఫరా, మురుగు వ్యవస్థలతో పాటు సంబంధిత మౌలిక వసతుల అభివృద్ధి కూడా చేపట్టనుంది. మల్కాజ్‌గిరి జలమండలి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా ఎస్.పంకజ, హైదరాబాద్ ఈడీగా సామ్రాట్ అశోక్, సైబరాబాద్ ఈడీగా ఎం.సంతోష్, లోక్‌భవన్ జాయింట్ సెక్రటరీగా కె.శశి కిరణాచారిలను రాష్ట్ర సర్కార్ నియమించింది. అలాగే.. కూకట్‌పల్లి, శేరిలింగంపల్లి, కుత్బుల్లాపూర్ జోన్‌లతో కలిపి సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌గా ఏర్పాటు చేసింది. ఎల్‌బీ నగర్, ఉప్పల్, మల్కాజిగిరి జోన్ ప్రాంతాలతో మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్‌గా ఏర్పాటు చేయగా.. సికింద్రాబాద్, ఖైరతాబాద్, గోల్కొండ, చార్మినార్, రాజేంద్రనగర్, శంషాబాద్ జోన్‌లతో జీహెచ్ఎంసీని విభజించింది. ప్రస్తుతం 1450 చదరపు కిలోమీటర్ల మేర మంచినీటి సరఫరాతో పాటు 650 చ.కి.మీ.ల మేర సివరేజ్ నిర్వహణ చేస్తున్న జలమండలి.. ఇక నుంచి 2,053 చ.కి.మీ. మేర మంచినీటి సరఫరాతో పాటూ సివరేజ్ నిర్వహణ చూడనుంది. కొత్తగా అవసరమైన ప్రాంతాల్లో సీవరేజ్ ట్రీట్మెంట్ ఎలాంట్లు నిర్మించేందుకు జలమండలి చర్యలు తీసుకోనుంది. జీహెచ్ఎంసీని మొత్తం 6 జోన్లు, 30 సర్కిళ్లు, 150 వార్డులుగా ప్రభుత్వం విభజించింది. శంషాబాద్, రాజేంద్రనగర్, చార్మినార్, గోల్కొండ, ఖైరతాబాద్, సికింద్రాబాద్‌లను జోన్లుగా నిర్ణయించింది. ఆయా జోన్ల పరిధిలో సర్కిళ్ల వివరాలు ఇలా ఉన్నాయి. శంషాబాద్ జోన్: ఆదిభట్ల, బడంగ్‌పేట్, జల్‌పల్లి, శంషాబాద్. చార్మినార్ జోన్: సంతోష్ నగర్, యాకత్‌పురా, మలక్‌పేట, చార్మినార్, మూసారాంబాగ్. ఖైరతాబాద్ జోన్: ఖైరతాబాద్, జూబ్లీహిల్స్, బోరబండ, యూసుఫ్‌గూడ, అమీర్‌పేట. రాజేంద్రనగర్ జోన్: రాజేంద్రనగర్, అత్తాపూర్, బహదూర్‌పుర, ఫలక్‌నుమా, చాంద్రాయణగుట్ట, జంగమ్మెట్,

# తెలంగాణ రాష్ట్రంలో అధికార పార్టీకి పట్టం కట్టే విధంగానే మున్సిపల్ ఎన్నికలు...!!!

- అధికారం ఉన్న పార్టీలకే ఓటు వేస్తు గెలిపించే విధంగానే ఓటర్లు...???
- నోటు కే ఓటు అనే విధంగానే ఓటర్ల తీరు...!!!
- అధికారం ఉన్న పార్టీకి ఓటు వేసే మనస్తత్వం గల ఓటరు...!!!



ం వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి ఫిబ్రవరి 11
తెలంగాణ రాష్ట్రంలో బుధవారం జరిగినటువంటి మున్సిపల్ ఎన్నికలు.ఎగ్జిట్ పోల్స్ తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు భారీ విజయం అంచనా దాదాపు 70 నుంచి 85 మున్సిపాలిటీలు గెలుచుకోనున్న అధికార పార్టీ బీఆర్ఎస్, బీజేపీలు చాలా వెనుకబడి ఉన్నాయని తేల్చిన సర్వేలునిజామాబాద్, కరీంనగర్‌లలో బీజేపీకి, మిగిలిన కార్పొరేషన్లలో కాంగ్రెస్‌కు ఆధిక్యంఫిబ్రవరి 13న వెలువడనున్న అధికారిక ఫలితాలపై సర్వత్రా ఉత్కంఠతెలంగాణలో బుధవారం ముగిసిన మున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం సృష్టించనుందని పలు ఎగ్జిట్ పోల్స్ అంచనా వేశాయి. రాష్ట్రంలోని 116 మున్సిపాలిటీలు, 7 మున్సిపల్ కార్పొరేషన్లకు జరిగిన ఈ ఎన్నికల పోలింగ్ అనంతరం విడుదలైన సర్వేలన్నీ కాంగ్రెస్‌కే పట్టం కట్టాయి. ప్రధాన ప్రతిపక్షాలైన బీఆర్ఎస్, బీజేపీలు ఓటర్లను ఆకట్టుకోవడంలో విఫలమైనట్లు ఈ అంచనాలు స్పష్టం చేస్తున్నాయి. వివిధ సర్వే సంస్థల అంచనాలను పరిశీలిస్తే, కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన మెజారిటీ దిశగా పయనిస్తున్నట్లు కనిపిస్తోంది. పీపుల్స్ పల్స్ సర్వే ప్రకారం కాంగ్రెస్ 68 నుంచి 76 మున్సిపాలిటీలను కైవసం చేసుకుంటుందని వెల్లడించగా, బీకాన్ సర్వే ఏకంగా 80-85 పీఠాలు గెలుచుకుంటుందని పేర్కొంది. ఇదే సమయంలో బీఆర్ఎస్ పార్టీ 8 నుంచి 36 స్థానాలకు, బీజేపీ 3 నుంచి 6 స్థానాలకు పరిమితం కావచ్చని ఈ సర్వేలు అంచనా వేశాయి.

వార్డుల వారీగా చూస్తే, ఆపరేషన్ చాణక్య సర్వే మరింత లోతైన విశ్లేషణ అందించింది. మొత్తం మున్సిపల్ వార్డుల్లో కాంగ్రెస్‌కు 1400-1449 వార్డులు (48% ఓట్లు), బీఆర్ఎస్‌కు 745-793 వార్డులు (26% ఓట్లు), బీజేపీకి 358-399 వార్డులు (13% ఓట్లు) దక్కే అవకాశం ఉందని తెలిపింది. ఆశ్చర్యకరంగా జనసేన పార్టీ 30-35 వార్డులు గెలుచుకునే అవకాశం ఉందని పేర్కొనడం గమనార్హం.ఇక 7 మున్సిపల్ కార్పొరేషన్లలోనూ కాంగ్రెస్ హవా స్పష్టంగా కనిపిస్తోంది. అయితే, ఉత్తర తెలంగాణలోని నిజామాబాద్, కరీంనగర్ కార్పొరేషన్లలో బీజేపీ ఆధిక్యం ప్రదర్శించవచ్చని పీపుల్స్ పల్స్ అంచనా వేసింది. మహబూబ్‌నగర్, మంచిర్యాల, రామగుండం, నల్గొండ కార్పొరేషన్లలో కాంగ్రెస్ ఏకపక్ష విజయం సాధిస్తుందని తెలిపింది. కొత్తగూడెంలో కాంగ్రెస్‌కు, సీపీఐకి మధ్య గట్టిపోటీ ఉండగా, బీఆర్ఎస్ మూడో స్థానానికే పరిమితం కావచ్చని సర్వేలు చెబుతున్నాయి. సామాజిక వర్గాల వారీగా ఎస్సీ, ముస్లిం మైనారిటీ ఓటర్లు కాంగ్రెస్ వైపు మొగ్గు చూపినట్లు తెలుస్తోంది.

మొత్తం మీద, ఈ ఎగ్జిట్ పోల్స్ అంచనాలు నిజమైతే తెలంగాణ పట్టణ ప్రాంతాల్లో కాంగ్రెస్ తన పట్టును మరింత బలోపేతం చేసుకున్నట్లే. అయితే ఇవి కేవలం అంచనాలు మాత్రమేనని, అసలు ఫలితాలు ఫిబ్రవరి 13న జరిగే ఓట్ల లెక్కింపు తర్వాతే వెల్లడవుతాయి. ఈ ఫలితాలపై రాష్ట్రవ్యాప్తంగా రాజకీయ వర్గాల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది పలువురు తెలియజేస్తున్నారు
11

## ఇందిరమ్మ ఇండ్ల పేరుతో అధికారుల అండ దండలతోనే

- ఇష్టానుసారంగా హల్ది వాగు నుండి అక్రమ ఇసుక రవాణా చేస్తున్నారని ఆరోపణ చేసిన
- నెల్లూరు సర్పంచ్ రంగారెడ్డి



**భారతీయ వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి ఫిబ్రవరి 11**
మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం నెల్లూరు హస్తాల్పూర్ గ్రామ శివారులో ఉన్నటువంటి హల్దీ వాగు నుండి అక్రమంగా రవాణా చేస్తున్నారని మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం నెల్లూరు గ్రామ సర్పంచ్ రంగారెడ్డి ఆరోపించారు వారు బుధవారం నాడు భారతీయ వెలుగు దినపత్రిక ప్రతినిధి పొన్నం ఆంజనేయులు గౌడ్తో చరవాణి ద్వారా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు పది సంవత్సరాల అనంతరం మూడవసారి అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ఏర్పాటు అయితే తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ పేరున నిరుపేద ప్రజలకు ఇందిరమ్మ ఇల్లు పథకం ద్వారా నిరుపేదలకు ఇల్లు లేని వారికి సొంత స్థలంలో ఇంద్రమ్మ ఇళ్ళను నిర్మిస్తామని ఇచ్చినటువంటి హామీనీ నిర్వహిస్తున్నటువంటి తరుణంలో ఇల్లు కట్టుకోవాలి అంటే ముఖ్యంగా ఇసుక అవసరమేనని అదే చదునుగా చేసుకొని కొందరు ఇందిరమ్మ ఇండ్ల పేరుతో అక్రమంగా ఇంద్రమ్మ ఇళ్లకు ఇసుకను సరఫరా చేస్తామని అక్రమార్కులు అక్రమంగా ఇసుకను ఇందిరమ్మ ఇండ్లకు కాకుండా వారి ఇష్టానుసారంగా అక్రమంగా ఉస్కా రవాణాను చేస్తున్నారని వారు ఆరోపించారు బుధవారం నాడు నెల్లూరు గ్రామ శివారులో ఉన్నటువంటి హల్దీ వాగు నుండి పలు గ్రామాల ఇసుక అక్రమ రవాణా చేస్తున్నటువంటి ట్రాక్టర్లను అడ్డుకున్న ఆయన సంబంధిత అధికారులకు సమాచారం ఇచ్చిన కూడా ఎటువంటి స్పందన లేకపోవడమే కాకుండా కాంగ్రెస్ ప్రభుత్వ నాయకులు తొత్తులుగా మాట్లాడుతూ అసలు సిసలైన లబ్ధిదారుల ఇందిరమ్మ ఇండ్లకు ఇసుకను పంపించకుండా అక్రమంగా ఇందిరమ్మ ఇండ్ల పేరుతో ఇసుక రవాణాన్ని చేస్తున్నారని అధికారులను ప్రశ్నించగా పై అధికారుల ఆదేశాల మేరకే ఇసుకకు అనుమతులు ఇస్తున్నామని
సమాధానాన్ని ఇవ్వడం ఎంతవరకు సమంజసమని తమ గ్రామ పంచాయతీ నుండి ఎటువంటి అనుమతులు లేకుండా అధికారులు అక్రమంగా ఇతర మండలాలకు అనుమతులు ఇవ్వడంతో తమ గ్రామానికి ఇసుక అవసరం ఉంది అంటే ఎన్నో ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారు మండిపడ్డారు ఇందిరమ్మ ఇల్లు పత్రాలను చూపించి మాకు అధికారుల నుండి అనుమతులు ఉన్నాయని అక్రమార్కులు ఇసుక రవాణాలను చేయడమే కాకుండా వారిపై దురుసుగా మాట్లాడుతూ ఉన్నారంటే వారికి ఎలాంటి అధికారం ఉంటే తమపై మాట్లాడుతారు అని ఆయన ఆరోపించారు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలన ఇలా ఉన్నది అనేది నిదర్శనానికి అక్రమ ఇసుక దందా అని ఆయన తెలియజేశారు ఇకనైనా అసలు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు ఇసుక రవణ చేయడం తక్కువ అక్రమంగా అధికారుల అండ దండలతో ఇసుకను అల్ది వాగో నుండి తీసుకువెళ్లడంతో హల్దీ వాగు ఇరుపక్కల ఉన్న పొలాలక
రైతులకు భూగర్భ జలాలు తగ్గడం మే కాకుండా పంటలు పండించుకోవాలంటే హల్దీ వాగులో ఇసుకనే ఉంటే నీటి నిల్వ భూగర్భ జలాలకు అందుతుందని వారు తెలియజేశారు ఇకముందు ఇలాంటి అక్రమ ఇసుక దందాలను మానుకోవాలని లేని పక్షంలో తాము అధికారికంగా అధికారులపై పై అధికారులకు ఫిర్యాదులు చేయడం జరుగుతుందని అధికారులు స్పందించి అక్రమ రవాణా ఇసుకను ఆపివేయాలని ఇందిరమ్మ ఇండ్ల పేరుతో అక్రమ ఇసుక రవాణా అడ్డుకోవడం మే కాకుండా అధికారులపై కూడా తగినటువంటి చర్యలు తీసుకున్న విధంగానే తాము ర్యాలీ ధర్నా రాస్తారోకోలు చేయడం కూడా జరుగుతుందని ఆయన తెలియజేశారు

## ఒక జర్నలిస్ట్ విన్నుత ఆలోచన




- నల్లమలలో ప్లాస్టిక్ నిషేధంపై ప్రచారం..

**భారతీయ వెలుగు -మన్ననూర్(నల్లమల):**
పర్యావరణ పరిరక్షణ కోసం జర్నలిస్టు జిజి ఫౌండేషన్ ఫౌండర్ చారకొండ బాలకృష్ణ వినూత్న ఆలోచనకు శ్రీకారం చుట్టారు. నల్లమల గుండా శ్రీశైలం వెళ్లే యాత్రికులు మన్నానూర్ నుంచి దోమల పెంట వరకు ఉన్న అడవి ప్రాంతంలో ప్లాస్టిక్ నిషేధం పై విస్తృత ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. జిజి ఫౌండేషన్ ద్వారా ప్రతివారం ఒక గ్రామంలో ప్లాస్టిక్ ద్వారా కలిగే నష్టాల గురించి పర్యావరణం విధ్వంసం గురించి ప్రజలకు వివరించే ప్రయత్నం చేస్తున్నారు. నల్లమల హద్దుల్లో ప్లాస్టిక్ వద్దు పర్యావరణం ముందు అనే క్యాప్షన్ తో కొత్త ఆలోచనతో ప్లాస్టిక్ ద్వారా పర్యావరణం చెట్లు జంతువులు ఎలా ధ్వంసం అవుతున్నాయో ప్రచారం చేస్తున్నారు. మరోపక్క ప్లాస్టిక్ నిషేధం ఉన్న ప్రాంతంలో పర్యావరణం పచ్చదనం జల అభివృద్ధి చెందుతుందో వివరిస్తున్నారు. నల్లమల గుండా శ్రీశైలం వెళ్లే యాత్రికులు మన్నానూర్ నుంచి దోమల పెంట వరకు ఉన్న అడవి ప్రాంతంలో పాదయాత్ర శివ స్వాములు వాహనాలలో వెళ్లే భక్తులు ఎక్కడ ప్లాస్టిక్ వేయకుండా చూసేలా చర్యలు చేపట్టారు. ఫౌండేషన్ యొక్క ముఖ్య ఉద్దేశమే ప్లాస్టిక్ నిషేధమని నల్లమలలో పూర్తిగా ప్లాస్టిక్ నిషేధించేందుకు తమ సంస్థ పనిచేస్తుందని జి జి ఫౌండేషన్ ఫౌండర్ చారకొండ బాలకృష్ణ, ప్రధాన కార్యదర్శి మంత్రాల శ్రీను తెలిపారు. భవిష్యత్తులో నల్లమల పరిసర ప్రాంతాలలోని గ్రామాలలో ప్రజలను ప్రజల భాగస్వామ్యంతో ప్లాస్టిక్ పూర్తిగా నిర్వహించే దిశగా ప్రయత్నం ముమ్మరంగా చేస్తామన్నారు. రాజకీయ నాయకులు, విద్యార్థులు, ఉద్యోగులు కూడా భాగస్వాములై తమ వంతు సహాయ సహకారాలు అందించేందుకు ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు.

## మృతుడి కుటుంబానికి రూ.10,000 ఆర్థిక సాయం



**భారతీయ వెలుగు ప్రతినిధి వీణవంక పిబ్రవరి 11**
మల్లారెడ్డిపల్లి మాజీ సర్పంచ్ మేకల ఎల్లారెడ్డి పరామర్శ కరీంనగర్ జిల్లా వీణవంక మండలం మల్లారెడ్డిపల్లి గ్రామంలో జరిగిన విషాదకర సంఘటన గ్రామస్థులను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. గ్రామానికి చెందిన ఈర్నాల శ్రీనివాస్ కుమారుడు రాజు (12) మంగళవారం (10-06-2026) ప్రమాదవశాత్తు బావిలో పడి మృతి చెందాడు. చిన్న వయసులోనే ప్రాణాలు కోల్పోవడంతో కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్థులు శోకసంద్రంలో మునిగిపోయారు.సమాచారం అందుకున్న మల్లారెడ్డిపల్లి మాజీ సర్పంచ్ మేకల ఎల్లారెడ్డి వెంటనే స్పందించి, తన అనుచరులతో కలిసి మృతుడి ఇంటికి చేరుకున్నారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించి, రాజు మృతిపై తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. చిన్నారి మృతి గ్రామానికి తీరని లోటని పేర్కొంటూ కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ క్లిష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని సూచించారు.
అనంతరం మేకల ఎల్లారెడ్డి తన వ్యక్తిగతంగా రూ. 10,000 (పదివేల రూపాయలు) ఆర్థిక సహాయాన్ని మృతుడి కుటుంబానికి అందజేశారు. కుటుంబానికి అవసరమైన మరిన్ని సహాయాలు అందించేందుకు తాను ఎప్పుడూ సిద్ధంగా ఉంటానని హామీ ఇచ్చారు. గ్రామంలో ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని గ్రామస్థులకు సూచించారు.
ఈ పరామర్శ కార్యక్రమంలో పల్లెర్ల కిరణ్ గుప్తా, మేకల కోమల్ రెడ్డి, అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వ్యవస్థాపక అధ్యక్షులు గోనెల సమ్మన్న ముదిరాజ్, 9వ వార్డు సభ్యుడు గంధం ప్రశాంత్, యువకులు మరియు పలువురు గ్రామ పెద్దలు పాల్గొన్నారు. బాధిత కుటుంబానికి గ్రామస్థులు సంఘీభావం తెలిపారు.
గ్రామంలో ఈ ఘటనపై తీవ్ర విషాద వాతావరణం నెలకొంది. చిన్నారి ఆత్మకు శాంతి చేకూరాలని గ్రామస్థులు ప్రార్థిస్తున్నారు.

## భక్తులకు సులభంగా దర్శన ఏర్పాట్లు

- ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్
- మహాశివరాత్రి జాతర ఏర్పాట్లను పరిశీలించిన ఇంచార్జి కలెక్టర్, ఎస్పీ మహేష్ బి గితే



**భారతీయ వెలుగు ప్రతినిధి వేములవాడ**
మహా శివరాత్రి జాతర సందర్భంగా వేములవాడలో శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో భక్తులకు సులభంగా దర్శనం కల్పించేలా ఏర్పాట్లు చేస్తున్నామని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి జాతర ఏర్పాట్లను బుధవారం ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే, వేములవాడ ఏఎస్పీ రుత్విక్ సాయి ఐపీఎస్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఏర్పాటు చేస్తున్న క్యూలైన్లు, భక్తుల ఎంట్రీ ఎగ్జిట్ మార్గాలు, పార్కింగ్ సదుపాయాలు తదితర అంశాలను వారు పరిశీలించి, జాతర సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని అధికారులకు సూచించారు. వీఐపీ దర్శనాల కోసం చేసిన ఏర్పాట్లను పరిశీలించి.. అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ పరిశీలనలో ఆలయ ఈవో ఎల్. రమాదేవి, వేములవాడ ఆర్డీవో రాధాబాయి, ఈఈ రాజేష్, ఆర్అండ్‌బీ ఈఈ నరసింహాచారి, డీఈ శాంతయ్య, తహసీల్దార్ జయంత్ కుమార్, మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్, టీపీఓ అన్సర్, ఆలయ ఉద్యోగులు, అర్చకులు పాల్గొన్నారు.

## ఓటు హక్కును వినియోగించుకున్న ప్రతి ఓటరుకీ కృతజ్ఞతలు

-మంత్రి దామోదర్ రాజనర్సింహ



**భారతీయ వెలుగు , సంగారెడ్డి ప్రతినిధి:**
సంగారెడ్డి జిల్లా ఆందోల్--జోగిపేట మున్సిపల్ పరిధిలో ప్రజాస్వామ్యంలో భాగంగా తమ అమూల్యమైన ఓటు హక్కును వినియోగించుకున్న ప్రతి ఓటరుకీ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ కృతజ్ఞతలు తెలియజేశారు. ఓటు వేయడం కేవలం ఒక గుర్తుకే కాదు మన పట్టణ భవిష్యత్తుకి వేసిన నమ్మకపు ముద్ర అన్నారు. రేపటికి మన పిల్లల భవిష్యత్తుకు భరోసా, మన అభివృద్ధికి ఇచ్చిన ఆశీర్వాదం అని ఆయన పేర్కొన్నారు. ఎండను, అలసటను లెక్కచేయకుండా పోలింగ్ కేంద్రాలకు వెళ్లి ఓటు వేసిన ప్రతి ఒక్కరికీ మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలిపారు. మీలో కనిపించిన ప్రజాస్వామ్య స్ఫూర్తి నాకు మరింత బాధ్యతను గుర్తు చేసింది. రానున్న రోజుల్లో ఆందోల్--జోగిపేటను శుభ్రంగా, సురక్షితంగా, అభివృద్ధి పరంగా ముందుండే మున్సిపాలిటీగా తీర్చిదిద్దడానికి అహర్నిశలు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రతి ఇంటికి ఆరోగ్యం, ప్రతి కుటుంబానికి సంక్షేమం, ప్రతి యువకుడికి అవకాశం ఇదే నా సంకల్పం అని స్పష్టం చేశారు. మీరు చూపిన విశ్వాసం నా బలం.
మీ ఆశలు నా బాధ్యత.
మీ అభివృద్ధి నా ధ్యేయమని,
మనమంతా కలిసికట్టుగా ముందుకు సాగితే ఆందోల్--జోగిపేట అభివృద్ధి కథను కొత్త చరిత్రగా మార్చగలమన్నారు.

# మంచిర్యాల జిల్లాలో ప్రశాంతంగా కొనసాగిన మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ.

**●మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్,**

భారతీయ వెలుగు న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 11, 2026:





2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలలో భాగంగా మంచిర్యాల జిల్లాలోని 1 మున్సిపల్ కార్పొరేషన్, 4 మున్సిపాలిటీలలో నిర్వహించిన పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా కొనసాగిందని మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో ఏర్పాటు చేసిన వెబ్ కాస్టింగ్ ద్వారా మున్సిపాలిటీలలో కొనసాగుతున్న ఓటింగ్ ప్రక్రియను పర్యవేక్షించారు. అనంతరం జిల్లాలోని బెల్లంపల్లి మండల కేంద్రంలో గల మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలోని రామకృష్ణాపూర్ ప్రాంతంలో గల అల్ఫోన్జా ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో అర్హత గల ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకునేలా చర్యలు చేపట్టడం జరిగిందని, ఈ క్రమంలో అర్హులైన ఓటర్లు నిర్ణీత సమయంలోగా తమ ఓటు హక్కు వినియోగించుకునేలా బూత్ స్థాయి ఏజెంట్లు కృషి చేయాలని సూచించారు. సాయంత్రం 5 గంటల లోపు పోలింగ్ కేంద్రం గేటు మూసివేసి, లోపల ఉన్నవారికి ఓటు హక్కు వినియోగించుకునేందుకు అవకాశం కల్పించాలని తెలిపారు. మంచిర్యాల జిల్లాలోని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ లో 60 డివిజన్లకు గాను 265 పోలింగ్ కేంద్రాలు, బెల్లంపల్లి మున్సిపాలిటీలో 34 వార్డులకు గాను 68 పోలింగ్ కేంద్రాలు, చెన్నూర్ మున్సిపాలిటీలో 18 వార్డులకు గాను 36 పోలింగ్ కేంద్రాలు, క్యాతనపల్లి మున్సిపాలిటీలో 22 వార్డులకు 45 పోలింగ్ కేంద్రాలు, లక్షెట్టిపేట మున్సిపాలిటీలో 15 వార్డులకు గాను 30 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఎన్నికల విధులు కేటాయించబడిన సర్వీస్ ఓటర్లు తమ ఓటు హక్కును పోస్టల్ బ్యాలెట్ ద్వారా వినియోగించుకునేలా చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఎన్నికల నిర్వహణ కొరకు జోనల్, నోడల్ అధికారులు, పి.ఓ.లు, ఎ.పి.ఓ.లు, ఓ.పి.ఓ.లు, వీడియో, స్టాటిస్టిక్ సర్వేయలెన్స్ బృందాలు, మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ, మీడియా సెల్, ఇతర ఎన్నికల సంబంధిత సిబ్బందిని నియమించి, అధికారులు, సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించి, ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేలా చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో 800 మంది ఓటర్లకు మించకుండా పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడంతో ప్రజలకు అవసరమైన త్రాగునీరు, నీడ సౌకర్యాలు కల్పించడం జరిగిందని తెలిపారు. పోలింగ్ రోజు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా భద్రతా చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జీవో నెంబర్ 70ను తక్షణమే రద్దు చేయాలీ.

**●మొబైల్ కోర్టును కొనసాగించాలి .**
**●భద్రాచలం కోర్టు విధులను బహిష్కరించి నిరసన తెలిపిన భద్రాచలం బార్ అసోసియేషన్.**

భారతీయ వెలుగు న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:



జీవో నెంబర్ 70 ను తక్షణమే రద్దుచేసి మొబైల్ కోర్టును కొనసాగించాలని,డిమాండ్ చేస్తూ బుధవారం భద్రాచలం పట్టణంలో విస్తృత స్థాయిలో నిరసన కార్యక్రమం నిర్వహించబడింది.ఈ సందర్భంగా భద్రాచలంలోని జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు నందు న్యాయవాదులు విధులను బహిష్కరించి, కోర్టు ప్రాంగణం నుండి దమ్మక్క విగ్రహం వరకు భారీ ర్యాలీ చేపట్టారు. ప్లకార్డులు చేతబట్టి, జీవో నెంబర్ 70 రద్దు చేయాలనే నినాదాలతో న్యాయవాదులు ఐక్యంగా తమ నిరసన వ్యక్తం చేశారు. ర్యాలీకి ప్రజలు కూడా మద్దతు తెలుపడం గమనార్హం.ఈ సందర్భంగా అసోసియేషన్ జనరల్ సెక్రటరీ పూసల శ్రీనివాసచారి మాట్లాడుతూ, జీవో నెంబర్ 70 కారణంగా 29 ఏజెన్సీ మండలాల ప్రజలు తీవ్ర అన్యాయానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దూర ప్రాంతాల్లో నివసించే గిరిజన ప్రజలకు న్యాయం అందుబాటులో ఉండాలంటే మొబైల్ కోర్టును తక్షణమే ఏర్పాటు చేయాలని, ఆ కోర్టుకు తగిన శిక్షణ పొందిన అధికారిని నియమించాలని ఆయన డిమాండ్ చేశారు.అలాగే మొబైల్ కోర్టు సమర్థవంతంగా పనిచేయాలంటే తగిన మౌలిక సదుపాయాలు, ప్రత్యేక నిధులు, అవసరమైన సిబ్బందిని ప్రభుత్వం నియమించాలని కోరారు. ఏజెన్సీ ప్రజలకు సత్వర న్యాయం అందకుండా ఉండే పరిస్థితిని వెంటనే సరిచేయాలని, జీవో నెంబర్ 70ను రద్దు చేసే వరకు న్యాయవాదులు ఐక్యంగా ఉద్యమం కొనసాగిస్తారని స్పష్టం చేశారు.ఈ జీవో వల్ల "జీవధార"లాంటివి అయిన 29 ఏజెన్సీ మండలాల ప్రజల హక్కులు దెబ్బతిన్నాయని, ఇది సామాజిక న్యాయానికి విరుద్ధమని పేర్కొన్నారు.ఈ నిరసన కార్యక్రమంలో అసోసియేషన్ సీనియర్ మరియు జూనియర్ న్యాయవాదులు ఎం.వి. ప్రసాద్ రావు, కొడవలి శ్రీనివాసన్, గొ డపర్తి నాగరాజు, శ్రీమన్నారాయణ, టీ. చైతన్య, ఆవులూరి సత్యనారాయణ, మస్తాన్ బాబు, బండారు అరుణ్ చంద్,పేరాల నాగరాజు, పేరాల వెంకటేశ్వర్లు, ముత్యాల కిషోర్, అరుణశ్రీ, రమా లలిత, సాధనపల్లి సతీష్, రవి వర్మ, తరుణి,బండారు రమేష్, పి భాస్కర్,హనీల్, శారద, రేఖ,అంజలి, సౌజన్య, కొత్తపల్లి రాంబాబు, కార్తీక్, కారం రమేష్, అరవింద్, చందన,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# 136వ డివిజన్ అభివృద్ధి స్వర్ణయుగం -- కార్పొరేటర్ కొతపల్లి మీనా ఉపేందర్ రెడ్డి

మల్కాజ్‌గిరి 11 ఫిబ్రవరి (భారతీయ వెలుగు న్యూస్ ):





మల్కాజ్‌గిరి నియోజకవర్గం, నేరెడ్‌మెట్ డివిజన్ కార్పొరేటర్ కొతపల్లి మీనా ఉపేందర్ రెడ్డి తన ఐదేళ్ల పదవీకాలం పూర్తి చేసిన సందర్భంగా బుధవారం నిర్వహించిన ప్రెస్ మీట్‌లో డివిజన్ అభివృద్ధి విశేషాలను వెల్లడించారు.గత ఐదేళ్లు నేరెడ్‌మెట్, యాప్రాల్ ప్రాంతాల అభివృద్ధి చరిత్రలో స్వర్ణయుగంగా నిలిచిపోతాయని ఆమె పేర్కొన్నారు. ఈ కాలంలో రికార్డు స్థాయిలో రూ.168 కోట్ల విలువైన అభివృద్ధి పనులు పూర్తిచేసినట్లు తెలిపారు. "మాటలు కాదు -- పనులతోనే ప్రజల విశ్వాసం గెలుచుకున్నాం" అని అన్నారు.మౌలిక వసతుల అభివృద్ధికి మాత్రమే రూ.108 కోట్లతో రోడ్లు, డ్రైనేజీలు, థీమ్ పార్కులు, కమ్యూనిటీ హాల్స్, శ్మశానవాటికలు, వీధి దీపాల ఏర్పాటు వంటి పనులు చేపట్టినట్లు వివరించారు.బాక్స్ డ్రెయిన్స్ నిర్మాణానికి రూ.53 కోట్లతో విస్తృత పనులు నిర్వహించామని తెలిపారు. అందులో యాప్రాల్‌లో నాగిరెడ్డి చెరువు నుండి కాప్రా చెరువు వరకు రూ.43 కోట్లు, ఎంప్లాయీస్ కాలనీకి రూ.6 కోట్లు, అందాల్ హోమ్స్‌కు రూ.2 కోట్లు, బ్యాంక్ కాలనీకి రూ.3 కోట్లు ఖర్చు చేసినట్లు వెల్లడించారు.ఆర్‌కేపురం చెరువు సుందరీకరణకు రూ.6 కోట్లు, నేరెడ్‌మెట్ ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణానికి రూ.1 కోటి ఖర్చు చేసినట్లు చెప్పారు. భద్రత దృష్ట్యా రూ.30 లక్షలతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి వాటిని పోలీస్ స్టేషన్‌కు అనుసంధానం చేసినట్లు తెలిపారు.మల్కాజిగిరి ఎంపీగా ఈటల రాజేందర్ ఎన్నికైన తర్వాత డివిజన్ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారని పేర్కొన్నారు. ఎంపీ సిఫారసు లేఖల ద్వారా సుమారు రూ.4.16 కోట్ల విలువైన పనులకు మంజూరులు పొందినట్లు తెలిపారు. ముఖ్యంగా అమ్ముగూడ శ్మశానవాటిక అభివృద్ధి, కొత్త బోర్‌వెల్స్ ఏర్పాటు, సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులు చేపట్టినట్లు వెల్లడించారు.మా వద్ద రాజకీయాలు ఎన్నికల వరకే. ఆ తర్వాత ప్రతి కాలనీ మనదే, ప్రతి సమస్య మన బాధ్యత అనే నిశ్చయంతో పార్టీ భేదాలు లేకుండా సమాన అభివృద్ధి అందించామని చెప్పారు. డివిజన్‌లో సగానికి పైగా కాలనీల్లో 100 శాతం మౌలిక వసతులు కల్పించామని, మొత్తం 60--70 శాతం పనులు పూర్తయ్యాయని తెలిపారు. మిగిలిన పనులు త్వరలో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.ఇంకా రూ.15--20 కోట్ల విలువైన కొత్త ప్రతిపాదనలు జీహెచ్‌ఎంసీ కమిషనర్ కర్ణన్ , జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వార్కి సమర్పించినట్లు వెల్లడించారు. "అభివృద్ధి ఆగదు -- కొనసాగుతుంది అని స్పష్టం చేశారు.
ఈ ఐదేళ్లలో సహకరించిన కాలనీ అధ్యక్షులు, సభ్యులు, అధికార యంత్రాంగం, మీడియా ప్రతినిధులు మరియు ప్రజలందరికీ ఆమె కృతజ్ఞతలు తెలిపారు. పదవి ముగిసినా సేవ ఆగదని, నేరెడ్‌మెట్--యాప్రాల్ అభివృద్ధికి ఎప్పటికీ ముందుండే నాయకత్వం మాదేనని పేర్కొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో ఎగిరేది కాంగ్రెస్ జెండానే

**●మెజారిటీ మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుంది**
**●ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**
**●చొప్పదండిలో ఓటు హక్కును వినియోగించుకున్న ఎమ్మెల్యే**

చొప్పదండి (భారతీయ వెలుగు న్యూస్):



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో మెజారిటీ మున్సిపాలిటీలో విజయం సాధించి కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేస్తుందని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. మున్సిపల్ ఎన్నికల సందర్భంగా బుధవారం చొప్పదండి పట్టణంలోని 10వ వార్డులో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చొప్పదండి మున్సిపాలిటీని అధిక మెజారిటీతో కైవసం చేసుకోబోతున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, పథకాలతో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేశారని జోష్యం చెప్పారు. చొప్పదండి పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. బిఆర్ఎస్ బిజెపి పార్టీలు కుమ్మక్కై పనిచేస్తున్నాయని విమర్శించారు. ప్రజలు ఆ పార్టీలను నమ్మే పరిస్థితి లేదని, కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమన్న నమ్మకంతో ఓటు వేయడానికి సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. ప్రజల ఆశీర్వాదంతో

# అనారోగ్యంతో యువకుడు మృతి....





**- ఆర్థిక సహాయం అందజేసిన యువకులు...**

మెదక్ జిల్లా, ప్రతినిధి, ఫిబ్రవరి11( భారతీయ వెలుగు న్యూస్ ):-

అనారోగ్యంతో యువకుడు మృతి చెందిన సంఘటన కొల్చారం మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో బుధవారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన బురిగల్ల రాములు 26 మృతి చెందాడు గత కొన్ని నెలలుగా అనారోగ్యంతో బాధపడడంతో ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు మృతదేహాన్ని గ్రామానికి తరలించారు యువకుడు రాములు అందరితో కలుపుగోలుగా ఉండే వ్యక్తి కావడంతో గ్రామంలో ఉన్న యువకులు అందరూ కలిసి 5000 రూపాయలు వారి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సంగమేశ్వర్ , యూత్ అధ్యక్షులు సందీప్, ఉపాధ్యక్షులు గురు ప్రసాద్, అనిల్, పవన్ , ఆనంద్ , రవి, ముదిరాజ్ రాజు తో పాటు పలువురు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకున్న,

**జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్, పోలింగ్లో అధిక సంఖ్యలో పాల్గొంటున్న ప్రజలు..**

మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి భారతీయ వెలుగు న్యూస్ ఫిబ్రవరి 11



మహబూబాబాద్ పట్టణం గుమ్మడూరు 13, వ వార్డు మండల ప్రజా పరిషత్ పాఠశాలలో జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, తన ఓటు హక్కును వినియోగించుకున్నారు, పట్టణంలోని గవర్నమెంట్ హాస్పిటల్ వద్ద ఏర్పాటుచేసిన 19వ వార్డు పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కు వినియోగించుకున్న అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో, ఉదయం నుండి ప్రారంభమైన పోలింగ్లో ఉత్సాహంగా అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొంటూ తమ ఓటు హక్కును వినియోగించుకుంటున్నారు, కుటుంబ సభ్యులు, మొదటిసారి ఓటు హక్కు వినియోగించుకున్న యువతీ, యువకులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు, ఎన్నికల సాధారణ పరిశీలకులు శ్యాం ప్రసాద్ లాల్, వ్యయ పరిశీలకులు జి. శ్రీనివాస్, జిల్లాలో విస్తృతంగా పర్యటిస్తూ పోలింగ్ సరళిని పరిశీలిస్తు అధికారులకు తగు సూచనలు జారీ చేస్తున్నారు, ఇంకా ఓటు హక్కు వినియోగించుకొని ఓటర్లకు సమాచారం అందించి ఓటు హక్కును వినియోగించుకునే విధంగా అవగాహన ప్రచారం కల్పిస్తున్నారు.

# సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి .

## ఏ ఐ టి యు సి, సి పి ఐ పిలుపు .

భారతీయ వెలుగు న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



గురువారం జరగబోయే దేశవ్యాప్తంగా కార్మికుల హక్కుల రక్షణ కోసం జరుగుతున్న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని భద్రాచలం ఏఐటియుసి సిపిఐ నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా భద్రాచలం ఏఐటియుసి పటాన్ నాయకులు గుంజ ఏడుకొండలు నారపొంగు ఏసు మాట్లాడుతూ భద్రాచలం పట్టణంలో ఉన్న కార్మికులందరూ అధిక సంఖ్యలో ఈ సమ్మెలో పాల్గొనాలని పిలుపునిచ్చారు అదేవిధంగా కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మికులకు తీవ్రమైన నష్టాన్ని చేకూర్చే కోర్టు బిల్లులను తీసుకువచ్చి కార్మికులకు నష్టం చేసిందని అన్నారు అదేవిధంగా కార్మికులకు అండగా ఉండవలసిన ప్రతిపక్షాలు కూడా స్పందించకపోవడం చాలా దారుణం అన్నారు అంతేకాకుండా భవిష్యత్తులో కార్మికులకు ఎటువంటి హక్కులు చట్టాలు లేకుండా ప్రైవేటు పరం చేసేటువంటి బిల్లులను బిజెపి ప్రయత్నిస్తుందని అన్నారు కార్మికుల పట్ల బిజెపి విధానాలను మార్చుకోకపోతే కార్మిక సంఘాలు దేశవ్యాప్తంగా ఐక్యపరిచి పెద్ద ఎత్తున పోరాటాలకు పిలుపునిస్తామని అన్నారు. రేపు జరగబోయే సారత్రిక సమ్మెలో ఏఐటియుసి మరియు సిపిఐ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని కార్మికులకు అండగా నిలబడాలని కోరారు.

# వేములవాడ మున్సిపాలిటీలో ముగిసిన పోలింగ్

ఫిబ్రవరి 11 రాజన్న సిరిసిల్ల జిల్లా రూరల్



అభ్యర్థుల భవితవ్యం బ్యాలెట్ బాక్సుల్లో నిక్షిప్తం వేములవాడ మున్సిపాలిటీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ బుధవారం ప్రశాంతంగా ముగిసింది సాయంత్రం 5 గంటల వరకు అందిన గణాంకాల ప్రకారం మున్సిపాలిటీ పరిధిలో మొత్తం 77.80 శాతం పోలింగ్ నమోదైంది ఈ ఎన్నికల్లో మొత్తం 31,803 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోగా వారిలో 14,742 మంది పురుషులు 17,055 మంది మహిళలు మరియు ఆరుగురు ఇతరులు ఉన్నారు పురుషుల కంటే మహిళా ఓటర్లే అత్యధిక సంఖ్యలో తరలివచ్చి ఓటు వేయడం విశేషం ఉదయం నుండే ఓటర్లు పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరడంతో ఎన్నికల సందడి నెలకొంది అధికారుల పర్యవేక్షణలో ప్రశాంతంగా ముగిసిన ఈ ఎన్నికల ద్వారా అభ్యర్థుల భవితవ్యం బ్యాలెట్ బాక్సుల్లో నిక్షిప్తమైంది.

# ఓటు హక్కును వినియోగించుకున్న జనసేన పార్టీ ఇంచార్జ్ :కొర్ర చందు నాయక్ మరియు జనసేన పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వంటేద్దు మహేష్

భారతీయ వెలుగు న్యూస్ ఫిబ్రవరి 11.దేవరకొండ. నల్గొండ జిల్లా



దేవరకొండ పట్టణ మున్సిపాలిటీ ఎలక్షన్లో 11వ వార్డులో జనసేన పార్టీ ఇంచార్జ్ కొర్ర చందు నాయక్ వర్కింగ్ ప్రెసిడెంట్ వంటేద్దు మహేష్ మరియు జనసేన పార్టీ నాయకులు సంపంగి నాగరాజు ఓటు హక్కును వినియోగించుకున్నారు అనంతరం చందు నాయక్ మాట్లాడుతూ.. రాజ్యాంగం కల్పించిన ప్రతి ఓటుని ప్రజలు వినియోగించుకోవాలి ఇది ప్రతి పౌరుడుకి రాజ్యాంగం కల్పించిన హక్కు అని అన్నారు దేవుళ్ల పట్టణం 11వ వార్డులో ఓటు వినియోగించుకొని మీడియా సమావేశంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

భారతీయ వెలుగు
గురువారం ఫిబ్రవరి 12, 2026

# మద్యం బెల్ట్ షాపులను అరికట్టాలి.

- ఎక్సైజ్ కార్యాలయంలో వినతి పత్రం అందజేత.
- బెల్ట్ షాప్ ల వల్ల అనేక ప్రమాదాలకు కారణం.
- దళిత, ప్రజా సంఘాల జేఏసీ నేతలు.

**భారతీయ వెలుగు న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:**
భద్రాచలం పట్టణంలో ఉన్న ప్రతి కాలనీలో బెల్ట్ షాపులు విచ్చలవిడిగా అమ్మకాలు జరుగుతున్నాయని వాటిని తక్షణమే నియంత్రించాలని దళిత ప్రజా సంఘాల జేఏసీ నేతలు ఎక్సైజ్ కార్యాలయంలో



వినతిపత్రం అందజేయడం జరిగింది. మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు అల్లాడి పౌల్రాజ్, మహాజన సమితి అధ్యక్షులు గద్దం సుధాకర్ రావు, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు తోకల దుర్గాప్రసాద్, బహుజన సంక్షేమ పరిషత్ అధ్యక్షులు ఏవి రావు పులే ,అంబేద్కర్ యువజన సంఘం నాయకులు బుయ్యన వీరబాబు జేఏసీ నాయకులు వినతి పత్రం ఇచ్చిన అనంతరం వారు మాట్లాడుతూ, భద్రాచలం పట్టణంలో మద్యం బెల్ట్ షాపులు ఎక్కడపడితే అక్కడ ఏరులై పారిస్తున్నారని ,వారు ఆవేదన వ్యక్తపరిచారు. దక్షిణ భారతదేశం అయినటువంటి భద్రాచలంలో శ్రీరాముల వారు కొలువు తీరిన ప్రాంతంలో ఇతర రాష్ట్రాల నుంచి అనేక మంది భక్తులు సందర్శనార్థం వస్తూ ఉంటున్నారని ఇటువంటి పరిస్థితుల్లో భద్రాచలం పట్టణంలో మద్యం బెల్ట్ షాపులు విచ్చలవిడిగా విక్రయించడం సరైనది కాదని వారు తెలిపారు .మద్యం బెల్ట్ షాప్ ల వల్ల వివిధ కాలనీలలో హత్యలు జరిగిన సంఘటనలు భద్రాచలంలో చోటుచేసుకున్నాయని ఇప్పటికీ ప్రజలు భయం గుప్పెట్లో జీవిస్తున్నారని వారు గుర్తు చేశారు. అందుకే భద్రాచలం ప్రాంతంలో తక్షణమే మద్యం బెల్ట్ షాపులను అరికట్టాలని వారు ఎక్సైజ్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు.

# మొయినాబాద్ మున్సిపాలిటీలో ముగిసిన పోలింగ్: 79.69 శాతం నమోదు

**మొయినాబాద్ మున్సిపాలిటీ భారతీయ వెలుగు న్యూస్, ఫిబ్రవరి 11:**
తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా, మొయినాబాద్ మున్సిపాలిటీలో పోలింగ్ ప్రక్రియ బుధవారం ప్రశాంతంగా ముగిసింది. ఈ మున్సిపాలిటీలోని 26 వార్డులకు జరిగిన ఎన్నికల్లో ఓటర్లు భారీగా తరలివచ్చారు. అధికారుల అధికారిక లెక్కల ప్రకారం, సాయంత్రం 5 గంటలకు పోలింగ్ సమయం ముగిసేసరికి 79.69 శాతం ఓటింగ్ నమోదైనట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెల్లడించారు.
మొత్తం వార్డులు: 26
మొత్తం ఓటర్లు: 32,871 మంది



ఓటు వేసిన వారు: 26,194 మంది
నమోదైన పోలింగ్ శాతం: 79.69%
ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్, తొలత మందకొడిగా సాగినప్పటికీ, మధ్యాహ్నం నుంచి ఊపందుకుంది. మహిళలు, వృద్ధులు సైతం ఉత్సాహంగా ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు. పోలింగ్ కేంద్రాల వద్ద 100 శాతం వెబ్‌కాస్టింగ్ ద్వారా ఎన్నికల అధికారులు పర్యవేక్షించారు.
గమనిక: నేటితో పోలింగ్ ప్రక్రియ ముగియగా, ఈ ఎన్నికల ఫలితాలు ఫిబ్రవరి 13న వెల్లడి కానున్నాయి. అప్పటి వరకు అభ్యర్థుల భవితవ్యం బ్యాలెట్ బాక్సుల్లో నిక్షిప్తమై ఉంటుంది.

# పోలింగ్ కేంద్రాలను సందర్శించిన జిల్లా ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి భారతీయ వెలుగు న్యూస్ ఫిబ్రవరి 11**
మహబూబాబాద్ జిల్లాలో బుధవారం జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ఎన్నికలు ప్రశాంతంగా, సజావుగా నిర్వహించేందుకు జిల్లా ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్ క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటించి పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు.జిల్లాలోని మహబూబాబాద్, కేసముద్రం, మరిపెడ మరియు డోర్నకల్, తొర్రుర్, మున్సిపాలిటీల పరిధిలోని పలు కీలక (క్రిటికల్) పోలింగ్ కేంద్రాలను ఎస్పీ సందర్శించారు. ఈ సందర్భంగా పోలింగ్ జరుగుతున్న విధానం, ఓటర్ల క్యూలైన్లు, భద్రతా ఏర్పాట్లు మరియు పోలీస్ సిబ్బంది విధుల నిర్వహణను నేరుగా పరిశీలించారు.పోలింగ్



స్టేషన్ల వద్ద విధులు నిర్వహిస్తున్న అధికారులకు ఎస్పీ పలు సూచనలు చేస్తూ, ఎన్నికల విధులు పూర్తి అప్రమత్తతతో నిర్వహించాలని, ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ఓటర్లు ఎలాంటి భయాందోళనలు లేకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా సౌకర్యవంతమైన వాతావరణం కల్పించాలని స్పష్టం



చేశారు.అదేవిధంగా, ఈ మున్సిపాలిటీలలో ఫిబ్రవరి 13వ తేదీన నిర్వహించనున్న ఓట్ల లెక్కింపు (కౌంటింగ్) ప్రక్రియకు సంబంధించి కూడా పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాట్లు చేపడుతున్నట్లు ఎస్పీ తెలిపారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద పూర్తి స్థాయి భద్రత కల్పించి, శాంతియుత వాతావరణంలో లెక్కింపు ప్రక్రియ జరగేలా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు.

# కౌంటింగ్ సిబ్బంది శిక్షణ తరగతులకు తప్పనిసరిగా హాజరు కావాలి.....

**- జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ రాజ్....**

**మెదక్ జిల్లా, ప్రతినిధి, ఫిబ్రవరి 11( భారతీయ వెలుగు న్యూస్):-**
మెదక్, రామాయంపేట, తూప్రాన్ నర్సాపూర్ మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు నియమితులైన కౌంటింగ్ సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ రాజ్ తెలిపారు. కౌంటింగ్ విధులకు నియమించబడిన సిబ్బందిని వారి సంబంధిత అధికారులు రెండు రోజులపాటు విధుల



నుండి విడుదల చేయాలని ఆదేశించారు.కౌంటింగ్ శిక్షణ తరగతి 12.02.2026 తేదీన ఉదయం 10:30 గంటలకు మెదక్ వెస్లీ జూనియర్ కళాశాల,మెదక్ ఎంపీడీవో కార్యాలయం రామాయంపేట, బివి.ఆర్.ఐటి కళాశాల, నర్సాపూర్ , నోబెల్ ఫార్మసీ కళాశాలలో నిర్వహించబడుతుందని తెలిపారు. నియమితులైన సిబ్బంది అందరూ సమయానికి హాజరై శిక్షణలో పాల్గొనాలని సూచించారు.అలాగే, కౌంటింగ్ విధులు 13 02.2026 తేదీన ఉదయం 7:00 గంటలకు అదే ప్రాంగణంలో ప్రారంభమవుతాయని, అందరూ తప్పనిసరిగా హాజరై తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు.ఎన్నికల ప్రక్రియను విజయవంతంగా నిర్వహించడంలో ప్రతి ఒక్కరి సహకారం అత్యంత ముఖ్యమని ఆయన పేర్కొన్నారు.

# తుక్కాపూర్ లో తొలి గ్రామ సభ..

**- ప్రజా సమస్యలే ప్రధాన ఎజెండాగా పలు కీలక అంశాలపై చర్చ**

**కొల్చారం, ఫిబ్రవరి11 ( భారతీయ వెలుగు న్యూస్ ):-**
నూతన గ్రామపంచాయతీ పాలకవర్గం ఏర్పడిన అనంతరం తుక్కాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో బుధవారం తొలి గ్రామసభను సర్పంచ్ దొడ్లె ఆంజనేయులు అధ్యక్షతన నిర్వహించారు. ఈ గ్రామసభలో ప్రజా సమస్యలే ప్రధాన ఎజెండాగా పలు కీలక అంశాలను చర్చించి,



వాటి పరిష్కారానికి అవసరమైన తీర్మానాలను ఆమోదించారు. గ్రామంలో పారిశుద్ధ్య పనుల మెరుగుదల, నూతన సీసీ రోడ్ల ఏర్పాటు ప్రతిపాదనలు, త్రాగునీటి సౌకర్యం తదితర అభివృద్ధి అంశాలపై విస్తృతంగా చర్చ జరిగింది. అనంతరం గ్రామ సమావేశ మందిరంలో గ్రామ ప్రజలు, పెద్దల సమక్షంలో గ్రామసభలో చర్చించిన అంశాలను వివరించి, గ్రామ అభివృద్ధికి అందరి సహకారం అవసరమని సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్, ఉపసర్పంచ్ రవీందర్, వార్డు సభ్యులు దొడ్ల చంద్రకళ రాజప్ప, సుధాకర్, అంజయ్య మమతా శ్రీనివాస్, గంగయ్య, నవీన్ కుమార్ సంగీత, గ్రామ పెద్దలు దత్తురావు,సిద్దప్ప మల్లప్ప, మంగళ కృష్ణ మంగలి పండరి శివాజీ, దిగంబర్, సీకయ్య, ఎలుక చంద్రయ్య, రామకృష్ణయ్య, విష్ణువర్ధన్, మంగలి నరసింహులు, ఆయిలి శేఖర్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా మున్సిపల్ పోలింగ్....

**- మెదక్ మున్సిపాలిటీలో 100 శాతం ఓటింగ్ జరగాలి.....**
**- సాధారణ పరిశీలకులు రవి కిరణ్....**

**మెదక్ జిల్లా, ప్రతినిధి, ఫిబ్రవరి 11( భారతీయ వెలుగు న్యూస్):-**
మున్సిపల్ ఎన్నికల పోలింగ్ పక్రియ ప్రశాంతంగా



జరుగుతున్నట్లు సాధారణ పరిశీలకులు రవి కిరణ్ స్పష్టం చేశారు. బుధవారం మెదక్ మున్సిపల్ పరిధిలో ఉన్న పలు వార్డులలో,పోలింగ్ కేంద్రలలో విస్తృతంగా పర్యటించి పరిశీలించారు. పోలింగ్ సిబ్బందిని, పోలింగ్ కేంద్రానికి వచ్చిన ఓటర్లను ఓటింగ్ ఏర్పాట్లు ఎలా ఉన్నాయంటూ తెలుసుకున్నారు.ఈ సందర్భంగా సాధారణ పరిశీలకులు రవి కిరణ్ మాట్లాడుతూ మెదక్



మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా జరుగుతున్నాయన్నారు. మెదక్ జిల్లా మున్సిపల్ ప్రజలు పెద్ద ఎత్తున ఓటింగ్ లో పాల్గొని మెదక్ మున్సిపాలిటీలో 100 శాతం ఓటింగ్ జరగాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, మెదక్ ఆర్డీవో రమాదేవి,డి ఎస్ పి ప్రసన్న కుమార్, మెదక్ తహసిల్దార్ లక్ష్మణ్ బాబు ,ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

# నర్సాపూర్ ప్రభుత్వ కళాశాలలో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన....






**- అదనపు ఎస్పీ మహేందర్.....**

**మెదక్ జిల్లా, ప్రతినిధి, ఫిబ్రవరి 11( భారతీయ వెలుగు న్యూస్):-**
బుధవారం నర్సాపూర్ పట్టణంలోని ప్రభుత్వ కళాశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని మెదక్ జిల్లా అదనపు ఎస్పీ మహేందర్ పరిశీలించారు. ఎన్నికల నిర్వహణ కొనసాగుతున్న తీరును, పోలింగ్ కేంద్రంలో అమలు చేస్తున్న భద్రతా ఏర్పాట్లను ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా పోలింగ్ సిబ్బందితో మాట్లాడి, ఎన్నికల నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ పారదర్శకంగా విధులు నిర్వహించాలని సూచించారు. పోలింగ్ కేంద్రం పరిసర ప్రాంతాల్లో భద్రతా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, శాంతి భద్రతలకు భంగం కలిగించే చర్యలను సహించబోమని అదనపు ఎస్పీ హెచ్చరించారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా పోలీసులు పూర్తి స్థాయిలో కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.అక్కడ ఏర్పాటు చేసిన హరిత పోలింగ్ స్టేషన్‌ను కూడా పరిశీలించి, సంబంధిత అధికారులతో కలిసి ఫోటో దిగారు.

# మున్సిపల్ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకున్న...





**-జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ దంపతులు...**

**మెదక్ జిల్లా, ప్రతినిధి,ఫిబ్రవరి11( భారతీయ వెలుగు న్యూస్):-**
మున్సిపల్ ఎన్నికల పోలింగ్‌లో భాగంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ గాంధీనగర్ వార్డ్ నెంబర్ -18 పోలింగ్ స్టేషన్ నెంబర్ 35 వద్ద కలెక్టర్ దంపతులు సామాన్య ఓటరుల్లా వరుసలో నిలబడి ఓటు వేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత శక్తివంతమైనదని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఓటరు తమ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ప్రతి ఓటరు పోలింగ్ కేంద్రానికి చేరుకుని నిర్భయంగా ఓటు వేయాలని, స్థానిక స్వపరిపాలనలో భాగస్వాములు కావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించి,పోలింగ్ సరళిని పరిశీలించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు





**భారతీయ వెలుగు న్యూస్ ఫిబ్రవరి 11బ్యూరో చీఫ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా.**
మున్సిపల్ ఎన్నికల పోలింగ్ సందర్భంగా
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. కొత్తగూడెం,ఇల్లందు అశ్వరావుపేటలలోని పోలింగ్ కేంద్రాల వద్ద పోలింగ్ సరళని పరిశీలించి అక్కడ విధుల్లో ఉన్న అధికారులు సిబ్బందికి పలు సూచనలు చేశారు. పోలింగ్ కేంద్రాలతో పాటు ఇల్లందులో స్ట్రాంగ్ రూమ్ ల వద్ద బందోబస్తును పరిశీలించారు.మూడు మున్సిపాలిటీల పరిధిలో ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేసినట్లు ఎస్పీ రోహిత్ రాజ్ తెలిపారు.

# జనగణన నోటిఫికేషన్ తర్వాత కార్పొరేషన్ల ఏర్పాటు చట్టవిరుద్ధం: కిషన్‌రెడ్డి

హైదరాబాద్: జనగణన నోటిఫికేషన్ వచ్చిన తర్వాత కార్పొరేషన్లను ఏర్పాటు చేయడం చట్టవిరుద్ధమని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. నోటిఫికేషన్ ప్రకారం సరిహద్దులకు సంబంధించి మార్పులు చేర్పులు 2027 మే వరకు చేయకూడదని ఉన్నప్పటికీ.. ఈ విధంగా చేయడం చట్టవిరుద్ధమన్నారు.



మరోవైపు మున్సిపల్ ఎన్నికలు జరుగుతుంటే అనేక మంది ఐఏఎస్‌లను బదిలీ చేశారని మండిపడ్డారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ అసలు ఉందా? వాళ్లు రూపకల్పన చేసిన విధి విధానాలు అమలు చేస్తున్నారా? అనే అనుమానం వ్యక్తం చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ చేస్తున్న అరాచకాలపై భాజపా అనేక ఫిర్యాదులు చేసినప్పటికీ ఎన్నికల కమిషన్, పోలీసుల నుంచి ఎలాంటి స్పందన లేదన్నారు.
ప్రభుత్వం జీహెచ్‌ఎంసీపై పెత్తనం చేస్తూ.. గ్రేటర్ పరిధిలో ఆర్‌ఆర్ ట్యాక్స్ వసూలు చేస్తోందని ఆరోపించారు. కేరళ ఎన్నికల కోసం ఆర్‌ఆర్ ట్యాక్స్ నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం మొదటి విడత పంపించిందని విమర్శించారు. మూసీ ప్రక్షాళన చేయాలని భాజపా కూడా కోరుకుంటోందన్నారు. మంచి పని చేస్తామంటే ఎవరూ వద్దంటారని.. చేతిలో చిల్లిగవ్వ లేకుండా ఎట్లా చేస్తారని ప్రశ్నించారు. డబ్బు, అధికార మదంతో మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలవాలని ప్రయత్నం చేసిందని దుయ్యబట్టారు. ఇంత పెద్దఎత్తున అధికార దుర్వినియోగం ఎప్పుడూ జరగలేదన్నారు. ఏ పార్టీ నుంచి గెలిచినా కాంగ్రెస్ పార్టీ బలపరిచే ఛైర్మన్‌కు మద్దతు ఇవ్వాలని ఇప్పటి నుంచే బెదిరింపులకు పాల్పడుతోందని ఆరోపించారు. విజయం సాధించిన ఏ ఒక్క భాజపా అభ్యర్థికి ఏదైనా జరిగితే రేవంత్ రెడ్డే బాధ్యత వహించాలని హెచ్చరించారు.

# మున్సిపల్ పోలింగ్ ప్రశాంతం: డిజిపి బి. శివధర్ రెడ్డి

రాష్ట్రంలోని ఏడు మున్సిపల్ కార్పొరేషన్లు, 116 మున్సిపాలిటీల్లో పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసిందని రాష్ట్ర పోలీసు డైరెక్టర్ జనరల్ శ్రీ బి.శివధర్ రెడ్డి తెలియజేశారు. బుధవారం తన కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ నుండి శాంతిభద్రతల అదనపు డిజిపి శ్రీ మహేష్ ఎం. భగవత్‌తో కలిసి ఆయన రాష్ట్రవ్యాప్తంగా కొనసాగిన పోలింగ్ సరళిని వెబ్ కాస్టింగ్ విధానం ద్వారా పర్యవేక్షించారు. ముఖ్యంగా సమస్యాత్మక ప్రాంతాల్లో జరుగుతున్న పోలింగ్‌ను వెబ్‌కాస్టింగ్ ద్వారా నేరుగా వీక్షిస్తూ ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయి అధికారులకు సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎన్నికల కమిషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిజిపి మాట్లాడారు. వెబ్‌కాస్టింగ్ విధానం ద్వారా రాష్ట్రంలోని పోలింగ్ స్టేషన్ల తీరుతెన్నులను ఎప్పటికప్పుడు తెలుసుకునే వీలు కలిగిందని, ఈ కెమెరాల నిఘా కారణంగాను, పోలీస్ సిబ్బంది బందోబస్తు వల్ల శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా అదుపులో ఉన్నాయన్నారు .ప్రశాంతంగా పోలింగ్ నిర్వహించడంలో పోలీసు సిబ్బంది అంకితభావంతో పాటు ఈ ఆధునిక వెబ్‌కాస్టింగ్ సాంకేతికత ఎంతగానో తోడ్పడిందని ఆయన ప్రశంసించారు.




ఈ ఎన్నికల కోసం తెలంగాణ పోలీసులు అత్యంత పకడ్బందీగా బందోబస్తు ఏర్పాట్లు చేశారని డీజీపీ వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 8,203 పోలింగ్ స్టేషన్లను కవర్ చేస్తూ భారీ ఎత్తున భద్రతను కల్పించామన్నారు. వీటిలో 1,302 అత్యంత సమస్యాత్మక (హైపర్ సెన్సిటివ్), 1,926 సమస్యాత్మక (సెన్సిటివ్) మరియు 4,975 సాధారణ కేంద్రాలుగా గుర్తించి, ఆయా ప్రాంతాల తీవ్రతను బట్టి బలగాలను మోహరించినట్లు తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణ కోసం పోలీసు శాఖతో పాటు ఇతర విభాగాల నుంచి సుమారు 3,000 మంది అదనపు బలగాలను రప్పించామని, ఇందులో టీజీఎస్పీ, ఫారెస్ట్, ఎక్సైజ్, సీఐడీ మరియు లీగల్ మెట్రాలజీ విభాగాలు ఉన్నాయని పేర్కొన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం లోపల మరియు అత్యంత సమస్యాత్మక కేంద్రాల వెలుపల వంద శాతం వెబ్‌కాస్టింగ్ ఉండేలా చర్యలు తీసుకున్నామని, దీనివల్ల ఎన్నికల ప్రక్రియలో పూర్తి పారదర్శకత సాధ్యమైందని ఆయన వెల్లడించారు.

### వృద్ధులు ఓట్లు వేసేలా పోలీసుల సహాయం

రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో వృద్ధులు ఓట్లు వేసేందుకు పోలీస్ సిబ్బంది సహాయం చేశారు . నిజామాబాదులో సిపి పి. సాయి చైతన్య , నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, వనపర్తి జిల్లా ఎస్పీ సునీత రెడ్డి, పెద్దపెల్లి డిసిపి బి రామ్ రెడ్డి వృద్ధ ఓటర్లను , వికలాంగులను వీల్ చైర్ లో పంపించారు .ములుగు జిల్లాలో మున్సిపల్ ఎన్నికల విధులు నిర్వహిస్తున్న నాలుగో బెటాలియన్ సిబ్బంది మూర్ఛ వచ్చి పడిపోయిన ఓటరుకు ప్రథమ చికిత్స చేసి ఆసుపత్రికి తరలించారు. అదేవిధంగా అక్కడ ఉన్న వృద్ధ ఓటర్లను పోలింగ్ కేంద్రంకు తీసుకువెళ్లి ఓట్లు వేసేలా సహాయపడ్డారు. అదేవిధంగా, సంగారెడ్డి జిల్లా లోని జిన్నారం మండల పరిధికి చెందిన రాలకత్వలో వృద్ధులను ఆటోలు తీసుకువెళ్లి ఓట్లు వేసేలా తోడ్పాటు అందించారు. మహబూబాబాద్ జిల్లాలో ఓటర్ల పసిపిల్లలను వారు ఓటేసి వచ్చే వరకు శ్రద్ధగా పోలీస్ సిబ్బంది చూశారు.

# 31వ వార్డు పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

**ఉదయం 11 గంటల వరకు 30.67 శాతం పోలింగ్ నమోదు**

సంగారెడ్డి మున్సిపాలిటీలోని 31వ వార్డు పరిధిలో విద్యానగర్‌లోని సెయింట్ ఆంథోనీ స్కూల్‌లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ పి. ప్రావీణ్య సందర్శించి పోలింగ్ ప్రక్రియను పరిశీలించారు.ఈ సందర్భంగా ఓటర్ జాబితా, ఓటర్ కంపార్ట్మెంట్, బ్యాలెట్ బాక్స్ తదితర ఏర్పాట్లను పరిశీలించి పోలింగ్ కేంద్రం లోపల, బయట భద్రతా ఏర్పాట్లు, మౌలిక సదుపాయాలను తనిఖీ చేశారు. పోలింగ్ కేంద్రాల్లో కల్పించిన సదుపాయాలపై సంతృప్తి వ్యక్తం చేశారు.

ఓటర్లను ఓటు వేయడానికి అనుమతించే ముందు ఎలాంటి గుర్తింపు పత్రాలు పరిశీలిస్తున్నారని



పోలింగ్ సిబ్బందిని ప్రశ్నించగా, ఓటర్ ఐడి కార్డు, ఆధార్ కార్డు వంటి గుర్తింపు పత్రాలను పరిశీలించి అనుమతి

స్తున్నట్లు వారు వివరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని పదకొండు మున్సిపాలిటీలలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు కొనసాగుతున్నాయని తెలిపారు. ఉదయం 11 గంటల వరకు జిల్లావ్యాప్తంగా 30.67 శాతం పోలింగ్ నమోదైందని వెల్లడించారు.పోలింగ్ సాయంత్రం 5 గంటల వరకు కొనసాగుతుందని, అర్హులైన ఓటర్లు ఎటువంటి భయాందోళనలు లేకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.అనంతరం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన వెబ్ కాస్టింగ్ కంట్రోల్ రూమ్‌ను నుండి వెబ్‌కాస్టింగ్ ద్వారా పోలింగ్ కేంద్రాల్లో జరుగుతున్న పోలింగ్ తీరుతెన్నులను పరిశీలించారు. పోలింగ్ ముగిసే వరకు నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని అడిషనల్ కలెక్టర్ పాండు కు సూచించారు.

# అశ్వరావుపేటలో హై టెన్షన్

**అశ్వరావుపేటలో ఏం జరుగుతుంది**
**నియమ నిబంధనలు గాల్లో తేలుతున్న వైనం**
**గెలుపు కోసం అభ్యర్థులు హోరాహోరీ పోటీలు**
**మొదటి స్థానం కోసం పాకులాడుతున్న పార్టీలు**
**ఒకరిపై ఒకరు నిందలు మోపుతున్న పార్టీ కార్యకర్తలు**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ ఎన్నికలు సందడి బుధవారంతో సద్దుమణిగింది,
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట మున్సిపాలిటీ పరిధిలో రాష్ట్ర విభజన తర్వాత జిల్లాల విభజన జరిగిన అనంతరం మొట్టమొదటిసారి



జరుగుతున్న మున్సిపాలిటీ ఎన్నికలలో అన్ని పార్టీల అభ్యర్థులు, హోరా హోరీగా నువ్వా నేనా అంటూ పోటీ చేస్తున్న సందర్భాలు అనేకంగానే ఉన్నాయి, ఆదేశానుసారం స్వతంత్ర అభ్యర్థులు కూడా గట్టి పోటీనే ఇస్తుండటం అధికార పార్టీకి కూడా చెమటలు పట్టాయని చెప్పుకొస్తున్నారు, రాత్రికి రాత్రి ఓటర్లను కూడా ప్రలోగింప చేసి డబ్బుతో నోరు నొక్కేశారు అన్న వాస్తవాలు కూడా అనేకంగానే అశ్వరావుపేట మండల కేంద్రంలో వినిపిస్తున్నాయి, భారీ స్థాయిలో మొట్టమొదటిసారి అనేక పార్టీల నుంచి 22 స్థానాల్లో పోటీ చేయటం గమనర్హం గా మారింది, ఎన్నికల నియమ నిబంధనలు ప్రకారం పాటించవలసిన నియమాలు కొన్ని సెంటర్లలో గాలికి వదిలేసారు అన్న వాస్తవాలు కూడా ప్రస్తుతం చర్చిని అంశం అయింది, కొందరేమో గెలుపోటములు సహజం, పోటీలో బరిలో దిగటం లక్ష్యం అంటూ చెప్పు వస్తా ఉండటం విడ్డూరంగా మారింది, ఫలితాలను శుక్రవారంకు ఎన్నికల యంత్రంగం పొడిగించడంతో అభ్యర్థుల్లో మరింత హై టెన్షన్ మొదలైంది, అశ్వరావుపేటలో అత్యధికంగా 89.54% పోలింగ్ అవ్వగా అత్యంపంగా 66.43% ఓట్లు పోలైనట్టు ఎన్నికల అధికారులు చెప్పుకొస్తున్నారు, శుక్రవారం ఫలితాలు విడుదల తర్వాత సంబరాలకు సిద్ధంగా ఉన్న అభ్యర్థులు నాయకులు, కార్యకర్తలు అశ్వరావుపేట ను తీర్చిదిద్దుతారా, లేక సర్దుకుపోతారా అన్న సందేహాలు కూడా సందిగ్ధంగానే ఉన్నాయి,

# పనికిరాని అక్రిడేషన్ కార్డులు మాకెందుకు.

**భాగ్యనగర్ జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు సత్యం గౌడ్**

హైదరాబాద్ ప్రభుత్వం జారీ చేసే అక్రిడేషన్ కార్డులు జర్నలిస్టులకు ఎంతవరకు ఉపయోగపడుతున్నాయి పనికిరాని అక్రిడేషన్ కార్డులు మాకెందుకు అని సత్యం గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్రిడేషన్ కార్డులు ఉన్నప్పటికీ కొన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో సరైన గుర్తింపు లభించడం లేదని, ఈ అక్రిడేషన్ కార్డుల ద్వారా లభించాల్సిన సౌకర్యాలు ఆరోగ్య పథకాలు, బీమా సదుపాయాలు పూర్తిస్థాయిలో అమలు లేవని అన్నారు. కార్డు ఇవ్వడంలో కఠినమైన అర్హతలు, పత్రాల సమర్పణ అడుగుతున్నప్పటికీ ప్రయోజనం మాత్రం కనిపించడం లేదేమని ప్రశ్నించారు. జర్నలిస్టుల భద్రత, గౌరవం కోసం అక్రిడేషన్ కార్డులు ఉండాలి కానీ అది కేవలం గుర్తింపు



కార్డు గానే ఉందని వీటివల్ల జర్నలిస్టులకు ఒరిగేదేమీ లేదని, వీటి ఆధారంగా ఇచ్చిన హెల్త్ కార్డులు ఒక వెల్నెస్ సెంటర్లో తప్ప ఇంకెక్కడ సరిగా పనిచేయడం లేదని పైగా ఈ కార్డులు ఇవ్వటానికి ఎన్నో షరతులు పెట్టడం తప్పని అన్నారు. జర్నలిస్టు మేధావులు మానంగా ఉంటే స్థలాలు వచ్చేనా డబుల్ బెడ్రూంలు ఇచ్చేనా ఇతర ప్రయోజనాలు కలిగేనా. అక్రిడేషన్ కార్డులు సక్రమంగా జారీ చేసి వాటి వల్ల వచ్చే ప్రయోజనాలను కల్పించాలని భాగ్యనగర్ జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు సత్యం గౌడ్ డిమాండ్ చేశారు

## షాపులు, వ్యాపార సముదాయ యజమానులతో కేపీహెచ్ బీ పోలీసుల సమావేశం

షాపులు, వ్యాపార సముదాయాల యజమానులతో ఈరోజు కేపీహెచ్ బీ పోలీసులు హౌసింగ్ బోర్డ్ కమ్యూనిటీ హాల్లో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కేపీహెచ్‌బీ ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. వ్యాపారులు చట్టబద్ధ నిబంధనలను కచ్చితంగా పాటించేలన్నారు. షాపులు, వ్యాపార సముదాయాల యాజమాన్యాలు తప్పనిసరిగా జీహెచ్‌ఎంసీ అనుమతి, ట్రేడ్ లైసెన్స్, జీఎస్టీ నమోదు, లేబర్ లైసెన్స్, ఫుడ్ సేఫ్టీ లైసెన్స్ కలిగి ఉండాలని స్పష్టం చేశారు. అనుమతించిన వేళల్లోనే వ్యాపారాలను నిర్వహించుకోవాలన్నారు. సమయపరిమితులు పాటించాలన్నారు. దుకాణాల వద్ద అక్రమ కార్యకలాపాలు, జూదానికి పాల్పడితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజా భద్రత దృష్ట్యా ప్రవేశ, నిష్క్రమణ ప్రాంతాలను కవర్ చేసేలా సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. వ్యాపార అవసరాల కోసం ఫుట్‌పాత్‌లు, రహదారులలను ఇష్టానుసారంగా ఆక్రమించరాదన్నారు. నిబంధనలు పాటించని షాపుల లైసెన్సుల రద్దుకు సంబంధిత శాఖలకు లేఖలు రాస్తామని ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి తెలిపారు.ఈ సమావేశంలో పోలీస్ సిబ్బంది, కేపీహెచ్‌బీ పోలీస్ స్టేషన్ పరిధిలోని దుకాణాలు, వ్యాపార సముదాయ యజమానులు పాల్గొన్నారు.

## కుటుంబ సమేతంగా ఓటు హక్కును వినియోగించుకున్న మారుతి కిరణ్ భూనేటి

పరిగి మున్సిపల్ ఎన్నికలలో భాగంగా కుటుంబ సమేతంగా పట్టణ



కేంద్రంలోని పరిగి నెంబర్ వన్ స్కూల్ లో ఓటు హక్కును వినియోగించుకున్న బిజెపి పరిగి అసెంబ్లీ ఇంచార్జ్ మారుతీ కిరణ్ బూనేటి,అర్చన బూనేటి.రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతి ఒక్కరు విధించుకోవాలని వారు కోరారు.

## పోలింగ్ బూతులను సందర్శించిన ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి



మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో పరిగి మున్సిపల్ పరిధిలోని నస్కల్, మల్లెమొని గూడ,సుల్తాన్ పూర్,నజీరాబాద్ లలో ఏర్పాటుచేసిన పోలింగ్ బూత్లను స్థానిక నాయకులతో కలిసి పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి బుధవారం స్వయంగా సందర్శించారు.ఈ సందర్భంగా పోలింగ్ బూత్ లోకి వెళ్లి ఓటింగ్ సరళి గురించి ఎన్నికల సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ప్రశాంతంగా పోలింగ్ నిర్వహణ కోసం ఓటర్లు సహకరించాలని కోరారు.ఈకార్యక్రమంలో బ్లాక్ అద్యక్షులు పార్థసారధి పంతులు, అజ్మీర్, కాంగ్రెస్ పార్టీ నుండి బలపరిచిన అభ్యర్థులు ఆరిఫ్ అలీ, లక్ష్మి చంద్రయ్య,ఫిరంగి పద్మ, దండు శోభారాణి, కాట్రావత్ సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## తమ ఓటు హక్కును వినియోగించుకున్న కుడుముల రజిత వెంకటేష్

పరిగి మున్సిపాలిటీలో జరిగిన ఎన్నికలలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని 16వ వార్డు కాంగ్రెస్ పార్టీ



అభ్యర్థి కుడుముల రజిత వెంకటేష్ దిమా వ్యక్తం చేశారు.పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి నాయకత్వంలో అమలవుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలతో ప్రజల్లో విశ్వాసం పెరుగుతుందని అన్నారు.బుధవారం పరిగి మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో 16 వార్డులో తమ ఓటు హక్కును వినియోగించుకున్న అనంతరం వారు మాట్లాడుతూ.... ప్రజలు అభివృద్ధి దిశగా ఆలోచిస్తూ ఓటు వేస్తున్నారని చెప్పారు. పరిగి మున్సిపాల్ లో కాంగ్రెస్ జెండా ఎగురుతుందని వారు విశ్వాసం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో 16వ వార్డు ఇన్చార్జి కమ్లి బాయ్ పెంటయ్య, కుడుముల యాదయ్య, రియాజ్, ఘని బాయ్, మహమ్మద్, అశోక్ ,దోమ యాదయ్య, చిన్న యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# తీర్థయాత్రికుల కొరకు ప్రత్యేక రైళ్ళు

**●ఐ.ఆర్.సి.టి.సి.- టూరిజం సికింద్రాబాద్ అసిస్టెంట్ మేనేజర్ పి.వి. వెంకటేష్,**

భారతీయ వెలుగు న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి
ఫిబ్రవరి 11, 2026:



తీర్థ యాత్రలకు వెళ్ళే వారి కోసం రైల్వే శాఖ ప్రత్యేక రైళ్లను అందుబాటులోకి తీసుకొచ్చిందని ఐ.ఆర్.సి.టి.సి.- టూరిజం సికింద్రాబాద్ అసిస్టెంట్ మేనేజర్ పి.వి. వెంకటేష్ తెలిపారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయంలో మంచిర్యాల జిల్లా పౌర సంబంధాల అధికారి యం. కృష్ణమూర్తి, రైల్వే శాఖ అధికారులతో కలిసి రైల్ టూర్ ప్యాకేజెస్ సంబంధిత కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ మేనేజర్ పి.వి . వెంకటేష్ మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల ప్రజల కోసం మార్చి 21, ఏప్రిల్ 14 తేదీ లలో 2 ప్రత్యేక ప్యాకేజీలను "భారత్ గౌరవ్ టూరిస్ట్ రైలు" ద్వారా హైదరాబాద్ నుండి ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. మొదటి ప్యాకేజీలో మార్చి 21వ తేదీన ప్రారంభమై 28వ తేదీ వరకు దివ్యదక్షిణయాత్ర జ్యోతిర్లింగంతో (రాజ్గదీ+53)(తిరువణ్ణామలై, రామేశ్వరం, మధురై, కన్యాకుమారి, త్రివేంద్రం, తిరుచ్చి, తంజావూరు) ఉంటుందని. ఒక్కొకరికి సాధారణ టికెట్టు ధర 14 వేల 700 రూపాయలు, 3 ఎ.సి. ధర 22 వేల 300 రూపాయలు, 2 ఎ.సి. ధర 28 వేల 700 రూపాయలుగా ఉంటుందని తెలిపారు. ఈ యాత్ర సికింద్రాబాద్, జనగాం, కాజీపేట, వరంగల్, మహబూబాబాద్, ఖమ్మం, మధిర, విజయవాడ, తెనాలి, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, రేణిగుంట మీదుగా కొనసాగుతుందని తెలిపారు. 2వ ప్యాకేజీలో ఏప్రల్ 14వ తేదీన ప్రారంభమై 24 వ తేదీ వరకు సప్త జ్యోతిర్లింగ దర్శన్ యాత్ర (రాజ్గదీ+55): ఉజ్జయిని (మహాకాళేశ్వర్ ఉ ఓంకారేశ్వర్) ద్వారక (నాగేశ్వర్), సోమనాథ్ (సోమ్నాథ్), పూణే (భీమశంకర్), నాసిక్ (త్రయంబకేశ్వర్), ఔరంగాబాద్ (గ్రీష్ణేశ్వర్) ఉంటుందని, ఒక్కొకరికి సాధారణ టికెట్టు ధర 17 వేల 600 రూపాయలు, 3 ఎ.సి. ధర 26 వేల 700 రూపాయలు, 2 ఎ.సి. ధర 34 వేల 600 రూపాయలుగా ఉంటుందని తెలిపారు. ఈ యాత్ర సికింద్రాబాద్, కామారెడ్డి ;నిజామాబాద్ ధర్మాబాద్; ముద్ఖేడ్ హజూర్ సాహిబ్ నాందేడ్; పూర్ణ మీదుగా కొనసాగుతుందని తెలిపారు. రైలు, బస్సు, హోటల్, అన్ని భోజనాలు (ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి భోజనం), వాటర్ బాటిల్, టూర్ ఎస్కాట్ సేవలతో సందర్శనా స్థలాలు, (అదనపు ఖర్చు లేదు), ప్రయాణ భీమా, రైల్వే స్టేషన్ నుండి దేవాలయాలకు ప్రయాణం పూర్తిగా ఉచితమని తెలిపారు. ప్రతి రైలులో 639 మంది ప్రయాణికులు ఉంటారని, ప్రతి 70 మందికి ఇద్దరు సమన్వయకర్తలు అందుబాటులో ఉండి అన్ని సౌకర్యాలు సమకురుస్తారని, కోచ్ కి ఒక సెక్యూరిటీ గార్డ్, రైలులో సి.సి. కెమెరాలతో కూడిన భద్రత ఉంటుందని తెలిపారు. టికెట్ బుక్ చేసుకోవాలి అనుకునే వారు వివరాలకు 9701360701, 9281030727, 9281030759 లకు సంప్రదించాలని, మరిన్ని వివరాలకు www.irctctourism.com వెబ్ సైట్ లో సంప్రదించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జెఏసి అత్యవసర సమావేశం ఫిబ్రవరి 24న "ఛలో సెక్రటేరియట్"

మల్కాజిగిరి భారతీయ వెలుగు న్యూస్ ఫిబ్రవరి



ఎంప్లాయిస్ యూనియన్ కేంద్ర కార్యాలయంలో జెఏసి అత్యవసర సమావేశం నిర్వహించటం జరిగిందిలి ఈ సమావేశానికి జెఏసి ఛైర్మన్ ఈదురు వెంకన్న, వైస్ ఛైర్మన్ ఎం.థామస్ రెడ్డి, కన్వీనర్ ఎండి.మౌలానా, కో-కన్వీనర్లు కత్తుల యాదయ్య, సుద్దాల సురేష్, బి.యాదగిరి హాజరై ప్రసంగిస్తూ ఆర్టీసి కార్మికులకు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని సుమారు రెండున్నర సంవత్సరాల నుండి జెఏసి ఆధ్వర్యంలో పలు ఉద్యమాల ద్వారా ముఖ్యమంత్రి దృష్టికి మరియు మంత్రుల దృష్టికి, యాజమాన్యం దృష్టికి తీసుకు వెళ్ళినప్పటికీ హామీల అమలుకు నోచుకోలేదని అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలలో ప్రధానంగా ఆర్టీసి ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేస్తామని, యూనియన్లపై ఆంక్షలను ఎత్తివేస్తామని, 2021 వేతన సవరణ అమలు చేస్తామని, ఆర్టీసిని విస్తరిస్తామని, ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా అన్ని సౌకర్యాలు కల్పిస్తామని, ఉద్యోగ భద్రత కల్పిస్తామని చెప్పి ఏ ఒక్కటీ అమలు చేయకుండా వాటిని ప్రభుత్వం విస్మరించిందని విమర్శించారులిఆర్టీసి కార్మికులపై ఈ ప్రభుత్వం మహాలక్ష్మి పథకం పెట్టి విపరీతమైన పనిభారాలు మోపిందని, రోజుకు 16 గంటలు బలవంతంగా డ్యూటీలు చేయిస్తూ కార్మికుల నడ్డి విరుస్తున్నారని, ఇంకా ఎంతకాలం ఈ బాధలు, కష్టాలు కార్మికులుఅనుభవించాలని ప్రభుత్వాన్ని వారు ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై కార్మికులలో రోజు రోజుకూ అసంతృప్తి, వ్యతిరేకత తీవ్రరూపం దాలుస్తున్నాయని, అందులో భాగంగా ఈరోజు జెఏసి నాయకత్వం ఫిబ్రవరి 24న "ఛలో సెక్రటేరియట్" కార్యక్రమానికి పిలుపునిస్తున్నామని తెలిపారులికావున కార్మికవర్గం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని డిపోల నుండి పెద్దయెత్తున తరలివచ్చి "ఛలో సెక్రటేరియట్" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారులి. సమావేశంలో సి.ఎన్.కృష్ణ-ఎన్.ఎం.యు, జె.రాఘవులు-ఈయు, ఎన్.బాల్ రెడ్డి-ఈయు, ఎన్.బుద్ధ విశాల్-బికెయు,ఎం.ఎ.మజీద్--ఈయు, డి.రాంచందర్-బిడబ్ల్యుయు, పాపయ్యగౌడ్, ము త్యాలు, రమేష్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# వారసుల మధ్య తగాదా మధ్యవర్తిత్వమే వారధిగా పరిష్కారం

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,
భారతీయ వెలుగు న్యూస్ ఫిబ్రవరి 11



మహబూబాబాద్ జిల్లా లో రెండు కుటుంబాల మధ్య తలెత్తిన ఆస్తి వివాదం మధ్యవర్తిత్వం ద్వారా మహబూబాబాద్ మీడియేషన్ సెంటర్లో పరిష్కారమైంది. మహబూబాబాద్ జిల్లాకు చెందిన దాచేపల్లి కుటుంబానికి మరియు అత్తలూరి కుటుంబానికి మధ్య ఆస్తి వివాదం తలెత్తింది. దీంతో అత్తలూరి కుటుంబం, దాచేపల్లి కుటుంబం పై మహబూబాబాద్ జూనియర్ సివిల్ జడ్జ్ మరియు సీనియర్ సివిల్ జడ్జ్ కోర్టులలో వేరు వేరుగా రెండు సివిల్ కేసులు 2017 లో దాఖలు చేశారు. ఈ రెండు కేసులు పెండింగ్లో ఉండగానే 2018లో దాచేపల్లి కుటుంబం మరొక సివిల్ కేసు మహబూబాబాద్ జిల్లా కోర్టులో దాఖలు చేశారు. అప్పటినుండి ఈ మూడు సివిల్ కేసులు కోర్టులో పెండింగ్లో ఉన్నాయి. గత జనవరి 9వ తారీఖున కోర్టు వాయిదా సందర్భంగా ఇరుపక్షాలతో మాట్లాడిన జిల్లా న్యాయమూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ ఈ వివాదాన్ని మధ్యవర్తిత్వ కేంద్రానికి పంపించారు. మూడు సివిల్ వివాదాలతో ముడిబడి ఉన్న ఈ కేసులో మధ్యవర్తిగా న్యాయవాది వి హరికృష్ణని మీడియేషన్ సెంటర్ కోఆర్డినేటర్ మరియు సీనియర్ సివిల్ జడ్జ్ శాలిని షాకెల్లి నియమించారు. అప్పటినుండి శిక్షణ పొందిన మధ్యవర్తి హరికృష్ణ పలు దఫాలుగా ఇరుపక్షాలతో మధ్యవర్తిత్వం నిర్వహించటంతో వివాదం రాజీమార్గంలో పరిష్కారం అయింది. ఇరుపక్షాల న్యాయవాదులు కే. విజయభాస్కరరావు, పి. కృష్ణయ్య సమక్షంలో ఇరువర్గాల వారు మధ్యవర్తిత్వ ఒప్పంద పత్రంలో సంతకాలు చేసి వివాదాన్ని శాశ్వతంగా పరిష్కరించుకున్నారు.

# ట్రైబల్ ఏజెన్సీ గిరిజన ప్రాంతాల్లో మొబైల్ కోర్టు సివిల్ కేసుల విచారణ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కోర్టుకు అప్పగిస్తూ చర్యలు తీసుకోవాలి.

భారతీయ వెలుగు న్యూస్ ఫిబ్రవరి 11
బ్యూరో చీఫ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా

గౌరవ హైకోర్టు ఆదేశాలు మేరకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ప్రకారం మొబైల్ కోర్టు లును తొలగించి రెవెన్యూ డివిజన్ అధికారుల కు ట్రైబల్ ఏజెన్సీ ఏరియా ఐదవ షెడ్యూల్ ఏరియా లోని మొబైల్ కోర్టు విధులు అప్పగించడం జరిగింది. గౌరవ సుప్రీమ్ కోర్టు ప్రధాన న్యాయ మూర్తి సూర్య కాంత్ గారు, గౌరవ ప్రధాన న్యాయ మూర్తి హైకోర్టు తెలంగాణ ఎ.కె. సింగ్ గారు, గౌరవ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ గారు, గౌరవ సెంట్రల్ ట్రైబల్ మినిస్టర్ జువాల్ ఓ ర శీ గారికి తెలంగాణ రాష్ట్రంలో ఉన్న మొబైల్ కోర్టు లు విధులు జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ కోర్టుకు అప్పగిస్తూ చర్యలు తీసుకోవాలని గౌరవ సీఎం రేవంత్ రెడ్డి గారు కి,సుప్రీం కోర్టు న్యాయ వాది బీజేపీ లీగల్ సెల్ జాతీయ నాయకులు పి ట్టా. శ్రీనివాస్ రెడ్డివిజ్ఞప్తి చేశారు. హైకోర్టు తీర్పు ప్రకారం రద్దు కావడం వలన మొబైల్ కోర్టు విధులు రెవెన్యూ డివిజన్ అధికారులు కు ఇస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేస్తున్నట్లు ప్రకటించడం జరిగింది. ట్రైబల్ ఏజెన్సీ గిరిజన ప్రాంతాల్లో రాజ్యాంగం 5 వ షెడ్యూల్ లో సివిల్ కోర్టు కేసుల విచారణ బాధ్యతలు జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ కోర్టు లకు అప్ప గిస్తూ ప్రజా ప్రయోజనాలు వ్యాజ్యం కింద విచారణ జరిపి గౌరవ సుప్రీం కోర్టు ఆదేశాలు జారీ చేయాలని పిట్టా శ్రీనివాసరెడ్డి సుప్రీం కోర్టు న్యాయ వాది బీజేపీ లీగల్ సెల్ జాతీయ నాయకులు విజ్ఞప్తి చేశారు. గౌరవ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ గారు ట్రైబల్ ఏజెన్సీ గిరిజన ప్రాంతాల్లో సివిల్ కోర్టు కేసుల విచారణ బాధ్యతలు జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ కోర్టుకు అప్పగిస్తూ పార్లిమెంట్ లో బిల్లు ప్రవేశ పెట్టి ఉభయ సభల్లో సంబంధించిన చర్చ జరిపి ఆమోదం తెలిపి సివిల్ కోర్టు కేసుల విచారణ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ కోర్టులో విచారణ జరిపి ప్రజలకు అండగా నిలబడి తోడుగా నీడగా సేవ చేయాలని పిట్టా శ్రీనివాసరెడ్డి ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ గారి కి వినతి పత్రం లో విజ్ఞప్తి చేశారు. ఏజెన్సీ గిరిజన ప్రాంతాల్లో రాజ్యాంగం లో మార్పులు చేపట్టి ప్రజలకు గిరిజన ప్రాంతాల్లో ఉన్న ప్రజలు కు క్లయింట్ లు కు న్యాయం చేయాలని పిట్టా శ్రీనివాసరెడ్డి విజ్ఞప్తి చేశారు.

# యోగ పోటీలో ప్రథమ స్థానంలో నిలిచిన జమ్మికుంట విద్యార్థిని

**●యోగా రాణి జశ్వానిక కు పాఠశాల బృందం అభినందనల వెల్లువ**

భారతీయ వెలుగు జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 11 ఫిబ్రవరి





హుజురాబాద్ నియోజకవర్గం స్థాయిలో నిర్వహించిన యోగాసన క్రీడలలో జమ్మికుంట (బాలురు) ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని కుమారి జశ్వానిక ప్రథమ స్థానంలో గెలుపొందింది. సీఎం కప్ క్రీడా పోటీలు నిర్వహిస్తున్న తరుణంలో విద్యార్థిని వినూత్న యోగాసనాలతో పలువురుని అబ్బుర పరిచింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాదం సురేష్ బాబు మాట్లాడుతూ యోగాసనాలతో ఆయుష్షు ప్రమాణం పెంచుకోవచ్చని తెలిపారు. మానసిక ఉల్లాసాన్ని తగ్గించేందుకు, ఏకాగ్రతను పెంపొందించేందుకు యోగాసనాలు ఎంతో ఉపకరిస్తాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు. మరియు ఫిజికల్ డైరెక్టర్ (పిడి) మాంకాళ ప్రేమలత ప్రోద్బలంతో విద్యార్థిని జిల్లా స్థాయికి ఎంపిక కావడం హర్షించదగిన విషయం. సాహసం తో కూడినయోగాసనాలతో రాణిస్తూ ఎంతో మంది విద్యార్థులకు ఆదర్శంగా నిలవడం గమనార్హం. తదనంతరంఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు బోధనేతర సిబ్బంది అభినందించారు.

# జిల్లా కలెక్టర్ ఆదేశముల మేరకు భద్రాచలం తాసిల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం





భారతీయ వెలుగు న్యూస్ ఫిబ్రవరి 11
బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం

సోమవారం నాడు తన చాంబర్లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భద్రాచలం రెవెన్యూ పరిధిలోని ప్రజలు వివిధ సమస్యల కొరకు దరఖాస్తులు చేసుకున్నారని, తాసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు తెలిపారు. ఇందులో ముఖ్యంగా గ్రామ పంచాయతీ, ఎలక్ట్రికల్, రెవిన్యూ శాఖకు సంబందించిన అర్జీలు (06) దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని, వాటిని పరిశీలించి వీలైనంత తొందరగా సమస్యలు పరిస్కారం కొరకు ఆయా శాఖలకు పంపించడం జరిగిందని, ప్రజలు పెట్టుకున్న అర్జీలు పరిస్కారం దిశగా విచారణ జరిపి దరఖాస్తుదారినికి న్యాయం జరిగేలా చూస్తామని ఆయన అన్నారు. ఇకనుండి ప్రజావాణి కార్యక్రమం ప్రతి సోమవారం నిర్వహించడం జరుగుతుందని, ప్రభుత్వ శాఖలలో ఏవైనా సమస్యలు ఉంటే నేరుగా ప్రజావాణి ద్వారా పరిష్కరించుకోవాలని, మండల స్తాయి అధికారులు ప్రజావాణి యందు అందుబాటులో ఉంటారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఐ సి డి ఎస్, విద్యుత్ శాఖ మరియు ఐకెపి శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

# సంగీత సాహిత్య సుధావాహిని సంస్థ ఆధ్వర్యంలో పద్య లీల గానహేల కార్యక్రమం.

భారతీయ వెలుగు న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 11:




మంచిర్యాల జిల్లా సీఎంఆర్ కాంప్లెక్స్ సుచిత్ర ఇన్ సెల్లార్ లో ఆదివారం "సంగీత సాహిత్య సుధా వాహిని సంస్థ" ఆధ్వర్యంలో"పద్య లీల గానహేల" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వాగ్గేయకారులు పొనకంటి దక్షిణామూర్తి గారిచే విలక్షణ సాంప్రదాయ లలిత, జానపద,సినీ,గేయ, శాస్త్రీయ, పద్య రాగావధాన కార్యక్రమము నిర్వహించారు . ఈ కార్యక్రమానికి సాహిత్య,కళా పిపాసకులు, కవులు, కళాకారులు సాహితీ, కళాపోషకులు, అభిమానులు హితులు, సన్నిహితులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి దుర్గం రాజేశం గౌడ్ ప్రచార కార్యదర్శి నోముల చంద్రశేఖర్ మరియు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# ఈ నెల 20వ తేదీలోగా రైతులు పత్తి విక్రయించాలి,

**●మంచిర్యాల జిల్లా మార్కెటింగ్ అధికారి మొహ్మద్ షాహబుద్దీన్,**

భారతీయ వెలుగు న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి
ఫిబ్రవరి 11, 2026: మంచిర్యాల

జిల్లాలోని రైతులు ఈ నెల 20వ తేదీలోగా తమ వద్ద ఉన్న పత్తిని విక్రయించాలని, మంచిర్యాల జిల్లా మార్కెటింగ్ అధికారి మొహ్మద్ షాహబుద్దీన్ ఒక ప్రకటనలో తెలిపారు. రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సి సి ఐ) ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి 2025- 26 పత్తి సీజన్ కు సంబంధించి కనీస మద్దతు ధర చెల్లించి రైతుల వద్ద నుండి పత్తి కొనుగోలు చేయడం జరుగుతుందని, ఈ క్రమంలో రైతులు తమ సమీపంలోని సి. సి. ఐ .కొనుగోలు కేంద్రాలలో ఈ నెల 20వ తేదీ లోపు విక్రయించాలని తెలిపారు. ఈ మేరకు ముందస్తు సమాచారం అందించడం జరుగుతుందని, రైతులు ఈ విషయాన్ని గమనించి తమ వద్ద ఉన్న పత్తిని విక్రయించి లబ్ధి పొందాలని తెలిపారు.

# కానిస్టేబుల్‌ను నిలదీసిని బిఆర్ఎస్, బిజెపి


**మున్సిపల్ ఎన్నికల పోలింగ్ సందర్భంగా పలు ప్రాంతాల్లో పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారు. అధికార పార్టీకి అనుకూలంగా, ప్రతిపక్షాలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారు. బాన్సువాడ మున్సిపాలిటీలో ఓ కానిస్టేబుల్ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని ఓటర్లను ప్రలోభపెట్టారు. బాన్సువాడ మున్సిపాలిటీ 9వ వార్డులో బందోబస్తు నిర్వహిస్తున్న ఓ కానిస్టేబుల్.. కాంగ్రెస్ పార్టీకి ఓటేయాలని ఓటర్లకు చెబుతుండగా అక్కడే ఉన్న బీఆర్ఎస్, బీజేపీ అభ్యర్థులు నిలదీశారు. దాంతో అక్కడ పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి మున్సిపల్ ఎన్నికల్లో తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. అధికార పార్టీ ఎమ్మెల్యే మదన్ మోహన్ రావుకు పోలీసులు వత్తాసు పలుకుతున్నారని ఆరోపిస్తూ ఎల్లారెడ్డి పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ ఆందోళన చేపట్టారు. రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. ఎన్నిక సందర్భంగా కాంగ్రెస్ పార్టీకి పోలీసులు వత్తాసు పలుకుతున్నారని జాజాల సురేందర్ ఆరోపించారు. డీఎస్పీ, సీఐ, ఎస్సై మూకుమ్మడిగా ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేకు మద్దతు తెలుపుతున్నారని, ఎన్నికల ప్రక్రియను అపహస్యం చేస్తున్నారని మండిపడ్డారు. కాగా, బీఆర్ఎస్ నిరసనను పోలీసులు అడ్డుకున్నారు. ఆందోళన చేస్తున్న జాజాల సురేందర్, ఇతర బీఆర్ఎస్ నాయకులను అరెస్టు చేసి ఇతర ప్రాంతాలకు తరలించారు.**

# మున్సిపల్ ఎన్నికల్లో స్వల్ప ఉద్రిక్తతలు

**- పలుచోట్ల పరస్పర ఘర్షణలు**
**- దొంగ ఓట్ల ఆరోపణలతో పోలీసుల జోక్యం**

తెలంగాణ రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల పోలింగ్ బుధవారం ఉదయం 7 గంటలకు ప్రారంభమైంది. సాయంత్రం 5 గంటల వరకు జరగనుంది. పోలింగ్ కొనసాగుతున్న వేళ పలు జిల్లాల్లో స్వల్ప ఉద్రిక్తతలు చోటుచేసుకున్నాయి. మహబూబాబాద్, నిజామాబాద్, మెదక్, సంగారెడ్డి జిల్లాల్లో కార్యకర్తల మధ్య ఘర్షణలు, నినాదాలు, దొంగ ఓట్ల యత్నాలు వంటి ఘటనలు వెలుగుచూశాయి. పోలీసులు వేగంగా స్పందించి పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. మహబూబాబాద్ పట్టణంలోని 32, 33 పోలింగ్ బూత్‌ల వద్ద స్వల్ప ఘర్షణలు జరిగాయి. 14వ వార్డులో పోటీలో ఉన్న కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థుల కార్యకర్తల మధ్య తోపులాట చోటుచేసుకుంది. ఇరువర్గాలు పరస్పరం ఆరోపణలు చేసుకుంటూ ఘర్షణకు దిగాయి. కాంగ్రెస్ కార్యకర్తలపై బీఆర్ఎస్ కార్యకర్తలు దాడి చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ ఘటనతో పోలింగ్ కేంద్రాల వద్ద ఉద్రిక్తత పెరిగింది. సమాచారం అందుకున్న వెంటనే భారీగా పోలీసులు అక్కడికి చేరుకుని ఇరువర్గాలను చెదరగొట్టారు. పరిస్థితి అదుపులోకి తీసుకొచ్చేందుకు 14వ వార్డులో భారీగా పోలీసులను మోహరించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అధికారులు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టారు. ప్రస్తుతం పోలింగ్ ప్రశాంతంగా కొనసాగుతోందని అధికారులు తెలిపారు.

నిజామాబాద్ జిల్లాలో బుధవారం ఉదయం 9 గంటల వరకు 14 శాతం పోలింగ్ నమోదైంది. నగరంలోని కోటగల్లీ 25వ డివిజన్‌లో స్వల్ప ఉద్రిక్తత చోటుచేసుకుంది. బీజేపీ, కాంగ్రెస్ నేతలు పరస్పరం నినాదాలు చేసుకోవడంతో కాసేపు ఉద్రిక్తత నెలకొంది. పరిస్థితిని గమనించిన పోలీసులు.. వెంటనే అక్కడికి చేరుకుని ఇరువర్గాలను చెదరగొట్టారు. పెద్ద ఘటనలు జరగకుండా అప్రమత్తంగా వ్యవహరించారు. బోధన్ పట్టణంలో ఎంఐఎం, బీఆర్ఎస్ కార్యకర్తలు పరస్పరం నినాదాలు చేస్తూ ఉద్రిక్త వాతావరణం సృష్టించారు. పోలీసులు వెంటనే జోక్యం చేసుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు.




# నిఖిల్ స్వయంభు టీజర్ విడుదల

యంగ్ హీరో నిఖిల్ సిద్దార్థ్ కెరీర్‌లో అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందుతున్న పీరియాడికల్ యాక్షన్ డ్రామా 'స్వయంభు'. సమ్మర్ కానుకగా ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతుండగా.. ఈ సినిమా టీజర్‌ను చిత్రబృందం బుధవారం విడుదల చేసింది. పాన్ ఇండియా స్థాయిలో అత్యున్నత సాంకేతిక విలువలతో, 3ఆ ఫార్మాట్‌లో రూపొందిన ఈ టీజర్ ప్రేక్షకులను కట్టిపడేస్తోంది. భరత్ కృష్ణమాచారి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో నిఖిల్ క్రీస్తుశకం 985 నాటి పరాక్రమవంతుడైన యోధుడిగా కనిపిస్తున్నారు. భారీ సెట్టింగ్‌లు, అద్భుతమైన పీరియడ్ వార్ సీక్వెన్స్‌లతో కూడిన ఈ టీజర్, నిఖిల్ మేకోవర్ మరియు ఆయన యుద్ధ విన్యాసాలను అద్భుతంగా ఆవిష్కరించింది. సంయుక్త మీనన్, నభా నటేష్ హీరోయిన్లుగా నటిస్తున్న ఈ చిత్రానికి 'కేజీఎఫ్', 'సలార్' చిత్రాల ఫేమ్ రవి బస్రూర్ సంగీతాన్ని అందిస్తుండగా, ప్రముఖ సినిమాటోగ్రాఫర్ కె.కె. సెంథిల్ కుమార్ విజువల్స్ సమకూర్చారు. 'కార్తికేయ-2' విజయం తర్వాత నిఖిల్ నటిస్తున్న ఈ చిత్రంపై టాలీవుడ్‌తో పాటు దేశవ్యాప్తంగా భారీ అంచనాలు నెలకొన్నాయి.

# ఓటీటీలోనూ దురంధర్ దూకుడు




ఇండస్ట్రీలో సంచలనం సృష్టించిన చిత్రం 'ధురంధర్'. దాదాపు రెండు నెలలు థియేటర్‌లలో సందడి చేసి బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపించిన ఈ చిత్రం.. ఇప్పుడు ఓటీటీలోనూ హవా చూపిస్తోంది. గతేడాది డిసెంబర్‌లో విడుదలైన 'ధురంధర్'.. జనవరి 30న నెట్‌ఫ్లిక్స్ (ఔ!భ్గౌ÷తిలీ) వేదికగా డిజిటల్ ప్రేక్షకుల ముందుకు అందుబాటులోకి వచ్చింది. స్ట్రీమింగ్‌కు వచ్చిన తొలిరోజు నుంచే వ్యూస్‌లో సత్తా చూపిస్తూ పలు రికార్డులను సొంతం చేసుకుంటోంది. పదిరోజుల్లో ఈ సినిమాకు దాదాపు 16 మిలియన్ల వ్యూస్ (15.9) వచ్చినట్లు నెట్‌ఫ్లిక్స్ తెలిపింది. మొదటి మూడు రోజుల్లోనే 7.6మిలియన్ల వ్యూస్‌తో గ్లోబల్ టాప్-10 నాన్ ఇంగ్లీష్ ఫిల్మ్స్ జాబితాలో నెం.1 స్థానంలో నిలిచిన 'ధురంధర్'. ఫిబ్రవరి 2 నుంచి 8 వరకూ 8.2 మిలియన్ల వ్యూస్‌ను తన ఖాతాలో వేసుకుంది. ఏకంగా 11 దేశాల్లో నం.1 స్థానంలో కొనసాగుతోంది. తొలిభాగం సూపర్ హిట్ కావడంతో చిత్రబృందం రెట్టింపు ఉత్సాహంతో రెండో పార్ట్‌ను విడుదల చేసేందుకు సిద్ధమైంది. మొదటి భాగానికి మించి ఇది విజయం సాధిస్తుందనే నమ్మకం ఉందని నిర్మాత జ్యోతి దేశ్‌పాండే ఇటీవల ఓ ఇంటర్వ్యూలో తెలిపారు. అందుకే ఐదు భాషల్లో ఒకేసారి విడుదల చేయనున్నట్లు వెల్లడించారు. తొలి చిత్రానికి కొనసాగింపుగా 'ధురంధర్2' రెడీ అవుతోంది. మార్చి 19న ఈ చిత్రాన్ని విడుదల కానుంది. ఇటీవల విడుదల చేసిన టీజర్ పార్ట్2పై అందరినీ ఆకట్టుకున్న విషయం తెలిసిందే.

# ఇక డాక్టర్ శ్రీలీల

## ఎంబిబిఎస్ పట్టా పుచ్చుకున్న నటి

టాలీవుడ్ యంగ్ సెన్సేషన్ శ్రీలీల తన జీవితంలో ఒక అద్భుతమైన ఘట్టాన్ని పూర్తిచేసుకుంది. వెండితెరపై నటిగా అలరిస్తున్న ఆమె, ఇప్పుడు అధికారికంగా డాక్టర్ శ్రీలీలగా మారారు. తన మెడికల్ డిగ్రీని విజయవంతంగా పూర్తి చేసిన శ్రీలీల తాజాగా కాన్వొకేషన్ వేడుకలో మెడిసిన్ పట్టాను అందుకుంది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియోలు ఫొటోలు వైరల్‌గా మారాయి. నిజానికి శ్రీలీల తన తల్లి, ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ స్వర్ణలత గారిని స్ఫూర్తిగా తీసుకుని మెడిసిన్ వైపు అడుగులు వేశారు. గత ఏడాది చేతినిండా సినిమాలతో అత్యంత బిజీగా ఉన్నప్పటికీ, తన లక్ష్యం కోసం చదువుపై ప్రత్యేక దృష్టి సారించారు. ఒక్కోసారి రోజంతా షూటింగ్‌లతో



బిజీగా ఉంటూనే, విరామ సమయంలో పుస్తకాలు చదువుతూ ఆమె పడ్డ శ్రమ ఇప్పుడు ఫలించింది. చిన్నతనంలో తన అమ్మమ్మ అనారోగ్యం పాలైనప్పుడు ఒక వైద్యురాలిగా సేవ చేయాలన్న తన కోరికను ఆమె నేడు నెరవేర్చుకున్నారు.



# జిందగీ నా మిలేగీ దోబారాకి సీక్వెల్ ఉంది కానీ...!

దాదాపు పదిహేను సంవత్సరాల క్రితం రోడ్ ట్రిప్ పేరుతో ముగ్గురు స్నేహితులు పంచిన భావోద్వేగ వినోదాల చిత్రం 'జిందగీ నా మిలేగీ దోబారా'. బాలీవుడ్ నటులు హృతిక్ రోషన్, అభయ్ దేఒల్, ఫర్హాన్ అక్తర్ ప్రధాన పాత్రల్లో నటించిన ఈ సినిమాని జోయా అక్తర్ తెరకెక్కించారు. 2011లో విడుదలైన ఈ హిందీ చిత్రం ప్రేక్షకాదరణతోపాటు బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లని సాధించింది. ఎప్పట్నుంచో ఈ సినిమాకి సీక్వెల్ రానుందని వార్తలు కూడా వస్తున్న సంగతి తెలిసిందే. గతంలోనూ ఓ ఇంటర్వ్యూలో హృతిక్ ఈ సినిమాకి సీక్వెల్ వస్తుంది.. కానీ, ఎప్పుడనేది చెప్పలేమని వెల్లడించారు. అయితే తాజాగా ఈ సీక్వెల్‌కు దర్శకురాలు జోయా అక్తర్ సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. "జిందగీ నా మిలేగీ దోబారా' సీక్వెల్ తీయాలంటే ఏదైనా కొత్తగా చెప్పడానికి ఉంటేనే ఈ ప్రాజెక్ట్ చేపట్టాలని జోయా ఎప్పుడూ అంటూ ఉండేవారు. ఆమె ఎప్పట్నుంచో ఈ సీక్వెల్‌కు సంబంధించి చేయాలనుకున్న డ్రాఫ్ట్‌ను ఇప్పుడు పూర్తి చేశారు. ఈ చిత్రాన్ని పాత జ్ఞాపకాలను తిరిగి చూపించే కొత్త కథగా కాకుండా.. ఆ ముగ్గురి పాత్రల జీవితాలలో జరిగిన మార్పుల ఆధారంగా రూపొందించాలని అనుకుంటున్నారు. ఈ సినిమాతో మొదటి చిత్రంలోని హీరోలందరినీ తిరిగి కలపాలనేదే ప్రధాన ఉద్దేశం. నటులందరి డేట్స్ సర్దుబాటైతే త్వరలోనే ఈ చిత్రం పట్టాలెక్కనుంది"అని సన్నిహిత వర్గాల సమాచారం. ఇప్పటికే జోయా ఈ సీక్వెల్ గురించి నటులతో చర్చలు చేస్తున్నట్లు సమాచారం.



# వపన్, సురేందర్ రెడ్డి కాంబో పక్కా మాస్ ఎంటర్టైనర్ మూవీ

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, స్టైలిష్ డైరెక్టర్ సురేందర్ రెడ్డి కాంబినేషన్‌లో ఒక సినిమా రాబోతున్న విషయం తెలిసిందే. ఈ భారీ ప్రాజెక్ట్ గురించి ఫిలిం నగర్ వర్గాల్లో ఒక ఆసక్తికరమైన వార్త చక్కర్లు కొడుతోంది. సాధారణంగా సురేందర్ రెడ్డి అంటే స్టైలిష్ యాక్షన్ సినిమాలకు కేరాఫ్ అడ్రస్‌గా నిలుస్తాడు. కానీ ఈసారి పవన్ కళ్యాణ్ కోసం ఆయన తన పంథాను పూర్తిగా మార్చుకున్నట్లు తెలుస్తోంది. పవన్ చేసిన యాక్షన్ సినిమా కంటే భిన్నంగా గతంలో సురేందర్ రెడ్డి అందించిన 'కిక్', 'రేసుగుర్రం' తరహాలో పక్కా హై-వోల్టేజ్ కామెడీ ఎంటర్‌టైనర్‌ను పవన్ కోసం సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తుంది. ముఖ్యంగా పవన్ కళ్యాణ్ బాడీ లాంగ్వేజ్‌కు సరిపోయే మేనరిజమ్స్‌తో కూడిన వినోదాన్ని వెలికితీయడమే లక్ష్యంగా రచయిత వక్కంతం వంశీ ఈ స్క్రిప్ట్‌ను రూపొందించినట్లు సమాచారం. ఈ సినిమాలో పవన్‌కు జోడీగా ప్రభాస్ 'ఫౌజీ' సినిమా హీరోయిన్ ఇమాన్వీ పేరు ప్రముఖంగా వినిపిస్తుండటం విశేషం. మరోవైపు ఈ చిత్రానికి సంబంధించి మరో క్రేజీ అప్‌డేట్ ఏమిటంటే, ఇందులో పవన్ కళ్యాణ్‌కు తమ్ముడిగా ఒక యువ అగ్ర హీరో నటించే అవకాశం ఉందని, అన్నదమ్ముల అనుబంధం నేపథ్యంలో సాగే పక్కా మాస్ మూవీగా ఇది ఉండబోతుందని ఇన్‌సైడ్ టాక్. నిర్మాత రామ్ తాళ్లూరి దాదాపు రూ. 250 కోట్ల భారీ బ్జడెట్‌తో ఈ చిత్రాన్ని నిర్మించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. పవన్ కళ్యాణ్ తన రాజకీయ బాధ్యతల నడుమ షూటింగ్‌లో పాల్గొనేలా ప్రణాళికలు సిద్ధం చేశారు. 2026 మార్చి 19న ఉగాది పర్వదినం సందర్భంగా ఈ సినిమాను లాంఛనంగా ప్రారంభించి, 2027 సంక్రాంతి కానుకగా థియేటర్లలోకి తీసుకురావాలని మేకర్స్ పక్కా ఎ÷-లాన్‌తో ఉన్నారు. ఇప్పటికే పవన్ నటించిన 'ఉస్తాద్ భగత్ సింగ్' మార్చి 26, విడుదల కానుండగా, ఆ వెంటనే ఈ భారీ ప్రాజెక్ట్ పట్టాలెక్కనుంది.



# జానపద గీతంలో తమన్నా?

ఓ వైపు మహిళా ప్రాధాన్య కథలు.. మరోవైపు ప్రత్యేక పాటలు.. ఇలా వచ్చిన ప్రతి అవకాశాన్ని అందుకుంటూ ప్రేక్షకుల్ని అలరిస్తోంది కథానాయిక తమన్నా. ఆమె, బాలీవుడ్ కథానాయకుడు సిద్ధార్థ్ మల్హోత్రా ప్రధాన పాత్రల్లో 'వీవాన్' అనే చిత్రంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ఫోర్స్ ఆఫ్ ది ఫారెస్ట్.. అనేది ఉపశీర్షిక. దీపక్ మిశ్రా, అరుణభ్ కుమార్ దర్శకత్వం వహిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా చిత్రీకరణ శరవేగంగా జరుగుతోంది. ఇందులో భాగంగానే ఓ జానపద పాటను చిత్రీకరించడానికి సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ గీతంలో తమన్నా, సిద్ధార్థ్‌ల స్టెప్పులు అభిమానుల్ని ఆకట్టుకునేలా ఉంటాయని, త్వరలో ముంబయిలో ఈ పాట షూటింగ్ ప్రారంభం కానుందని బాలీవుడ్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. భారతీయ పురాణాలు, జానపద కథల ఆధారంగా ఈ చిత్రాన్ని తీర్చిదిద్దుతున్నారు.

Publishers Gunnala lavanya Printers VASISTA PRINTERS Pothuganti Rajanna, 18-97#306, 3rd Floor, Rajini gandha Complex , kamala Nagar, Chaitanyapuri, Rangareddy, Telangana, 500060 Aditar Gunnala Anilreddy Phone 9642844456, 9705043131